సంపుటము V
నెం. 2

29వ మార్చి, 1990
గురువారము
(శక సం. 1912,
చైత్రం - 8)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

| | | పేజి.నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూపు సమాధానములు .. | 129 |
| 2. | 1. విద్యాశాఖామంత్రి ప్రకటన – వనపర్తిలో ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాలలోని సీట్ల ఏర్పాటు గురించి. .. | 156 |
| | 2. రోడ్లు, భవనాలశాఖ మంత్రిచేసిన ప్రకటనలు – .. | 158 |
| | (1) వంశధార నదిపై దెబ్బతిన్న పాత వంతెన గురించిన వివరణ. | |
| | (2) నిజాం ఆరోగ్య విజ్ఞాన సంస్థలో బలహీన వర్గాలు ఉచితంగా చికిత్స పొందేందుకు పొందుపరిచిన సూత్రాలు. | 159 |
| 3. | సభా కార్యక్రమము | 161 |
| 4. | రూలు 304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు: | |
| | 1. 15–3–1990వ తేదీన చిత్తూరు జిల్లా నగరిలో పోలీస్ కాల్పులలో ముగ్గురు వ్యక్తుల మృతిని గురించి. | 172 |
| | 2. పాత్రికేయులకు బచావత్ తీర్పును అమలు జరుపుట గురించి. | 202 |

(మిగతా 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| అధ్యక్షుల పేర్లపట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి యస్. ఉమావెంకట్రామరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళా వెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవ శర్మ |
| | : | శ్రీ వి. వి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి. వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ టి. డి. భాస్కరరెడ్డి |
| | | [illegible] |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము : పదవ రోజు)

గురువారము, 29 మార్చి, 1990

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### వివిధ డెల్టాల క్రింద అనధికార సాగుదల

111-

*455-సర్వశ్రీ టి· పురుషోత్తమరావు (వరంగల్లు), ఎం· నరసింహారెడ్డి (శ్యాంపేట), జె· జనార్ధనరెడ్డి (మహబూబాబాద్), జి· చిన్నారెడ్డి (వనపర్తి), ఎస్· చంద్రశేఖర్ (పాలేరు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వివిధ డెల్టాల క్రింద ఆయకట్టుకాని అనధికార సాగుదల అంచనా కొరకు సర్వే ఏదైనా నిర్వహించబడిందా;

(ఆ) అయినచో, సర్వే ఫలితమేమి; అట్టి సాగుదల నివారణకు తీసికొనగలచిన చర్య లేవి?

ముఖ్యమంత్రి తరఫున పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ ఆర్· చెంగారెడ్డి):-

(అ) ఒక పద్ధతి ప్రకారం సర్వేని నిర్వహించలేదు· అయితే క్షేత్రాధికారుల ద్వారా వివరాలను సేకరించి రాష్ట్రంలో వివిధ డెల్టాల క్రింద ఆయకట్టు చేర్చని ప్రాంతాలలో అనధికారికంగా సాగుతున్న సేధ్యాన్ని అంచనా వేయడమయింది·

(ఆ) అనధికారికంగా సేద్యానికి నీటివినియోగాన్ని అరికట్టడానికి రెవిన్యూ అధికారులు మామూలు నీటితీరువా రేటుపై అదనంగా 10 రెట్లు వరకు జరిమానాను విధిస్తున్నారు·

శ్రీ టి· పురుషోత్తమరావు:- ఒక పద్ధతి ప్రకారం అంచనా వేయలేదని చెప్పినారు· ఒక పద్ధతి ప్రకారం అంచనా వేయకుండా క్షేత్రాధికారులు దాని డబ్బు వసూలు చేయాలని చెప్పినప్పుడు వారి యిష్టం వచ్చినట్లు వారి పద్ధతి ప్రకారం వసూలు చేయడంవల్ల అవినీతి పెరగడానికి, రైతులు అవస్థపడడానికి అవకాశం కలుగుతున్నదా లేదా? వీటిని సరియైన విధానంతో నిర్దేశిక సూత్రాలతో రీ సర్వే చేయిస్తారా? అదేవిధంగా ఆయకట్టు అభివృద్ధికి

*An asterisk before the name indicates confirmation by the Member.

సంబంధించినంతవరకు ఆ యేరియాస్ ఐడింటిఫ్కైచేసి వాటిని అభివృద్ధి చేయడానికి సరియైనటువంటి నిధులు మంజూరు చేయడంలేదు. అందులో శ్రీరామసాగర్‌కు సంబంధించినంత వరకు యిప్పటివరకు ఆయకట్టు అభివృద్ధికి డబ్బులు కేటాయించడంలో జాప్యం జరుగుతోంది. అసలు కెనాల్ అభివృద్ధికి ఏ విధమైన రెగ్యులేషన్ జరగడంలేదు. దీనికి సమాధానం రావాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మొదటి నుంచి దీనిని సర్వేచేయడానికి సరియైన సిబ్బంది లేదన్నది మీకు అందరికీ తెలుసు. విలేజ్ ఆఫీసర్సు లేనందువల్ల అనాధ ర్కెడ్డి డెల్టా క్రింద, నాన్ ఆయకట్టు ఉండేది దీనిని సర్వే చేయడానికి సిబ్బంది లేకపోవడం వల్ల కొన్ని యిబ్బందులు వచ్చినాయి. యిరిగేషన్ డిపార్టుమెంటు వారు నెం. 6 రిజిష్టరును పెట్టుకుని దీనిలో నమోదుచేసి రెవెన్యూ డిపార్టుమెంటుకు పంపించడం జరుగుతోంది. రెవెన్యూ డిపార్టుమెంటు దానిని తీసుకుని వారికి ఉన్నటువంటి మెషీనరీతో ఎంత వరకు అనాధర్కెడ్డి కల్టివేషన్ జరుగుతోందో దాని మీద 10 టైమ్స్ జరిమానా వేయడం జరుగుతోంది. శ్రీరామసాగర్‌కు సంబంధించి అది నాన్ డెల్టా ఏరియా. అది దీనికి సంబంధించిందికాదు. దీనికి నిధులు సమకూర్చాలని చెప్పినారు. అనాధర్కెడ్డి కల్టివేషను కాబట్టి దీనికి నిధులు అనే ప్రశ్నరాదు.

---

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల మధ్య ఉన్న కొల్లేరు ప్రాంతంలో అనేక వేల ఎకరాలు బినామీ పేర్లతో భూములు ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఇది కూడా సర్వే చేయడం జరిగిందా? ఎంత భూమి భూస్వాముల చేతిలో ఉంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- దీనికి సంబంధించి యిన్ఫర్మేషను నా దగ్గరలేదు. అది ఏమైనా చెప్పగల్గితే వారికి తర్వాత సమాధానము చెబుతాను.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- శ్రీరామసాగర్ ప్రాజక్టు క్రింద డి.బి.ఎం. 31లో రూ. 70 లక్షలు ఖర్చుచేస్తే దాదాపు 7,000, 8,000 ఎకరాలు సాగు అయ్యే అవకాశం ఉంది. 2,3 సంవత్సరములు నుంచి నెగ్లెక్ట్‌చేసి డి.బి.ఎం. క్రింద దీనిని సాగుచేయడం లేదు. అట్లాగే శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు నిధులు సరిగా యివ్వక ఆ ఏరియాను అభివృద్ధి చేయక చాలా నెగ్లెక్ట్ చేస్తున్నారు. ఇది తెలంగాణాలో మేజర్ ప్రాజక్టు. దీనికి సరిగా డబ్బు కేటాయించక అక్కడ ఆయకట్టు అభివృద్ధి కొరకు ఎటువంటి పని జరగడంలేదు. వెట్ ఆయకట్టు అభివృద్ధి కాలేదు. దీనిని ఎప్పటివరకు చేయగల్గుతారు? ప్రపంచ బ్యాంకు ఎయిడ్ తప్ప వేరే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు ఒకపైసా కూడా డబ్బు వినియోగించడం లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ప్రశ్న డెల్టాకు సంబంధించింది. శ్రీరామసాగర్ డెల్టా క్రింద రాదు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు యింతకు ముందు ఎంత మొత్తం యిచ్చింది చెప్పడం జరిగింది.

శ్రీ టి. పురుషోత్తమరావు:- మంత్రిగారు అసలు సమాధానానికి రావడంలేదు. ఆయకట్టు క్రింద మార్గదర్శక సూత్రాలు సరియైనవి లేవని చెప్పడం జరిగింది. ఇప్పుడు

యిచ్చినటువంటి గైడ్‌లైన్స్‌లో యిరిగేషను పేట్రిన్ తీసుకున్నారు· ఆ విధంగా తీసు కున్నప్పుడు వెట్ యిరిగేషన్ దగ్గర డ్రై యిరిగేషను యివ్వాలని చెబితే అక్కడ రైతు అలవాటుపడలేదు· కెనాల్ వచ్చిన తరువాత వాటర్ టేబులు పెరిగింది· వాస్తవానికి ఆ పద్ధతి సరిగాలేదు· ఆ జరిమానాలు వసూలు బంద్‌చేసి సమాచారం సేకరించి దానిని సరిచేస్తారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– వారు శ్రీరామసాగర్ గురించి మాట్లాడుతున్నారు· అది ఏమైనా ఉంటే పరిశీలన చేస్తాను – డెల్టా క్రింద రాదు కాబట్టి·

శ్రీ టి· పురుషోత్తమరావు:– వేలాదిమంది రైతులకు యిబ్బంది కలుగుతున్న మాట నిజమేనా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– పరిశీలన చేయడం జరుగుతుంది·

శ్రీ కె· రామచంద్రరాజు (ఉండి):– పశ్చిమగోదావరి జిల్లాలో యీ డెల్టాలో ఆయ కట్టులో చేరనటువంటి ఆ భూమిని అంతా సర్వేచేసినారా? మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– ఇంతకు ముందే నిర్దిష్టమైన సర్వే జరగలేదని చెప్పినాను· ఉన్న సిబ్బందితో ఫీల్డ్ సర్వేచేయడం జరిగింది· వెస్ట్ గోదావరి జిల్లాలో 9895 ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లాలో 456 ఎకరాలు అదేవిధంగా కృష్ణా జిల్లాలో వెస్టర్న్ డెల్టాలో 44,587 ఎకరాలు, యీస్టరన్ సెంట్రల్ డెల్టాలో 10,790 ఎకరాలు ·

## భీమా ప్రాజెక్టు

112–

*1015–శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విష యములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు అంచనా వ్యయమెంత;

(ఇ) అది ఎప్పుడు ప్రారంభించెదరు?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:–

(అ) లేదండీ· భీమా తోడిపోతల సాగునీటి ప్రాజెక్టుకు సంబంధిచి చీఫ్ ఇంజనీరు (పరిశీలన) సమర్పించినట్టి సవివరమైన ప్రాజెక్టు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది· ప్రాజెక్టుకు ఆమోదాన్ని పొందడానికై సదరు నివేదికను న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ కేంద్ర జల సంఘానికి పంపవలసివుంది·

(ఆ) మహబూబునగరు జిల్లాలోని భీమా తోడిపోతల సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించినట్టి సవివరమ్మైన ప్రాజెక్టు నివేదిక వ్యయం రూ·359·00 కోట్లుగా ఉంది· (ఎస్·ఎస్·ఆర్· 1986–87 ప్రకారం)·

(ఇ) సాధ్యమ్మైనంత త్వరలో పనిని ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది·

0 శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టు గురించి ఆంధ్ర రాష్ట్ర అవతరణ ముందు నుంచే ప్రభుత్వాన్ని అర్థిస్తూనే ఉన్నాము· ఎందుకనో ముందుకు సాగడంలేదు· ఉన్నది ఉన్నట్లుగానే ఉంది· దీని గురించి మూడు సర్వే డివిజనులు ఏర్పాటు చేశారు· కొంత సర్వేచేసి ప్రభుత్వానికి రిపోర్టు అందించారు· కాని ప్రభుత్వము ఏమీ చర్యలు తీసుకోలేదు· ఆ జిల్లాలో వర్షాలు లేక భూముల ఎడారిలాగ మారిపోతున్నాయి· వర్షాలులేని కారణంగా నీటిపారుదల లేదు· ఆ జిల్లాలో కృష్ణ, తుంగభద్ర, భీమా – ఈ మూడు నదులు ప్రవహిస్తున్నవి· కాని ఒక చుక్క నీరు కూడా అందించడంలేదు· వాగ్దానము చేశారు· వెనుకబడిన ప్రాంతము, వర్షపాతములేని ప్రాంతానికి ప్రాముఖ్యత యిస్తామని ప్రభుత్వము వాగ్దానం చేసింది· ఆ వాగ్దానాన్ని పురస్కరించుకుని ప్రాజెక్టును తొందరగా ప్రారంభిస్తారా? పని ఎప్పుడు ప్రారంభిస్తారో మంత్రిగారు దయచేసి శలవిస్తారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– గౌరవనీయులైన సభ్యులు చెప్పినట్లుగా – ఆ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతము· అదృష్టవశాత్తూ నేను మహబూబునగరు జిల్లాకు ఇన్‌చార్జిగా వచ్చాను· 33·14 లక్షల భూమి సాగుబడి చేయవలసి ఉంది· కాని 3·79 లక్షల ఎకరాలు మాత్రమే ఇరిగేషనులో ఉంది· ఒక రాజోలుబండ మాత్రమే మేజరు ఇరిగేషను· మిగిలినవి మైనరు ఇరిగేషన్సు· వారు మూడు డివిజన్సు అన్నారు· రెండు ఇన్వెస్టిగేషను డివిజన్సు ఏర్పాటు చేయడం జరిగింది· భీమా ప్రాజెక్టు స్టేజ్ 1, స్టేజ్ 2 గురించి ఇన్వెస్టిగేట్‌చేసి చీఫ్ ఇంజనీరు ప్రభుత్వానికి పంపించారు· ఆ డివిజన్లు – జూరాల ప్రాజెక్టుకు మార్చడం జరిగింది· యింకా స్కీమ్సు ఇన్వెస్టిగేట్ చేయడానికి చీఫ్ ఇంజనీరు ఉపయోగించుకుంటున్నారు· సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించి పని ప్రారంభించడానికి – పరిశీలించుతున్నాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మీరు యింకా సెంట్రల్ వాటరు కమీషనుకు పంపనేలేదు· "బిడ్డ లేదు, పేరు గోవింద" అన్నట్లుగా ఉంది· సెంట్రల్ వాటరు కమీషనుకు మీరు పంపడానికి గల ఆలస్యానికి కారణం ఏమిటి? ఎన్ని టి·యం·సి· వాటరు ఎస్యూరు చేశారు?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– కృష్ణాలో ఎస్యూర్డ్ వాటరు లేదు· ఎన్నోసార్లు ఈ సభలో మాట్లాడినాము·····

శ్రీ టి· బాల్‌రెడ్డి (కార్వాన్) – ····· లేదంటే మన రాష్ట్రానికి దెబ్బ·····

మిష్టర్ స్పీకర్:– ప్రశ్న మధ్యలో మీరు అట్లాగు లేస్తారేమిటి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– .... ఈ ప్రాజెక్టుకు 359 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇన్వెస్టిగేషను చేయడం జరిగింది. 20-7-1989వ తేదీన గవర్నమెంటుకు చీఫ్ ఇంజనీరు పంపడం జరిగింది. ఇన్వెస్టిగేషను విషయంలో – టైము ఎక్కువగా తీసుకున్న మాట వాస్తవమే. సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించడం జరుగుతున్నది. యింకా పంప వలసివుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎన్ని రోజులలో ఈ రిపోర్టును సెంట్రల్ వాటరు కమీషనుకు పంపిస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– దీని గురించి ముఖ్యమంత్రి కన్‌సల్టెంట్‌గా ఉన్న శ్రీ రామ కృష్ణయ్య కొన్ని మోడిఫికేషన్సు చేశారు. దానిని ఇన్వెస్టిగేట్ చేయవలసిందిగా డిపార్టు మెంటుకు ఆదేశాలు యిచ్చారు. సాధ్యమైనంత త్వరలో పంపించడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– తెలంగాణా ప్రాంతమైన మహబూబునగరు జిల్లాలో మూడు నదులు పారుతున్నప్పటికి అక్కడ ఉన్న ప్రజలకు నీరు అందించడం లేదని సభ్యులు వివరించారు. జూరాల, భీమా ప్రాజెక్టుల గురించి ఆంధ్రరాష్ట్ర అవతరణ ముందు నుంచి వింటున్నాము. పంపించడంలో ఆలస్యము జరిగింది. త్వరలో ప్రారంభిస్తామని మంత్రిగారు సమాధానంలో యిచ్చారు. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు – టైము బౌండు ప్రోగ్రాము పెట్టి తొందరగా సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించి తగిన చర్యలు తీసు కుంటారా? దీని గురించి తగిన ప్రాధాన్యత యిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మహబూబునగరు జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతము. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించి త్వరగా పూర్తి చేయించాలని ప్రభుత్వానికి ఉంది. ముఖ్యమంత్రి కన్‌సల్టెంట్ కొన్ని మోడిఫికేషన్సు చేయించారు. వాటిని ఇన్వెస్టిగేట్ చేయించి ప్రభుత్వము త్వరలో సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో మహబూబు నగరు, అనంతపురం చాలా వెనుకబడిన జిల్లాలు. గత అసెంబ్లీ సమావేశాలలో భీమా ప్రాజెక్టు గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రాజెక్టు గురించి తప్పకుండా వర్క్సు చేపట్టడం జరుగుతుందని అప్పట్లో చెప్పడం జరిగింది. సర్వే ఎప్పటి వరకు జరుగుతుంది? ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే – బడ్జెట్ కేటాయింపులలో ఒక కోటి రూపాయలు కేటాయించి భీమా ప్రాజెక్టు కోసము ఇంజనీర్సు ద్వారా ఎస్టిమేట్ రిపోర్టు తయారు చేయించి సర్వే రిపోర్టు తయారు చేయించవచ్చును. వీటి కోసము నిధులు కావాలి. దీనికి కొంత డబ్బు ఎంతైనా అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మంత్రిగారు పనులు చేపడతారు అని చెప్పారు, నిధులు కేటాయించలేదు, ఏవిధముగా పనులు చేపడతారు? ఈ విషయాలు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించకుండా నిధులు రావు. విడిగా ఎలోకేషను చేయడం జరిగింది.

శ్రీ కె· విద్యాధరరావు (చింతలపూడి):— ఎంత కేటాయించారు అంటే — సెంట్రల్ వాటరు కమీషను పంపనిదే నిధులు రావు అంటారేమిటి?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:— కేటాయించినది 10 లక్షల రూపాయలు·

శ్రీ కె· విద్యాధరరావు:— యిందాక వారు జవాబు చెప్పినప్పుడు — ముఖ్యమంత్రిగారి కన్‌సల్టెంట్ కొన్ని మోడిఫికేషన్సు చేశారని చెప్పారు· కాబట్టి యింకా ఇన్వెస్టిగేట్ చేయించ డానికి కొంత టైము పడుతుంది· వారి జవాబులో పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు· యీ సంవత్సరము ఎన్ని రూపాయలు బడ్జెట్‌లో కేటాయించినది చూసినట్లయితే యిది ఎంతో హాస్యాస్పదంగా ఉంది· యిది హౌస్‌ను తప్పు త్రోవను పట్టించే విధంగా ఉంది· తెలుగుగంగగురించి అనుమతి రాకముందే కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము తెలంగాణా ప్రాంతములో జూరాలా ప్రాజెక్టుకు ఇచ్చిన ఇంపార్టెన్సు రెవిన్యూ మినిష్టరుగారు భీమా ప్రాజెక్టుకు యివ్వలేదు· 25 కోట్ల రూపాయలు జూరాల ప్రాజెక్టుకు కేటాయించి ఒక రూపాయి కూడా భీమా ప్రాజెక్టుకు కేటాయించకపోవడం అనేది సమంజం కాదు· ఎన్ని రోజులలో సెంట్రల్ వాటరు కమీషనుకు పంపిస్తారు·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:— 10 లక్షల రూపాయలు టోకెన్ గ్రాంటుగా పెట్టడం జరిగింది· ఎక్కువ నిధులు సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించిన తరువాత — దాని గురించి పరిశీలించడం జరుగుతుంది· అతి త్వరలో ప్రారంభము చేస్తాము· — అధ్యక్షా, వారికి కావలసిన తృప్తికరమైన సమాధానం నా దగ్గర లేదు· వారు సంతృప్తిపడేలా సమాధానం నేను ఎట్లాగు యివ్వగలుగుతాను·

రెవెన్యూ మంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):— అధ్యక్షా, యిందాక నాప్రస్తావన తెచ్చారు — వారికి ఎంత ఇంటరెస్టు ఉందో అంతకంటె నాకు ఎక్కువ ఇంటరెస్టు ఉందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎస్· చెన్నారెడ్డి (పెనుకొండ):— తెలుగుగంగ ప్రాజెక్టు సెంట్రల్ వాటరు కమీషను అనుమతి లేకుండా ప్రారంభించబడిందని అన్నారు· ఒకవేళ భీమా ప్రాజెక్టు రిపోర్టు సెంట్రల్ వాటరు కమీషనుకు పంపించిన తరువాత వారు ఒకవేళ తిరస్కరించితే తెలుగుగంగ ప్రాజెక్టు మొదలు పెట్టినట్లుగా భీమా ప్రాజెక్టు మొదలుపెట్టడానికి ప్రభుత్వము దగ్గర ప్రతిపాదన ఉందా? లేదా అనే విషయం మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:— పరిశీలన చేయడం జరుగుతుంది·

శ్రీ పి· శంకరరావు (షాద్‌నగర్):— మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతము· అక్కడున్న నాయకులు, రైతులు, ఎన్నోసారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా, దీని విషయంలో ఇంతవరకు ఏమీ చర్యతీసుకోలేదు· దయచేసి, వెంటనే టైం బౌండ్ ప్రోగ్రాము క్రింద తీసుకుని, సత్వరం చర్యలు గైకొనవలెనని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– తప్పకుండా ఎంత త్వరలో వీల్తైతే అంత త్వరలో ట్వింబొండు ప్రోగ్రాము క్రింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ పి· వీరన్న (మహబూబ్‌నగర్):– భీమా ప్రాజక్టు మహబూబ్‌నగర్ జిల్లాలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు· న్మైజాం కాలములోనే దాని ఎస్టిమేట్స్ తయారుచేసి, మహబూబ్ నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయాలని అనుకొన్నప్పుడు, పద్ధతి ప్రకారం ఆనాడు ఇంటి గ్రేటెడ్ ఆంధ్రప్రదేశ్ అయినప్పుడు కూడా దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యమం రూపకంగా అందరికి చెప్పడం జరిగింది· ఆనాటి నుండి ఈనాటి వరకు సర్వే అంటూ కొద్దిగా జరిగి, సర్వే డిపార్టుమెంటు మూలంగా ఎత్తివేయడం జరిగింది· ఎత్తివేసిన మూలంగా, ప్రజలలో ఆ ప్రాజెక్టు తీసుకోబడుతుందా లేదా అనే భయాందోళన పెరిగింది· తీసివేయబడిన సర్వే డివిజన్స్‌ను ఎప్పటిలోగా తిరిగి అట్లాగే నిలబెడతారు? ఎప్పటిలోగా సర్వే పూర్తిచేస్తారు?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– భీమా ప్రాజెక్టు మొదట ఆంధ్రప్రదేశ్ కర్నాటక కలిసి నప్పుడు, కర్నాటక వారు హెడ్ వర్క్స్ కర్నాటకలోనే తీసుకొనవలెనని, అక్కడే హెడ్ వర్క్స్ చేయాలని మొదట ఆలోచన చేశారు· అందుకు వారు ఒప్పుకోలేదు· అప్పుడు మన రాష్ట్రము లోనే తీసుకోడానికి సర్వేచేయడం జరిగింది· అందువల్ల కొంత లేటు జరిగింది· అతి త్వరలో పూర్తిచేయడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– మంత్రిగారు పూర్తి సానుభూతి లేకపోయినా, కొంతయినా సానుభూతిని చూపిస్తున్నారు· తమరి ద్వారా వారికి నా ధన్యవాదాలు· గత ముఖ్యమంత్రి సలహాదారయిన రామకృష్ణగారు కొన్ని మాడిఫికేషన్స్ చేశారు· దానికి అనుగుణంగా సర్వే చేయాలని అన్నారు· మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు సర్వే డివిజన్స్ ఉన్నాయి· వాటిలో 2 డివిజన్స్‌ను తొలగించారు· వారు లేకపోతే, చెప్పిన ప్రకారం సర్వేచేసి, రిపోర్టులను అందించడానికి వీలుండదు· తొలగించిన ఆ సర్వే డివిజన్స్‌ని అక్కడే పెడతారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– ఇంతకు ముదే చెప్పాను· రెండు సర్వే డివిజన్స్‌ను జూరాల ప్రాజెక్టుకు తరలించడం జరిగింది· ఆ సర్వే డివిజన్స్‌తోనే ఎటువంటి మాడిఫికేషన్స్ కావాలని చేశారో ఆ ప్రకారం సర్వే చేయించి, త్వరలో రిపోర్టు పంపమని చెప్పడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– వారిని భీమా ప్రాజెక్టు కోసమే కేటాయించడం జరుగుతుందా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– తప్పకుండా·

**అనంతపురం జిల్లాలో భూగర్భ జలముప్పై ఉపగ్రహ సర్వే**

113–

*659–సర్వశ్రీ కె· నాగిరెడ్డి (ధర్మవరం), బి·వి· శేఖర్‌రెడ్డి (ఆళ్లగడ్డ), ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం):– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లాలో భూగర్భ ప్రవాహములు (నదులు) ఉన్నట్లు ఉపగ్రహ నివేదిక మరియు ఎన్.జి.ఆర్.ఐ. సర్వేలు వెల్లడించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని వెలికి తీయుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యఏమి?

(శ్రీ ఆర్. చెంగారెడ్డి):-

(అ) అవునండీ.

(ఆ) సున్నపురాయి ఉన్న ప్రాంతాలలో అన్వేషణ – కం – ఉత్పత్తి బావిని త్రవ్వే కార్యక్రమాన్ని భూగర్భ జలశాఖ చేపట్టింది. అనంతపురం జిల్లా తాడిపత్రి తాలుకాలోని రాయలచెరువు, యాడిగి, చిల్లవారిపల్లి గ్రామాల చుట్టు కొన్ని కేంద్రీకృత ప్యాకెట్లను గుర్తించింది. 50 బోరు బావులకు డ్రిల్ వేయవచ్చు. వీటి నుండి 13,800 ఎల్.పి.హెచ్. నుండి 54,000 ఎల్.పి.హెచ్. మేరకు నీరు లభ్యంకాగలదు. ఈ బోరు బావుల లోతు 51 మీటర్ల నుండి 60 మీటర్ల మధ్య ఉంటుంది. వీటిని సామాజిక సాగు బావులుగా వినియోగించుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థకు అప్పగించడం జరిగింది.

శ్రీ జి. నాగిరెడ్డి:- భూగర్భ జలాలు అనంతపురం జిల్లాలో ఎంత క్వాంటిటీ లభిస్తుందని అంచనా కట్టారు? ఈ జిల్లా తీవ్రమైన కరువు పీడిత ప్రాంతము. కేవలం సున్నపురాయి ఉన్న ప్రాంతమనే కాకుండా జిల్లా మొత్తం మీద ఎక్స్‌పరిమెంటల్‌గా డ్రిల్లింగ్ ద్వారా మొత్తం నీటిని వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తారా? ఆ తరువాత, జిల్లాను ఎడారిగా చేయకుండా కాపాడడానికి అక్కడున్న పూట చెరువులను రీఫిల్ చేయడానికి టి.ఎ.బి.ఆర్. నుండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ప్రభుత్వం చేపడుతుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతకు ముందే చెప్పాను. నేషనల్ జియోఫిజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు 1984లో సర్వేచేయడం మొదలుపెట్టారు. అదే విధంగా గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంటువారు 1976లో సర్వే చేయడం జరిగింది. ఛాన్సెస్, ఎంత వరకు మంచి వెల్స్ ఉంటాయో, దానికి ఈల్డ్ బాగా వస్తుందా లేదా అది సరిగ్గా ఉపయోగపడడం కోసము సర్వే చేసి, వారికి ఐ.డి.సి. వారిని అప్పజెప్పడం జరిగింది. ఎంత నీరు లభ్యము అవుతుందనే సమాచారము నా దగ్గరలేదు. త్వరలో సమాచారాన్ని అందించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అనంతపురం జిల్లా గురించి అందరికీ తెలుసు. రాష్ట్రములో ఎక్కడయినా కరువు పీడిత ప్రాంతము ఉందా అంటే, మొదటది అనంతపురం జిల్లాయే. జిల్లాలో గ్రవుండ్ వాటర్ సర్వేచేసి, 50 బావులు త్రవ్వుతామని మంత్రిగారు చెబుతున్నారు. 1–2–3 కోట్లు దీనికి గాను స్పెసిఫిక్‌గా కేటాయించి, ఒక సంవత్సరము లోపల గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఒక డివిజన్‌ను అక్కడ పెట్టి, ఎక్స్‌ప్లోర్ చేస్తారా? అదేవిధంగా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా, కొన్ని నారమ్స్ పెట్టుకొని, ఉన్నారు. ఆ నారమ్స్‌ను ఎగ్జెంప్ట్‌చేసి, అనంతపురం జిల్లాలో ఈ బావులు త్రవ్వే చర్యలను త్వరలో చేపట్టుతారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మొదటనే చెప్పాను. గ్రౌండ్ వాటర్ ద్వారా 50 బోర్స్ డ్రిల్ చేయడం జరిగింది. తరువాత, ఐ.డి.సి. ద్వారా 200 బోర్స్ కూడా వేయడం, తరువాత .. అనంతపురం జిల్లాలోనే త్రవ్వడం జరిగింది. ఇంకా అవసరమయితే, ఖర్చుపెట్టి, అనంత పురం జిల్లాలో త్రవ్వడానికి ఈ ప్రభుత్వము చాలా చిత్తశుద్ధితో ఉందని మనవిచేస్తున్నాను.

ఏక గవాక్ష సంఘ అధ్యక్షులను తొలగించుట

114–

*909–సర్వశ్రీ సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), జె.కె.ఆర్. రెడ్డి (నెల్లూరు) కె. ప్రభాకరరెడ్డి (తంబళ్లపల్లి):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విష యములు తెలిపెదరా:

(అ) 65 శాతం కన్నా తక్కువ ఋణాలను వసూలుచేసిన ఏకగవాక్ష సంఘ అధ్యక్షు లను తొలగించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎంత మందిని తొలగించారు?

సహకారశాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):–

(అ) అట్టి కేసులేమీ ప్రభుత్వ దృష్టికిరాలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):– 65 శాతం కన్నా తక్కువ ఋణాలు వసూలుచేసిన అధ్యక్షులను తొలగించడానికి ప్రభుత్వమేమైనా ఆదేశాలు ఇచ్చిందా? ఇచ్చి ఉంటే, ఈ రాష్ట్రములో 65 శాతం కంటే తక్కువ వసూలుచేసిన సొసైటీలు ఈరోజు వరకు ఎన్ని ఉన్నాయి? ఎంత మంది మీద చర్యలు తీసుకొన్నారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఇపుడే స్పష్టంగా చెప్పాను. ఇక్కడున్న క్వశ్చన్ సింగిల్ విండో అధ్యక్షులకు సంబంధించింది. 65 శాతం కంటే తక్కువ వసూలుచేస్తే తీసివేస్తారా? తీసివేశారా? అనేది ఆ ప్రశ్ననేలేదు. 65 శాతం కంటే తక్కువ చేసినా, ఎక్కువ వసూలు చేసినా అనే ప్రసక్తిలేదు ఇక్కడ. వారు చెప్పింది మిగతా వారికి వర్తిస్తుంది. సింగిల్ విండో అధ్యక్షులకు కాదు.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భువనగిరి):– జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌ని 65 శాతం కంటే తక్కువ రుణాలు వసూలుచేస్తే, తీసివేసే ప్రతిపాదన ప్రభుత్వము దగ్గర ఉందా? ఈ విషయంలో సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ కోర్టుకు వెళ్లిన విషయం వాస్తవమేనా? దాని పైన 65 శాతం కంటే తక్కువ వసూలు ఉంటే సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌ని తీసివేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకొంటుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మాధవరెడ్డిగారు కొంత కాలము మంత్రిగా పనిచేశారు. చాలా అనుభవం ఉన్నవారు. సంబంధములేని క్వశ్చన్ అడిగితే ఎట్లా? ఇది సింగిల్ విండోకు వర్తిస్తుంది. సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ అని అంటున్నారు. సెంట్రల్ బ్యాంకుకు, సింగిల్ విండోకు ఏమైనా సంబంధముందా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:– నేను వేసిన సప్లిమెంటరీ మెయిన్ క్వశ్చన్‌లో భాగమే. దివాకరరెడ్డిగారికి బాగా అనుభవం ఉంది. సప్లిమెంటరీ క్వశ్చన్స్ ఎట్లా ఉంటాయే వారికి తెలుసు. సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌కు ఈ క్వశ్చన్‌కు సంబంధముంది.

మిష్టర్ స్పీకర్:– సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ ఇంత శాతం కంటే తక్కువ వసూలుచేస్తే తీసివేయాలనే క్లాజ్ ఏమైనా ఉందా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఆ క్వశ్చన్‌కు, ఈ క్వశ్చన్‌కు సంబంధము లేదు. కానీ తమరు ఆదేశిస్తే, నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను; వారు వేసిన అనుబంధ ప్రశ్నకు. నాకేమీ అభ్యంతరంలేదు.

మిష్టర్ స్పీకర్:– చెప్పండి తీసివేయాలనే క్లాజ్ ఉందా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– 65 శాతం కంటే తక్కువ వసూలుచేస్తే వారిని డిస్‌క్వాలిఫయి చేయాలని గత ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయం. సెక్షన్ 21–ఎ (1) బీ. ప్రకారం, 100 శాతం వసూలు చేయాలని ఉంది. దానికి గత ప్రభుత్వము ఆరు నెలల కొకసారి ఎగ్జెంప్షన్ ఇస్తూ వచ్చింది. గత ప్రభుత్వము ఏ పరిస్థితిలోనూ, 31–3–1990 నాటికి ఖచ్చితంగా 65 శాతం వసూలు చేయాలి లేకపోతే డిస్‌క్వాలిఫయి చేయాలని లేకపోతే మిమ్ములను డిస్‌క్వాలిఫయి చేస్తామని గత ప్రభుత్వము ఆదేశాలిచ్చింది. దానిపైన సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు కోర్టుకు వెళ్లారు. అది కోర్టులో పెండింగులో ఉంది. కాబట్టి అంతకంటే ఎక్కువ సమాధానమివ్వడానికి వీలులేదు.

మిష్టర్ స్పీకర్:– మినిష్టరుగారు సంబంధం ఎట్లా ఉన్నది అంటే బేసిక్ సొసైటీలు, బేసిక్ లెవెలులో ఉన్న సొసైటీలు ఎరియర్సులో ఉంటే సెంట్రల్ బ్యాంకులు కూడ ఎరియర్స్ ఉంటవి. సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటుని కలపకపోవడం సమంజసం కాదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఇక్కడ సింగిల్ విండో ......

మిష్టర్ స్పీకర్:– నెగిటివ్ ఆన్సరు్స ఉన్న ప్రశ్నలకు సప్లిమెంటరీలు ఏమి ఉంటాయి చెప్పండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మంత్రిగారు సమాధానం చెబుతూ యాక్టులో నూటికి నూరు పాళ్లు కలెక్టుచేస్తేనే వారు ఆ హోదాలో ఉండగలుగుతారు. లేకపోతే వీలులేదు అని యాక్టులో ప్రొవిజన్ ఉంది అని అంటున్నారు. దీనిని మరి అమలుపెట్టడానికి మీరు ఏమైనా ఆలోచిస్తున్నారా? రెండవది, ఈ సింగిల్ విండో ప్రెసిడెంట్సుని ఈ విధంగా

ఇప్పుడు యాక్టులో ఉండేటటువంటి ఐదు సంవత్సరాల గడువుని రెండు మూడు సంవత్స రాలకు తగ్గిస్తున్నారన్న విషయం బయటికి వచ్చింది అది వాస్తవమేనా, కాదా?

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:- ఇది కూడ దానికి సంబంధించిందేనా అధ్యక్షా.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అది 100 పర్సంటు కలెక్టుచేసే ప్రొవిజను యాక్టులో.....

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:- అది ఛాలెంజి చేశారు. అది వేలిడ్ అవునా కాదా అనే నిర్ణయాన్ని కోర్టుకి వదిలిపెట్టాము.

## చలువ గిడ్డంగి సౌకర్యములతో గోదాములు

115–

*125–సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- ఎ. మాధవరెడ్డి, వి. చందర్ రావు (కోదాడ):- వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు మరియు దాని చుట్టు ప్రక్కల కూరగాయలను నిలువచేసికొను టకు చలువ గిడ్డంగి సౌకర్యములతో గోదాములను నిర్మించుటకు ప్రభుత్వము వద్ద ఏదేని ప్రతిపదాన కలదా;

(ఆ) అయినచో, సదరు కార్యక్రమపు వివరాలేవి;

(ఇ) హైదరాబాదు నుండి గల్ఫ్ దేశాలకు కూరగాయల ఎగుమతికి ఏదేని ప్రతిపాదన కలదా;

(ఈ) అయినచో, అందుపై వివరములేవి?

ఆహార వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):-

(అ) ఉందండీ.

(ఆ) డచ్‌దేశం సహాయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 18.66 కోట్ల అంచనా వ్యయంతో కూరగాయలు పువ్వుల అభివృద్ధిచేసే నిమిత్తం ప్రాజెక్టు నివేదిక ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది. ఇందులో విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, కర్నూలు, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాలలో యూనిటు ఒక్కంటికి రూ. 25.00 లక్షల వ్యంతో మొత్తం రూ. 150.00 లక్షల అంచనా వ్యయంతో శీతలీకరణ యూనిట్లను నిర్మించే అంశం కూడా చేరివుంది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, డచ్‌దేశము సహాయముతో రూ. 18.66 కోట్లు అంచనా వ్యయముతో కూరగాయలు మరియు పువ్వులు అభివృద్ధికి పథకాలు తయారుచేశామని మంత్రిగారు శలవిచ్చారు. ఈ పథకాన్ని ఎప్పుడు తయారుచేశారు ఎప్పుడు కేంద్రానికి పంపించారు. అందులో మరి ఎక్కువ రూ. 150 లక్షలు మాత్రమే శీతలీకరణ వీటకి పెట్టారు. అది సరిపోతుందా? ఈ 150 లక్షలు కూడ, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, కృష్ణ, కర్నూలు, చిత్తూరు రంగారెడ్డి జిల్లాలు అన్నారు, అధ్యక్షా. మరి ఒక్క హైదరాబాదు నగరంచుట్టు ప్రాంతానికే సరిపోనటువంటి పరిస్థితి ఉంది. వీటన్నిటికి ఎంత ఖర్చు అవుతుంది? ఇది ఏ విధంగా ఇక్కడ రైతాంగాన్ని ఆదుకోడానికి వారు కృషి చేస్తారు? అధ్యక్షా, తమకు కూడా తెలియనిది లేదు. హైదరాబాదు చుట్టుప్రక్కల పండించిన టమేటాలు పోయినసారి స్టోరేజి పరిస్థితి లేక పెంటకుప్పలో వేసినటువంటి విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? రెండవ భాగము సి.కి.డి.కి లేదు అన్నారు. ఇది వరకే ప్రతిపాదనఉన్నట్లు నాకు తెలుసు. గత ప్రభుత్వంలో ఇంతకంటే ముందు 1978-80 మధ్యన ఇక్కడ నుంచి గల్ఫ్ కంట్రీస్‌కి కూరగాయలు మరి గుడ్లు ఎగుమతి చేయడానికి ప్రతిపాదన ఉన్నట్లు మేము పత్రికల ద్వారా చూడడం జరిగింది. అటువంటి ప్రతిపాదన ఏమైనా పరిశీలిస్తారా? పరిశీలించి ఇక్కడ రైతాంగాన్ని ఆదుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఈ ప్రాజెక్టు నివేదిక 26-10-1989న తేదీన గవర్నమెంటాఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. వారు ప్రాజెక్టు డిటేల్సు అడుగుతున్నారు. ప్రాజెక్టు కాస్టు రూ. 18.66 కోట్లు. అందులో సబ్సిడీ డచ్ ఎసిస్టెన్సు రూ. 7.76 కోట్లు, ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సు రూ. 10.88 కోట్లు. దీంట్లో వారు అడిగేది 150 లక్షల రూపాయలు కోల్డు స్టోరేజి అయితే మిగతా డబ్బు అంతా ఏమి చేస్తారు అని, ఆ రైతులకు సబ్సిడీలాగ ఇచ్చి, తరువాత దాని టార్గెట్ పదివేల హెక్టార్లు, పదివేల హెక్టార్లలో 8 వేల హెక్టార్లు కూరగాయల కోసము రెండు వేల హెక్టార్లు, పువ్వులు పెంపొందించే దాని కోసం డివైడు చేయడం జరిగింది. దీనిలో 25 పర్సంటు కాస్టు కల్టివేషన్‌కి ఎక్విప్‌మెంటుకి 50 పర్సంటు కాస్టు సబ్సిడీ. తరువాత సుమారు 5000 బోరు వెల్సు 50 పర్సంటుతో, బోరువెల్సుకి గాని ఓపెన్ వెల్సుగాని దానికి సబ్సిడీ ఇచ్చి బావులు త్రవ్వి రైతుకి సహాయపడాలి అనేది అధ్యక్షా, తరువాత ఈ కోల్డు స్టోరేజి ఇక్కడిది సిటిలో నేను ఇటీవలనే డాక్టరు కురియన్ ఎన్.డి.డి.సి. ఛైర్మన్ వచ్చినప్పుడు నేను వారిని కలుసుకోవడం జరిగింది వారు ఢిల్లీలో ఫ్రూట్సు అండ్ వెజిటబుల్ ప్రాజెక్టు ఒకటి రూ. 30 కోట్లతో ఖర్చుపెట్టి నిర్మించినాడు ఆయన. దానిని చూడడం కూడ జరిగింది. ఇక్కడ పెద్ద సోఫిస్టికేటెడ్ అక్కరలేదు గాని ఎలాంటిది అయితే అవసరమో ఆలోచిస్తున్నారు ఆయన వాళ్ల ద్వారా హైదరాబాదు నగరానికి సంబంధించినట్లు ఇక్కడ దీనిని వినియోగించాలని ప్రయత్నం చేస్తున్నాము. పోతే ఇక గౌరవ సభ్యులు చెప్పినది ఇతర దేశాలకు పంపించేదానికి ఆలోచన లేదని కాదు ఆ ఆలోచన మాకు ఉన్నా ప్రస్తుతానికి ఇది డెవలప్‌చేయనిదే ఎక్స్‌పోర్టు గురించి ఆలోచించడం పొరబాటు అవుతుంది. గత సంవత్సరం ఐ.టి.సి. వారు ప్రయివేటుగా మామిడిపళ్లను ఎక్స్‌పోర్టు చేయడం జరిగింది వాళ్ల లెక్కల ప్రకారం చాల ఎత్తున నష్టము వచ్చింది. ఎందుకంటే కార్గో ఫ్రెయిట్ ఛార్జెస్ చాల ఎక్కువ, అందువల్ల ధర డిమాండు కష్టముగా ఉంటుంది. మాన్‌గో మనదేశంతో ఇతర దేశాలు కాంపిటీట్‌చేసే

పరిస్థితిలోలేదు కాబట్టి కనీసం అద్దైనా పోతున్నది, అయినా కూడ ఈ సంవత్సరం వాళ్ళు ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఇప్పటివరకు ఎలాంటి యోచనలేదు. ఇవి బిల్డప్‌చేసిన తరువాత వీటిని గురించి ఆలోచన చేస్తాము.

శ్రీ డి. నర్సయ్య (ఆసిఫాబాద్):- అధ్యక్షా, కూరగాయలు పువ్వులతోబాటు అలు గడ్డ కూడ పెరిషబుల్ గుడ్సు. దానికి ఒక కోల్డు స్టోరేజి సనత్‌నగరులో కోపరేటివ్ సొస్కైటీ ద్వారా ఏర్పాటుచేసే కొరకు ప్రయత్నం చేసినాముగాని అది ఫండ్సు లేక నిఫలం అయింది మరి జహీరాబాదు ఇక్కడకు నూరు కిలో మీటర్ల దూరములోపల ఉంటుంది అక్కడ ఒక కోల్డుస్టోరేజి ఏర్పాటుచేసే ప్రపోజలు ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నేను చదివిన జిల్లాలలో మెదక్ జిల్లాలేదు. తమరి జిల్లా లేదు. జహీరాబాదు మెదక్ జిల్లాలో వస్తుంది కాబట్టి ఆ ప్రశ్న ప్రస్తుతానికి లేదు. అందువల్ల భవిష్యత్తులో ప్రతి జిల్లాకి ఒక కోల్డు స్టోరేజి కావలసిన ఆగత్యం ఉంటుంది. ఇది ఫస్టు ఫేజు కాబట్టి జహీరాబాదులో దీనిని పెట్టినప్పుడు పొటాటోస్‌కి తప్పకుండా అక్కడ పెడతాము.

శ్రీ డి. శివరామరాజు:- పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో ఎక్కువ చేపల చెరువులు త్రవ్వుతున్నారు; రైతులు అధ్యక్షా. దానికి చేపల మార్కెట్ కలకత్తాలో తప్ప ఎక్కడాలేదు కోల్డు స్టోరేజి కట్టడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- వెదర్ ఫిష్ ఈజ్ వెజిటబుల్?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఫిష్ ఒక విధమైన సెపరేట్ టెక్నాలజీ ఏదో ప్రయత్నం చేస్తున్నామండి. అది ఏదో కెమికల్ వాడితే 15 రోజులు ప్రిజర్వు చేయడానికి అవకాశం ఉంది, ఇది నాకు సంబంధం లేకపోయినా నాకు తెలిసిన విషయం కాబట్టి వారికి చెబు తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- మంత్రిగారు చెప్పిన సమాధానంలో దూరపు జిల్లాలు అయినటువంటి విశాఖపట్టణము, చిత్తూరు, ఇటువంటివి అన్నీ చెప్పినారు హైదరా బాదుకి చుట్టుప్రక్కల ఉన్న నిత్యము కరువు కాటకాలకు గురి అయ్యే నల్గొండ, రంగా రెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలకు వీటికి ఎప్పుడు చేస్తారు? ఇది ఏమి ఆలోచన? హైదరాబాదులో శీతలీకరణపెట్టి విశాఖపట్టణం నుంచి తెచ్చే పద్ధతి ఏమిటి? దగ్గర ఉంటే ప్రాంతాలను ఏమీ ప్రోత్సహించరా? మీరు ఇచ్చే బోరు బావులు అటువంటివి ఈ జిల్లాలకు వర్తించవా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ప్రస్తుతానికి ఈ జిల్లాలలో ఇస్తున్నాము. ఇవి అన్నీ ప్రిలిమనరీ స్టేజి. ప్రస్తుతం ఆ జిల్లాలలో వెజిటబుల్స్ గ్రోచేస్తున్నారు. హైదరా బాదు చుట్టుప్రక్కల ఉన్నటువంటి జిల్లాలు అన్నీ కవరు చేయాలని యోచన. ఏ జిల్లానో దీంట్లో నిరాకరించాలని కాదు. ఇప్పుడు ఇది 1,34,675 హెక్టార్ల కూరగాయలు ఈ జిల్లాలు పెడతాయి కాబట్టి అది ఉంది కాబట్టి దానిని డెవలప్ చేయాలని తప్ప మరొకటి ఏమీ కాదు.

## ఆల్కహాల్ ఆధారిత పరిశ్రమలు

116–

*643–సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు, టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), వి. జయపాల్ (పరకాల):– అబ్కారీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆల్కహాల్ సరఫరా చాలినంతగా లేని కారణంగా పెక్కు ఆల్కహాల్ ఆధారిత పరిశ్రమలు మూతపడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆల్కహాల్ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

అబ్కారీ శాఖమంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):–

(అ) లేదండి. అట్టి సంఘటనలేవి ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

o. శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రములో ఆల్కహాల్ లేనందువల్ల ఈ మందులు తయారుచేసేటటువంటి పరిశ్రమలు ఎన్నో మూతపడుతున్నాయి. అవే కాకుండా ఆల్కహాల్ తయారుచేసేటటువంటి పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. అవి కూడా మూతపడ్డ విషయం ఉన్నప్పటికి మంత్రిగారు లేదండీ అంటే వారు నిజం చెపుతున్నారా లేక సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారా? రెండవది, (బి)లో 'ఆల్కహాల్ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి' అని అడిగాము. అంటే ప్రస్తుతం మన రాష్ట్రములో ఆల్కహాల్ ఉత్పత్తి ఎంత, మరి ఏ ఏ పరిశ్రమలకు ఆల్కహాల్ సప్లయి చేస్తున్నారు? మరి ఆ పరిశ్రమలకు ఇంకా డిమాండ్ ఉందా? ఆ డిమాండ్‌ను పూర్తిచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? మరి ఆల్కహాల్ దొంగతనంగా అమ్ముకొనేటటువంటి పరిస్థితి కూడా ఉత్పత్తి అవుతున్న దగ్గర ఉంది. దానిని అరికట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా? చర్యలు ఏమైనా తీసుకుంటే చెప్పండి.

శ్రీ ఎం. పద్మనాభం:– రాష్ట్రములో ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. యూనిట్స్‌కి బేస్ కోటా 69 లక్షల లీటర్స్‌కావాలి. ఇండస్ట్రీస్‌కి 274 లక్షల లీటర్స్ కావాలి. అరక్‌కి వచ్చి 511 లక్షల లీటర్స్ కావాలి. మన రాష్ట్రములో ఆర్.ఎస్. ఉత్పత్తి 1987–88లో 677 లక్షల లీటర్స్, 1988–89లో 699 లక్షల లీటర్స్, 1989–90కి 523 లక్షల లీటర్స్ ఉంటుందని అంచనా వేశాము. ఇదే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి 1987–88లో 19 లక్షల లీటర్స్ దిగుమతి చేసుకున్నాము. 1988–89లో 227 లక్షల లీటర్స్ దిగుమతి చేసుకోడానికి ప్రయత్నం చేశాము. ఈ ఆర్.ఎస్. ప్రొడక్షన్‌ను పెంచడం కోసం ఏ చర్యలు తీసుకుంటున్నారని గౌరవ సభ్యులు ప్రశ్నించారు. రాష్ట్రములో చెరకు పంట తక్కువ అవడం వల్ల మొలాసిస్ దిగుబడి బాగా తగ్గింది. మనకు 1989–90లో 91 వేల మెట్రిక్ టన్స్

మొలాసిస్ షార్టేజి అవడంవల్ల ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకొనే అవకాశం కలిగిందని మనవి చేస్తున్నాను· రేపు ఏప్రిల్‌కి ఈ మొలాసిస్ ఎంత వచ్చేది తేలిన తరువాత ఇండస్ట్రీస్‌కి కోటా పెంచడం కోసం ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను· అలాగే 10 వేల లోపు బేస్ కోట ఉన్న ఇండస్ట్రీస్ ఏవయితే ఉన్నాయో వాటికి రాష్ట్రం నుంచి వారికి కోటా ఇవ్వడం జరుగుతుంది· 10 వేల పైన బేస్ కోటా ఉన్న వాటికి ఇతర రాష్ట్రాల నుంచి పెర్మిట్ చేస్తున్నాము· ఈ సంవత్సరం మనకు మొలాసిస్ పెరిగితే 20, 30 వేల లీటర్స్ బేస్ కోటా ఉన్న డిస్టిలరీస్‌కి రాష్ట్రములో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ టి· బాల్‌రెడ్డి:- ఆల్కహాల్ ······

(Sri Ch. Vidyasagar Rao rose to put a supplementary)

మిష్టర స్పీకర్:- నెగిటివ్ ఆన్సర్ ఉన్నప్పుడు సప్లిమెంటరీస్ తక్కువగా ఉండాలి· No I have to complete the questions. Please cooperate.

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao:- Is there such a rule?

Mr. Speaker:- No, I am sorry. Only ten minutes are left and there are half a dozen questions to be answered.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- కామారెడ్డి డిస్టిలరీ తెరుస్తున్నారా, లేదా అని అడగవచ్చా?

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్:- అడగవద్దని అనడం లేదు· ఒక సప్లిమెంటరీ అడగనిచ్చాను· దయ చేసి కోఆపరేట్ చేయండి· డిమాండ్స్ నాడు అడగండి·

## వినోదపు పన్ను, వృత్తిపన్నుల వసూలు

117-

*662-సర్వశ్రీ పి· ఇంద్రారెడ్డి (చేవెళ్ల), పి· నాగేశ్వరరావు (ఖమ్మం), మహ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), డి· చినమల్లయ్య (ఇందుర్తి), జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట), వి· నారాయణరావు (మునుగోలు), కె· బిక్షం (బూర్గంపహాడ్):- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వినోదపు పన్నులో స్థానిక సంస్థల వాటా ఎంత; 1988-89 మరియు 1989-90 సంవత్సరాలలో వాటికి చెల్లించిన సొమ్మెంత;

(ఆ) స్థానిక సంస్థల తరుఫున వాణిజ్య పన్నుల శాఖ ద్వారా ప్రభుత్వం వసూలు చేసిన వృత్తిపన్ను మొత్తమెంత; 1988-89 మరియు 1989-90 సంవత్సరాలలో పురపాలక సంఘాలకు తిరిగి చెల్లించిన సొమ్మెంత?

దేవాదాయ, వాణిజ్యపన్నుల శాఖమంత్రి (శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి):-
(అ) వినోదపు పన్నులో 90 శాతము స్థానిక సంస్థలకు.

(అ)

| సంవత్సరము | వినోదపు పన్నులోని వాటా (రూ. కోట్లలో) | చెల్లించిన మొత్తము (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1988-89 | 37·11 | 36·22 |
| 1989-90 (సెప్టెంబరు 90 వరకు) | 17·98 | 17·98 |

(ఆ)

| సంవత్సరము | రాష్ట్రములో వృత్తిపన్ను వసూలు రూ. కోట్లలో | పురపాలక సంఘాలకు ఇచ్చిన మొత్తము రూ. కోట్లలో |
|---|---|---|
| 1988-89 | 19-90 | 1-78 |
| 1989-90 | 18-23 | 1-78 |

శ్రీ సిహెచ్. వెంకట హరిరామజోగయ్య (పాలకొల్లు):- ఈ వినోదపు పన్ను 1983-84వ సంవత్సరములో స్లాబ్ సిస్టమ్‌లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఈ స్లాబ్ సిస్టమ్‌లో ఇంట్రడ్యూస్ చేయడంవల్ల - అప్పుడే - సేమ్ టైమ్ - రేట్లు కూడా పెంచారు. ఈ స్లాబ్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ కాకముందు ఎంత వినోదపు పన్ను మన స్టేట్‌లో ఇన్‌కమ్‌గా వచ్చేది, తరువాత స్లాబ్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ అయిన తరువాత ఎంత ఇన్‌కమ్ వస్తోంది. ఇది రేట్లు పెంచినప్పుడు వచ్చేటటువంటి డిఫరెన్స్ ఎంత అని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:- స్లాబ్ సిస్టమ్ పెట్టిన తరువాత వినోదపు పన్ను ఎక్కువ అయింది. అది 1986-87లో రూ. 44·47 కోట్లు అయింది. ఇప్పుడు కూడా రూ. 29·40 కోట్లు ఉంది.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామజోగయ్య:- నేను అడిగిన దానికి ఆన్సర్ రాలేదు. రేట్లు పెంచకపోతే స్లాబ్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేసినందువల్ల ఎంత వస్తుంది? మామూలుగా అంతకుముందు స్లాబ్ సిస్టమ్ ఉన్నప్పుడు పరిస్థితిఏమిటి అనిఅడుగుతున్నాను. వారు రేట్లు పెంచినందువల్ల ఎక్కువ వస్తోందని చెపుతున్నారు. నేను అంటున్నాను - రేట్లు పెంచకపోతే స్లాబ్ సిస్టమ్‌వల్ల మనకు నష్టంవస్తుంది. దానికి మున్సిపాలిటీలు నష్టపోతాయని అంటున్నాను. దానికి వారి సమాధానం ఏమిటి?

మిష్టర్ స్పీకర్:– స్లాబ్ సిస్టం పెట్టడంవల్ల మున్సిపాలిటీలకు నష్టం వస్తోంది. దాని నివారణ ఏమి చెపుతారని అడుగుతున్నారు.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:– రేట్లు పెంచనందువల్ల అంటే కొత్త ప్రశ్న – ఆ ప్రశ్న ఇవ్వమనండి చెపుతాను.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామజోగయ్య:– కొత్త ప్రశ్నకాదు. దీనివల్ల పురపాలక సంఘాలు నష్టపోతున్నాయి. దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇది ఎవరి ప్రశ్న.

మిష్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు, చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రతి పార్టీకి ఒక క్వశ్చన్ అంటే దురదృష్టవశాత్తూ మా పార్టీకి క్వశ్చన్ రాలేదు, ఏవో మూడు పేర్లు ఉన్నాయి.

మిష్టర్ స్పీకర్:– 21 డేస్ కానిదే ఏదో లిస్టులోకి రావండి. మేము ఛార్టు తయారు చేశాము, చూడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మాకు తెలిసినంతవరకు మావి చాలా ప్రశ్నలు ఉన్నాయి.

మిష్టర్ స్పీకర్:– ఎందుకు ఉద్రేకాలు, మేము చార్టు రెడీగా పెట్టాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రశ్నవేస్తే డైవర్టు అవుతోంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:–ఇప్పుడు వినోదపు పన్ను స్థానిక సంస్థలకు ఎంత వాటా అని స్పష్టంగా ప్రశ్న అడగడం జరిగింది. మంత్రివర్యులు కేవలం పురపాలక సంస్థలకు కేటాయింపులు చేశారు కాని మేజర్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీ, మేజర్ గ్రామ పంచాయతీల గురించి మంత్రివర్యులు సమాధానం చెప్పలేదు. దీని ఉద్దేశం – వినోదపు పన్ను, వృత్తి పన్ను కేటాయింపులు స్థానిక సంస్థలకు సక్రమంగా జరగడంలేదు. స్థానిక సంస్థలకు 1989–90లో రూ. 17.98 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. 1988–89లో ఇంతవరకు ఒక్క నయాపైసా కేటాయింపులు కూడా జరగలేదు. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో 9 మున్సిపాలిటీలు కానిస్టిట్యూట్ అయితే సింగిల్ పైసా కూడా వారికి వినోదపు పన్ను రెమిట్ కాలేదు. అవాస్తవమైన జవాబులు ఇవ్వడం జరుగుతోంది. మున్సిపాలిటీలకు, నోటిఫైడ్ గ్రామపంచాయతీలకు, మేజర్ పంచాయతీలకు వినోదపు పన్ను, వృత్తిపన్ను 1988–89లో ఏ స్థాయిలో ఎంత కేటాయించారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:– వినోదపు పన్ను స్థానిక సంస్థలకు 90 శాతం ఎలాట్‌మెంట్ జరగింది. తరువాత వృత్తి పన్ను స్థానిక సంస్థలకు మరి పంచాయతీలకు అప్పుడు ఉండే త్రి ఇయర్స్‌లో 87 అక్టు ప్రకారంగా ఏ హయ్యస్టు పంచాయతీ వారు

కలక్ట్ చేస్తారో అది రూ. 1.5 కోట్లు సంవత్సరానికి ఇవ్వడం జరుగుతోంది. అదే మున్సి పాలిటీకి రూ. 1.78 కోట్లు ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– వినోదపు పన్ను 1988–89లో 30 లక్షల రూపాయలు వచ్చింది. స్లాబ్ సిస్టం వచ్చాక పంచాయతీలకుగాని, పురపాలక సంఘాలకుగాని వినోదపు పన్ను హెచ్చిందా? తగ్గిందా? ఎంత కలెక్షను అయిందో వివరాలు చెపుతారా? ఇక రెండవది వృత్తి పన్నుద్వారా వచ్చే ఆదాయం చట్టరీత్యా మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి.

మిష్టర్ స్పీకర్:– పది ప్రశ్నలు అడిగితే సమాధానాలు రాబట్టుకోలేరు, అందువల్ల ఒక ప్రశ్న అడిగి సమాధానం రాబట్టుకోండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మొదటి ప్రశ్న వినోదపు పన్నుకు సంబంధించింది. రెండవది వృత్తి పన్నుకు సంబంధించిన ప్రశ్న కూడా ఉంది కదా? చట్టరీత్యా వృత్తి పన్ను పంచాయతీలకు, పురపాలక సంఘాలకు రావాలి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించి వృత్తి పన్నును కూడా పూర్తిగా పంచాయతీలకు ఇప్పించేందుకు నిర్ణయం తీసుకొంటుందా?

శ్రీ యం. రవీంధ్రనాథ్ చౌదరి:– వృత్తి పన్నును స్థానిక సంస్థలకు ఇవ్వడానికి కన్‌సర్న్డ్ మినిస్టర్స్ అయిన పంచాయతీ రాజ్ మినిష్టర్, ఫైనాన్స్ మినిస్టర్లతో మాట్లాడి ఆలోచిస్తాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– వృత్తి పన్నుద్వారా వచ్చే ఆదాయం గ్రామ పంచాయతీలకు ఇవ్వడంలేదు. గ్రామ పంచాయతీల ఆదాయం పెంచి, గ్రామాలు అభివృద్ధి కావడానికి వృత్తి పన్ను ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఇవ్వడానికి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలో చిస్తుందా?

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి:– అదే చెప్పాను. పన్ను ద్వారా వచ్చే ఆదాయం గవర్నమెంటుకు జమ అవుతంది. మళ్లీ అక్కడనుంచి స్థానిక సంస్థలకు వెడుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– వెళ్లడంలేదు.

శ్రీ టి. వెంకయ్య (తాడికొండ):– పాత సినిమాలకు 50 శాతం మేరకు వినోదపు పన్ను రాయితీ ఇవ్వడం జరుగుతోంది. దానివల్ల మునిసిపాలిటీలకు, స్థానిక సంస్థలకు రాబడి తగ్గుతున్నది. కొంత మంది ఎగ్జిబిటర్లు కొత్త సినిమాలు నడిపించి పాత సినిమాల పేర్లతో బిల్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఫలితంగా స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం తగ్గి పోతున్నది కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి రాయితీని రద్దుచేసే అవకాశం ఉందా?

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి:– అది పరిశీలించి ఆ విధంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- The Minister for Finance wants to say something.

ఆర్థికశాఖా మంత్రి (శ్రీ కె· రోశయ్య):- గౌరవనీయులైన విఠల్‌రెడ్డిగారు మరి కొందరు పెద్దలు ప్రొఫెషనల్ టాక్స్‌ను లోకల్ బోర్డ్సుకు అప్పగిస్తే మంచిది, ఆ విధంగా ఆలోచిస్తారా అని అడిగారు· ఈ ప్రభుత్వం అతి జాగ్రత్తగా కొంతవరకు దానిని గురించి ఆలోచన చేయడం జరిగింది· కాని మామూలుగా మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల అధ్వర్యంలోఈ పన్ను వసూలు జరుగుతున్నప్పుడు వారు ఎఫెక్టివ్‌గా వసూలు చేయలేక పోవడం తక్కువ ఆదాయం వస్తుండేది· అప్పటో్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకొని ఎక్కువ మొత్తంలో పన్ను వసూలు చేయగలిగారు· కాని పంపిణీ చేయడంలో మాత్రం మూడు సంవత్సరాలలో ఏ సంవత్సరం హెచ్చు ఆదాయం వుందో అంతవరకు ఇస్తూ వచ్చింది మొన్నటివరకు వున్న ప్రభుత్వం· నేనుచేసిన బడ్జెట్ ప్రసంగంలో కూడా ఇంత వరకు ఎంత అయితే ఇస్తూ వస్తున్నారో అంతకు మరలా అంత కలిపి ఇవ్వడానికి ప్రకటన చేశాము· అంతేకాకుండా పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఆర్థిక పరిపుష్టిని కలుగ జేయడానికి ఆలోచిస్తున్నాము· ప్రభుత్వ అధ్వర్యంలోనే ఒక ఆలోచనచేసి ఇతోధికంగా వాటికి సహాయం జరిగేట్టు చేయాలన్నదే మా ధ్యేయమని మనవిచేస్తున్నాను·

### రాష్ట్ర ప్రభుత్వపు హామీతో ఎ·పి·ఎస్·ఇ·బి· పొందిన ఋణాలు

118-

*191-సర్వశ్రీ ఎం·వి· మైసూరారెడ్డి (కమలాపురం), పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతా బాద్):- ఆర్థిక, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వపు హామీతో ఎ·పి·ఎస్·ఇ·బి· ఇంతవరకు పొందిన ఋణాల మొత్తమెంత;

(ఆ) సదరు ఋణాలపై ప్రతియేటా మండలి చెల్లిస్తున్న వడ్డీయెంత;

(ఇ) ఋణాలలోని ప్రతి రూ· 100 యూనిట్‌కు మండలి సంపాదించుచున్న ఆదాయ మెంత?

ఆర్థిక, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రిగారు (శ్రీ కె· రోశయ్య):-

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌సంస్థ ప్రభుత్వ హామీల ద్వారా 31-3-1989 తేదీ నాటికి రూ· 1148·83 కోట్ల రుణాన్ని పొందింది·

(ఆ) ప్రభుత్వం హామీ ఇచ్చిన రుణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ 1-4-1959 నుండి 31-3-1989 వరకు మొత్తం రూ· 357·49 కోట్ల వడ్డీని చెల్లించింది·

(ఇ) 1988-89లో రూ· 100లు పెట్టుబడికి రెవిన్యూ మిగులు రూ· 5·82లు·

శ్రీ యం. వి. మైసూరారెడ్డి:– ప్రభుత్వ హామీ మీద స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఋణాలు తీసుకొంటోంది. రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఏ.డి.బి. ద్వారా 560 కోట్ల రూపాయలు ఫైనాన్స్ వచ్చింది. ఈ 560 కోట్లు పోను, మిగిలిన ప్రాజెక్టుకు గాను ప్రభుత్వ హామీపై ఏమైనా ప్రైవేటు సంస్థలనుంచిగానీ, వ్యక్తుల నుంచి గానీ లోన్స్ తీసుకొంటున్నారా? ఇక ఏ.డి.బి. వారు వారి సౌజన్యంతో ఇతర బ్యాంకుల నుంచి ఏమైనా ఋణసదుపాయం అందిస్తున్నారా? ఇప్పుడు ఓ.ఇ.సి.కి పోకుండా ఏ.డి.బి.కి పోయినందు వల్ల దాదాపు 70 కోట్ల రూపాయలు నష్టం వచ్చిన మాట వాస్తవమా?

శ్రీ కె. రోశయ్య:– ప్రస్తుత ప్రశ్నకు, గౌరవ సభ్యులు వేసిన ఉప ప్రశ్నకు పొంతన లేదు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఇంతవరకు తీసుకొన్న ఋణాలు ఎంత, వాటిపై చెల్లించిన వడ్డీ ఎంత అని ప్రశ్న అడిగారు. ముద్దనూరులో వున్న రాయలసీమ థర్మల్ స్టేషన్‌కు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకునుంచి 50 మిలియన్ డాలర్ల ఋణాన్ని తీసుకోవడం జరిగింది. ఈ ఋణాలుపోగా మిగిలిన ఖర్చును ఏ.డి.బి. నుంచే కాకుండా ఇతరత్రా ఏజెన్సీలద్వారా మొబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేశారు. మూడవ ఉప ప్రశ్న ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌ద్వారా ఋణాలు తీసుకొన్నందువల్ల బోర్డుకు అదనంగా నష్టం వచ్చింది అన్నారు. ఆ సమాచారం నా దగ్గరలేదు, నేను కనుక్కొని గౌరవ సభ్యులకు చెపుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, రాయలసీమ థర్మల్ పవర్ స్టేషనుకు ఏ.డి.బి. నుంచి లోన్ తీసుకోవడం జరిగింది అన్నారు. అయితే సిటీ ఇంప్రూవ్‌మెంట్ కోసం కూడా ఏ.డి.బి. నుంచి లోన్ సాంక్షన్ అయింది. ఆ డబ్బును అక్కడికి డైవర్ట్ చేయడం జరిగింది. ఈ పని గత ప్రభుత్వం చేసిందా లేదా? ఇక రెండవది, ఇప్పుడు కరెంటు కోత చాలా వుంది, 90 శాతం వరకు కోత ఉంది. ఇప్పుడు 114 కోట్ల రూపాయల ఋణం తీసుకోవడం జరిగింది అన్నారు. ఎంత ఋణం తీసుకొన్నట్లయితే కరెంటు కోత వుండకుండా చేసే అవకాశం వుందని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– కరెంటు ఉత్పత్తి అనేది నీరు మరియు బొగ్గు లభ్యతను బట్టి వుంటుంది.

శ్రీ కె. రోశయ్య:– గౌరవ సభ్యులు వినలేదు. రు. 114 కోట్లు కాదు, ఇప్పటివరకు 1148 కోట్ల ఋణాన్ని తీసుకోవడం జరిగింది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు సిటీ ఇంప్రూవ్‌మెంట్‌కోసం ఇచ్చిన ఋణాన్ని ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషనుకు డైవర్ట్ చేశారా అని అడిగారు. దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు. నేను కనుక్కొని చెపుతాను. నాకు తెలిసినంతవరకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకునుంచి గానీ, వరల్డ్ బ్యాంకునుంచి గానీ ఏ ప్రాజెక్టుకైనా లోన్ కావాలంటే ఏ ప్రాజెక్టుకు ఆ ప్రాజెక్టు–అంటే విడివిడిగా ప్రాజెక్టు రిపోర్ట్స్ సబ్మిట్‌చేయడం జరుగుతుంది. దేనికి సంబంధించిన కేసును పరిశీలిస్తారో దానికే లోన్ ఇవ్వడం జరుగుతుంది తప్ప సిటీ డెవలప్‌మెంట్ కొరకు ఇచ్చిన ఋణాన్ని థర్మల్ పవర్ స్టేషనుకు డైవర్ట్‌చేసే అవకాశం వుండదని నేను అనుకొంటున్నాను. ఏమైనప్పటికీ ఆ విషయం కనుక్కొని సమాధానం చెపుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కరెంటు కొరత ఉన్నది. రు. 1148 కోట్లు రుణంగా తీసుకోవడం జరిగిందని చెప్పారు. 1959–89 వరకు 30 సంవత్సరాలు అని చెప్పారు. కరెంటు కోత అదేవిధంగా పెరుగుతూ ఉన్నది. మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎప్పటివరకు కరెంటు కొరత లేకుండా ఉండడానికి అప్పులు తీసుకుంటున్నారు? కరెంటు కొరత లేకుండా చేయగలుగుతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– విద్యుచ్ఛక్తి కొరతకు లోన్‌కు సంబంధం లేదు. లోను తీసుకోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బును పెట్టుబడిగా పెట్టడం జరిగింది. కాని యీ రెండు కూడా ఒక పద్ధతి ప్రకారంగా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కూర్చుని ఆలోచించి, నెక్స్టు ఇయర్ డిమాండు ఎంత ఉంటుంది, ఆ డిమాండుకు తగిన పవర్ జనరేషన్ అనే ప్రణాళిక ఉంటే తప్ప యీ కొరతను నివారణ చేయడం కష్టం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గౌరవ మంత్రివర్యులు నెక్స్టు ఇయర్ గురించి ఏమి ప్లాను చేశారు?...

మిస్టర్ స్పీకర్:– తాము అడిగేది వేరు.. టైమ్ అయిపోయింది. ... క్వశ్చన్ అవర్ అయిపోయింది. పవర్ జనరేషన్‌కు దీనికి ఏమి సంబంధం లేదు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– జవాబు రాకుంటే ఏమి లాభం?

మిస్టర్ స్పీకర్:– నో... నో... జనార్ధన్‌రెడ్డిగారు దయచేసి కూర్చోండి... మీరు సహకరించండి?...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కరెంటు కోత వల్ల చాలా ఇబ్బందిగా ఉన్నది. దాని గురించి ఏమి చర్య తీసుకుంటున్నారు? లోన్ గురించి అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు టైమ్ సేవ్ చేయండి?....

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గవర్నమెంటు పూచీపై ఎలక్ట్రిసిటీ బోర్డు లోన్ తీసుకున్నదని చెప్పారు....

మిస్టర్ స్పీకర్:– మేము కూర్చోమంటే కూర్చోవాలి... దయచేసి కూర్చోమంటున్నాము – ఇంతకంటే ప్రేమ భాష ఏదైనా ఉంటే చెప్పండి?... వారు సమాధానం చెప్పారు. మీ అందరికోపం ఫైర్‌పైన ఉంటుంది. మీ ప్రశ్నకు ఏమి సంబంధం లేదు....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– డబ్బు అంతా డైవర్టు చేయడం జరిగింది....

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– రు. 143 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు రుణం తీసుకున్నది. దానికి ఇంటరెస్టు ప్రతి సంవత్సరం రు. 357.49 కోట్లు

కడుతున్నారని చెప్పారు. ఏ శాతం వడ్డీ అది? దాదాపు 1/3 కంటే ఎక్కువ ఎమౌంటు ఇంటరెస్టు కడుతున్నారు. ప్రిన్సిపాల్ ఎమోంటులో 1/3 కడుతున్నారు. ఏ శాతమని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారు అర్థం చేసుకున్నది కరెక్టుకాదు. 357.48 కోట్లు వడ్డీ ఏది అయితే చెల్లించామో అది సంవత్సరానికి కాదు అధ్యక్షా. 1959–60 నుంచి ఇప్పటివరకు కూడా మొత్తం చెల్లించినటువంటి వడ్డీ అని చెప్పాను. రెండవదీ – దీన్ని తీసుకున్నటువంటి సందర్భంలో వివిధ రుణాలకు సంబంధించి, వివిధ రకాల వడ్డీలు ఉన్నాయి. ఉదా:– బాండ్సు మీద మనం రుణాలు తీసుకుంటే, దానికి చెల్లించే వడ్డీ 11.5 శాతం....

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– నాకు సరిగా అర్థం కావడంలేదు. మంత్రిగారు చెప్ప వలసి ఉంటుంది. ఒకసారి చూడండి?.... What is the interest paid by the A.P.S.E. Board per annum?

శ్రీ కె. రోశయ్య:– నేను జవాబు చెప్పింది ఏమిటంటే, ప్రభుత్వం పూచీ ఇచ్చిన రుణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ ది. 1–4–1959 నుంచి 31–3–1989 వరకు మొత్తం రూ. 357.49 కోట్లు వడ్డీ చెల్లించిందని. ఆన్సర్ యిజ్ వేర్ క్లియర్.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– పర్ ఏనం ఎంత కడుతున్నారు?....

శ్రీ కె. రోశయ్య:– పర్ ఏనం ఎంత చెల్లించింది చెప్పమంటే మొత్తం స్టేట్‌మెంటు చదివి వినిపిస్తాను. 1960–61లో....

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– లాస్టు ఇయర్ ఎంత కట్టారో చెప్పండి?....

శ్రీ కె. రోశయ్య:– ఒక నిముషంలో చదివి వినిపిస్తాను. 1985–86లో రూ. 32 కోట్ల 62 లక్షలు, 1986–87లో రూ. 40 కోట్ల 26 లక్షలు, 1987–88లో రూ. 51.89 లక్షలు, 1988–89లో రూ. 61 కోట్ల 81 లక్షలు చెల్లించాము. తమ అనుమతితో శ్రీ జనార్ధనరెడ్డిగారి ప్రశ్నకు జవాబు చెప్తాను. విద్యుత్ కొరత అనేది ఇవాళ్టికి ఇవాళ సర్దుబాటు చేయగలిగినటువంటి పరిస్థితి లేదు. కాని మనకు ఉన్నటువంటి ఉత్పత్తి కంటే, డిమాండు చాలా ఎక్కువగా ఉన్నది. ఈ సంవత్సరం పరిష్కారం కాదు. నిన్న కూడా చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికమైన శ్రద్ధతో యీ వార్షిక బడ్జెట్‌లో రూ. 436 కోట్లు కేటాయించడమే కాకుండా ఇమ్మీడియేట్‌గా విజయవాడలో మూడవ ప్లాంటు పనిచేస్తుంది, నాలుగవ ప్లాంటు కూడా నడుస్తుంది, 210 మె.వా. అదనంగా వస్తుంది. ఎక్కడెక్కడ అయితే కేంద్ర వాటా యీ సంవత్సరం అంటే కొద్ది మాసాలలో 160 మె.వా. అదనంగా వచ్చే అవకాశం ఉన్నది. అలాగే, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి 30 మె.వా. జనరేట్ చేయడానికి రమారమీ 500 మె.వా. అదనంగా నెక్స్ట సీజన్ వచ్చే సరికి ఏడ్ అవుతుంది. కాని అప్పటికి కూడా కొరత తీరడానికి వీలులేదు. దీర్ఘకాలికంగా

యీ కొరతను తీర్చడానికి గ్యాస్ బేస్డ్ థర్మల్ స్టేషన్స్ పెట్టడానికి, అలాగే, కోల్ బేస్డ్ థర్మల్ స్టేషన్స్ పెట్టడానికి బహు విధాలుగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది· ఇవాళ మొదలు పెడితే నాలుగేళ్లవరకు పవర్ జనరేట్ కాదు – రాదు అనే మాట గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను·

**అళ్లగడ్డవద్ద బి·ఇ·డి· కళాశాలలో విద్యార్థుల ఉపకార వేతనముల దుర్వినియోగం**

119–

*928–సర్వశ్రీ డి· రాజగోపాల్ (అచంట), ఎన్· రాఘవరెడ్డి, బి· వెంకటేశ్వర రావు, కె· బొజ్జి (భద్రాచలం):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా అళ్లగడ్డ వద్ద బి·ఇ·డి· కళాశాల కరస్పాండెంట్ 2 లక్షల రూపాయల మేరకు విద్యార్థుల ఉపకార వేతనములను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వానికి బాధ్యులైన వారిపై తీసికొన్న చర్య ఏమి?

Minister for Social Welfare and Cultural Affairs (Dr.J. Geeta Reddy):-

(a) No Sir,

(b) Does not arise.

మిష్టర్ స్పీకర్:– నెగెటివ్ ఆన్సర్···· నో సప్లిమెటరీస్····

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా·····

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– క్షైండ్లీ హియర్‌మీ· అయాం ఆన్ మై లెగ్స్···· పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ – డజ్‌నాట్ అరైజ్ అంటే – వ్హైనాట్ అనే అవకాశం మాకు కూడా ఉంటుంది· ఎందుకు అరైజ్ కాదు అని···· ఇంతవరకూ మా హక్కును గుర్తించలేదు· మీరు కోపగించకూడదు· మమ్మల్ని అనవసరంగా, నిర్దాక్షిణ్యంగా కూర్చోమంటే కూర్చున్నాము· మేము హెల్పు చేస్తాము···· ఇది సరైన పద్ధతి కాదు· అని మనవి చేస్తున్నాను· ఆల్కహాల్ గురించి – కామారెడ్డిలో ఆల్కహాల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తారనే విషయం మాకు రిలవెంటు ఉండె·

Mr. Speaker:- I am perfectly in order. This is the discretionary period I am using-one supplimentary question in

each question. From tomorrow, Question Hour should be completed by 9-30 a.m. Please co-operation with me.

(ఇంటరప్షన్)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:– బాల్‌రెడ్డిగారు దయచేసి కూర్చోండి... మీ పేరు లేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వమూ, మంత్రులు చెప్పే జవాబు ఎట్లా ఉన్నదంటే, కాదు, లేదండి – నెగెటివ్ ఆన్సర్ వస్తున్నప్పటికీ ప్రతి దానికి ఆ రకంగా వస్తే మేము ఎందుకు కూర్చోవాలి. అడిగేటటువంటి అధికారం. హక్కు లేదా? చెప్పండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– మీ ప్రెజెంటేషన్ బాగులేదు....

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ప్రశ్న ఇంకా ఎట్లా ఉండాలి....

మిస్టర్ స్పీకర్:– డోంట్ త్రెట్ చైర్... ప్రతి సభ్యుడు చైర్‌ను బెదిరిస్తే సభ నడవదు కదా? మీరు అడగకుంటే సభ నడవదు, అందురు అడిగితే కూడా సభనడవదు.

శ్రీ డి. రాజగోపాల్:– మంత్రివర్యులు క్వశ్చన్‌కు ఆన్సర్ లేదని చెప్పారు. కాని, ప్రకాశం జిల్లాలో ఆళ్ళగడ్డలో బి.ఇ.డి. కళాశాలలో లింగారెడ్డి, కరస్పాండెంటు సాంఘిక శాఖా అధికారులతో కుమ్మక్కు అయి ఒక లక్షా 75, 500 రూపాయలు విద్యార్థుల స్కాలర్‌షిప్పులు స్వాహా చేయడం జరిగింది. ప్రొసీడింగ్స్ నెంబరు ఎడబ్ల్యు/974/89లో వారు ఇన్‌ఛార్జ్ తీసుకున్నారు. అదే సందర్భంగా విద్యార్థులు ఇది అన్యాయమని, డబ్బులు ఇవ్వమని అడిగితే హరిజన విద్యార్థులను ఫేల్ చేయడం జరిగింది.....

మిస్టర్ స్పీకర్:– ప్రొసీడింగ్సు కాపీ ఉంటే పంపిస్తారా?....

శ్రీ డి. రాజగోపాల్:– అది కాదు అధ్యక్షా, ఆళ్ళగడ్డలో బి.ఇ.డి. కాలేజీలో అవినీతి జరిగింది. అది వాస్తవము. అదే సందర్భంలో ఎక్విటిన్సు నెం. ఎడబ్ల్యు/974/89.

మిస్టర్ స్పీకర్:– మీ దగ్గర ఆధారం ఉన్నది.... మిస్ ఎప్రొప్రియేషన్ అయి నట్లు నేను రుజువు చేస్తాను, మీరు ఏమి అంటారని అడిగితే సమాధానం వస్తుంది....

శ్రీ డి. రాజగోపాల్:– నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

Mr. Speaker:- (With Mrs. J. Geetha Reddy, Minister for Social Welfare). Do you want to say anything.

Dr. J. Geetha Reddy:- Sir, Allagadda is not in Prakasam District but it is in Kurnool District. As far as this College

is concerned, there have been no complaints received at all either by the District Social Welfare Officer or by the District Educational Officer. I am not aware of any complaint. So, the answer is negative.

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా, నేను చెప్పేది ఏమంటే····

మిష్టర్ స్పీకర్:– పాస్ ఆన్ చేయండి· 9·30 గంటల తరువాత రెండవ సప్లిమెంటరీకి అనుమతించను· మీ దగ్గర ఏదన్నా సమాచారం ఉంటే పాస్ ఆన్ చేయండి· ఒకటే సప్లిమెంటరీ·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– ఆయన పంపుతానూ అని అంటున్నాడు· మీరు వినకపోతే ఎట్లా?

మిష్టర్ స్పీకర్:– సెకండ్ సప్లిమెంటరీ అడగనివ్వను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అది సప్లిమెంటరీ కాదు· ప్రొసీడింగ్స్ పంపడం మాత్రమే·

శ్రీ కె· విద్యాధరరావు:– దట్ ఈజ్ నాట్ ఏ సప్లిమెంటరీ·

మిష్టర్ స్పీకర్:– మెంబరును అది పాస్ ఆన్ చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా· ఈ ప్రశ్న చాలా ముఖ్యమైన ప్రశ్న· భూ సంస్కరణల విషయంలో బూటకపు భూసంస్కరణలను చేయాలని చూస్తున్నారు· కేవలం 20 వేల ఎకరాల భూమి మాత్రమే అదనంగా దొరుకుతుందని అంటున్నారు· తోటి సభ్యులు సహకరించినట్లయితే ఈ ప్రశ్నను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను·

మిష్టర్ స్పీకర్:– మినిష్టర్‌గారూ, మీకు సమ్మతమేనా?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):– గౌరవ సభాపతిగారి యిష్టం·

మిష్టర్ స్పీకర్:– ప్రశ్న నం· 120 (*459) వాయిదా వేస్తున్నాను·

## ప్రభుత్వ ఆసుపత్రుల కొరకు మందుల కేంద్రీకృత కొనుగోలు

121–

*206–సర్వశ్రీ పి· జనార్ధనరెడ్డి, ఎం·వి· మైసూరారెడ్డి, శ్రీమతి జి· కుతూహలమ్మ (వేపంజేరి):– రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

---

Q.No. 120 (*459) was postponed.

(అ) ఆస్పత్రులకు మందులు ఇతర అవసరాల కోసం కేంద్రీకృత కొనుగోలు పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టిందా;

(ఆ) అయినచో, 1987–88 నుంచి ఈనాటి వరకు రాష్ట్రంలోను, వెలుపలగల ఏ ఏ సంస్థలు, కంపెనీలు, వ్యక్తుల నుండి మందులను కొనుగోలు చేశారు?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):–

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, 'లేదు' అంటే హాస్పిటల్స్ మందులు లేనట్లా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:–మందులుకొనే పద్ధతిని సెంట్రలైజ్ చేశారా అనేది శ్రీ జనార్ధనరెడ్డిగారి ప్రశ్న హాస్పిటల్స్‌లో మందులు ఉన్నాయా, లేదా అనేది యిక్కడ వర్తించదు. కొనుగోలు చేసే విధానం కేంద్రీకృతం అవునా, కాదా, ప్రొసీజర్ ఏమిటి అనే దానికి, లేదు అని చెప్పడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్న అడగ దలచుకున్నాను. మందులను కొనుగోలు చేయడానికి సెంట్రలైజ్డ్ ప్రొసీజర్ లేనట్లయితే, ఏ విధానం ద్వారా పర్చేజ్ చేస్తున్నారు? మేము అడిగిన దానికి, మంత్రిగారు చెప్పిన దానికి ఊరుకుంటే, ప్రశ్న అడగడం ఎందుకు? ఊరుకుంటే సరిపోతుంది. హాస్పిటల్స్‌లో మందులు లేవు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో కాటన్, లైఫ్ సేవింగ్ డ్రగ్స్, ఏవీలేవు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అలా అయిందని చెప్పాము. క్రొత్త ప్రభుత్వం వచ్చాక అయినా డాక్టర్స్ పేషెంట్స్‌తోటి, బయట నుంచి కొనుక్కొని రమ్మని స్లిప్ రాయకుండా మందులు దొరికేటట్లుగా చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఎవైలబిలిటీ ఆఫ్ మెడిసన్స్ అండ్ డ్రగ్స్, అదీ వేరే ప్రశ్న. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ప్రొసీజర్ ఫర్ పర్చేజింగ్ డ్రగ్స్ అండ్ మెడిసిన్స్ అనేది. సెంట్రలైజ్ చేయలేదని చెప్పాను. సప్లిమెంటరీ ప్రశ్న యిక్కడ ఉత్పన్నంకాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– హాస్పిటల్స్‌లో మందులు లేక పేషెంట్స్ బాధపడుతున్నారనేది నా ఉద్దేశం. ప్రశ్న ఉత్పన్నం కాదంటే ఎట్లా?

మిష్టర్ స్పీకర్:– దయచేసి నాతో సహకరించండి. కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అందువల్ల ఒక పద్ధతి పెట్టుకున్నాము. 9.30 గంటల తరువాత ఒక సప్లిమెంటరీతో పూరుకోవాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– హాస్పిటల్స్‌లో మందులు లేకపోవడంవల్ల పేషెంట్స్‌కు యిబ్బందిగా ఉంది.

మిష్టర్ స్పీకర్:– అందరికీ ఒకే సప్లిమెంటరీకి అవకాశం యిచ్చినప్పుడు మిమ్మల్ని ఒకే సప్లిమెంటరీతో ఆపకపోతే ఎలా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న·

మిష్టర్ స్పీకర్:– ప్రశ్న వేరుగా ఉంది· నో సెకండ్ సప్లిమెంటరీ ప్లీజ్· నేను తరువాత ఐటం చేపట్టవలసి ఉన్నది· నేను సెకండ్ సప్లిమెంటరీకి ఎలౌచేయను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, మీరు అనుమతించాలి· హాస్పిటల్స్‌లో మందులు లేనందున ప్రజలకు చాలా యిబ్బందిగా ఉన్నది·

మిష్టర్ స్పీకర్:– రూల్స్ మార్చి 10 గంటల దాకా పెడితే సరిపోతుంది· ఇప్పుడు తరువాతి ప్రశ్న తీసుకుందాము·

## సరుకుల రవాణా జాతీయకరణ

122–

*446–సర్వశ్రీ ఎం· నరసింహారెడ్డి, జె· జనార్ధనరెడ్డి, జి· చిన్నారెడ్డి, ఎస్· చంద్రశేఖర్:– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సరుకుల రవాణాను జాతీయంచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, రాష్ట్ర ఖజానాకు ఎంత ఆదాయం లభిస్తుందని ఆశిస్తున్నారు?

రవాణా శాఖామంత్రి (శ్రీ జి·వి· సుధాకరరావు):–

(అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ యం· నరసింహారెడ్డి:– అధ్యక్షా, ప్రయాణీకుల సౌకర్యం కోసం బస్సులను నేషనలైజ్‌చేసిన విధంగానే, సరకుల రవాణాకు కూడా జాతీయం చేసినట్లయితే ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తుంది· బస్సులు నడిచే రూట్లలోనే లారీలు కూడా నడుస్తాయి కనుక దానిని దృష్టిలో ఉంచుకొని, మంత్రివర్యులు ఈ ఘనతను సాధిస్తే, ప్రభుత్వానికి చాలా ఆదాయం వచ్చే అవకాశం ఉందని తమకు సూచనప్రాయంగా చెప్పడం జరిగింది· ఆ విషయంలో ఏదైనా ఆలోచన చేస్తారా? పరిశీలన చేస్తారా? సరుకుల రవాణాలో నేడు ఎన్నో కష్టనష్టాలు ఎదురవుతున్నాయి ప్రయాణీకుల సౌకర్యం కోసం ప్యాసింజర్ సర్వీసులను నేషనలైజ్ చేసిన విధంగానే, సరుకుల రవాణా విషయంలో కూడా నేషనలైజ్ చేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ జి·వి· సుధాకరరావు:– అధ్యక్షా, బస్సు రూట్లను నేషనలైజ్ చేయాలంటేనే ఎన్నో రకాల యిబ్బందులు ఉన్నాయి· నేషనలైజేషన్ ఆఫ్ బస్ రూట్స్ పూర్తి చేయాలంటేనే

ఎన్నో యిబ్బందులు కలుగుతూ ఉన్నాయి. ఈ సందర్భంలో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్‌ను కూడా వేసడితే నెత్తిమీద జుట్టు ఉంటుందో, పూడుతుందో నాకు తెలియడం లేదు.

Mr. Speaker:- Yesterday, I have asked the Minister for Education to make a statement regarding seating arrangements made caste wise at the S.S.C. Examination Centres of Wanaparthy.

Now I request the Minister for Education to make a statement.

the Two postponed questions are postponed again. Short Notice Question is also postponed.

## విద్యాశాఖ మంత్రి ప్రకటన – వనపర్తిలో ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాలలో సీట్ల ఏర్పాటు గురించి

Smt. P. Samanthakamani (Minister for Education):-

1. The daily news paper "Andhra Jyothi" in its issue dated 22-3-1990 has published a news item that seating arrangements have been made caste wise at the S.S.C. Examination Centres of Wanaparthy. This issue has been raised in the Legislative Assembly on 28-3-1990.

2. the District Educational Officer, Mahabubnagar has reported that on the instruction of the Commissioner for Government Examinations and the District Collector, he has conducted an enquiry into the news item. He has furnished the following remarks, in his enquiry report:-

(1) There are eight centres at Wanaparthy, 3 for regular candidates and 5 for private candidates.

(2) Regular candidates have been allotted seats exactly according to the Nominal Rolls to the extent of capacity in each room. The series were not broken caste wise.

(3) There was no furniture at any of the centres. All candidates were sitting on the floor. As such, there was no

question of descrimination to the candidates belonging to any caste.

(4) The Nominal Rolls were prepared keeping in view the administrative convenience of claiming reimbursement of examination fee in respect of exempted candidates. All candidates who paid examination fee were entered first and those who claimed exemption for payment of fee and produced income certificates were entered next and a separate list for the canidates who have paid the fee with fine. The lists of paid candidates include SCs, STs and BCs whose income is more than the stipulations.

(5) The District Educational Officer has further stated that S.Cs/S.Ts or B.Cs have not been discriminated upon and that keeping them separately in manuscript nominal rolls is not intentional.

(6) Sri M. Krishna Rao, Asst. Commissioner, Office of the Commissioner for Government Examinations has conducted enquiry and submitted his report. He has stated in his report that the seating arrangements were made strictly in accordance with the nominal rolls. The Headmasters have prepared the Nominal Rolls in such a way that it starts with the examination fee paid candidates and continued the list of fee exempted candiates. He has also stated that the entire episode happened due to the procudure the Headmasters followed in the preparation of Nominal Rolls. After persuing the material supplied by the District Education Officer and also oral enquiries made, it is clear that there is no discremination or break in the Roll Numbers, while making seating arrangements.

(7) The Commissioner for Government Examinations has been requested to issue instructions to all the Headmasters to prepare Nominal Rolls of the students alphabetically, for not giving any scope for such complaints in future.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- వారి స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ లేదు. Please bear with me for a minute. There are two notices from the Minister for Roads and Buildings and Medical and Health for making two statements.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ ఉగాది నుంచే తెలుగులో ఉంటాయని చెప్పి ఒకటి తెలుగులో, ఒకటి ఇంగ్లీషులో ఇచ్చారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- విషయం ఏమిటంటే 24 గంటలలోపల స్టేట్ మెంట్ ఇస్తున్నాము. ట్రాన్స్‌లేట్ చేయడానికి రాత్రిపగలూ పనిచేసినా ఒక్కోసారి కుదరడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తెలుగులో చదువుతాము అంటారు కానీ ఒక్కటీ తెలుగుతో రాదు. ఇప్పుడు మూడు స్టేట్‌మెంట్లు ఉంటే దానిలో ఒకటి తెలుగు రెండు ఇంగ్లీషులో ఉన్నాయి. ప్రతి ఉగాది నాడూ తెలుగులో వస్తాయి అంటారు కానీ రావు. తెలుగుకు తెగులు పట్టిస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- తెలుగులోనే తయారు చేయాలని కోరిక. ప్రాజెక్టు దెబ్బతిన్న 24 గంటలలోపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాత్రి ఒంటి గంటవరకూ కూర్చొని తయారుచేసి ఇచ్చారు. దయచేసి దానిని అభినందించండి.

## వంశధార నదిపై దెబ్బతిన్న పాత వంతెన గురించిన వివరణ

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- 27-3-1990 తేదీన వంశధారనదిపై శ్రీకాకుళం నుండి సుమారు 15 కి.మీ. దూరంలో మడపం గ్రామం సమీపాన 5వ జాతీయ రహదారిపై పాతవంతెన 17వ స్పాన్‌కు సందు ఏర్పడి భారీవాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. నిన్నటిరోజు శ్రీకాకుళం కలెక్టరు నుండి ఈ సమాచారాన్ని తెలుసుకొన్న మీదట, దెబ్బతిన్న స్పాన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టడానికై చర్యలు తీసుకోవలసిందిగా నిన్నటి రోజునే చీఫ్ ఇంజనీరు (జాతీయ రహదారులు)ను, ఇంజనీరు-ఇన్-చీఫ్ (రోడ్లు, భవనాలు)ను ఆదేశించడమయింది. స్వయంగా పర్యవేక్షణ జరిపి, మరమ్మత్తుల పనిని జరిపించడానికి వంతెన వద్దకు వెళ్లవలసిందిగా చీఫ్-ఇంజనీరు (జాతీయ రహదారులు)ను ఆదేశించడ మయింది. ఆయన 28-3-1990 తేదీన ఆ స్థలానికి వెళ్ళారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటు వంతెనను తనిఖీచేసి తేలిక వాహనాలు తిరగడానికై ఏర్పాటు చేశారు. కాగా భారీవాహనాలు ఆర్. అండ్ బి. రోడ్డుపై మరో మార్గం ద్వారా మళ్లించ డం జరిగింది. ఇలా మళ్లించడం ద్వారా ఈ వాహనాలు అదనంగా 35 కి.మీ. దూరం తిరగవలసి వస్తుంది. విశాఖపట్టణం నుండి స్టీల్ గర్డర్లను, ఇతర సామాగ్రిని వంతెన

వద్దకు హుటాహుటిన పంపి, భారీ వాహనాలు తిరగడానికి స్పాన్‌ను వెంటనే పునరుద్ధరించే పనిని చూడవలసిందిగా విశాఖపట్నం సూపరింటెండెంట్ ఇంజనీరును ఆదేశించడమయింది·

రూ· 509·83 లక్షల వ్యయంతో వంశధార నదిపై కొత్త వంతెనను ఇదివరకే మంజూరు చేసిన విషయాన్ని కూడా తెలియచేస్తున్నాను· ఈ వంతెనను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వంతెనల కార్పొరేషన్ లిమిటెడ్‌వారు నిర్మిస్తున్నారు· కొత్తవంతెన పని చురుకుగా సాగు తున్నది· మొత్తం పని 1991 డిసెంబరు నాటికి పూర్తికాగలదని ఆశించడమయింది·

రెండవ స్టేట్‌మెంట్ – సి·ఎం·గారి రిలీఫ్ ఫండ్ స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది· 1వ తేదీ నుంచీ ఇది అమలులోకి రావాలండీ· కాబట్టి రాత్రి ఒంటి గంట వరకూ కూర్చోని చేసాము· నేను ఇంగ్లీషులో స్టేట్‌మెంట్ చదివినా రాఘవరెడ్డిగారికి తెలుగులో మళ్ళీ చెబుతాను· టైంలేక ట్రాన్స్‌లేట్ చేయడం కుదరలేదు·

## (2) నిజాం ఆరోగ్య విజ్ఞాన సంస్థలో బలహీనవర్గాలు ఉచితంగా చికిత్స హొందేందుకు హొందుపరచిన సూత్రాలు

Sri Nallapa Reddy Srinivasul Reddy:- In order to provide free treatment to members of public belonging to weaker sections especially to green ration card holders at Nizam's Institute of Medical Sciences, certain guidelines have been laid down by the Government. To provide free treatment, requests are made by Members of Legislative Assembly and Members of Parliament, Ministers, other Departments and various Collectors which are forwarded to Health, Medical and Family Welfare Department for examination. After bonafides of the applicant requesting free treatment for himself or his dependant is verified from the green card possessed by him and after getting a bond executed in Rs. 5/- stamped paper to the effect that the beneficiary is the member of the family of the green ration card holder and also after obtaining a passport size photograph which are the conditions to be fulfilled, the cases are circulated individually to the Chief Minister through Secretary (Revenue) and Minister (M&H) for obtaining orders and also for sanction of financial assistance upto the maximum of Rs. 30,000/-. Then the patients are referred to Nizam's Institute of Medical Sciences, Appolo

or Gandhi Hospital as the case may be. After the treatment/surgery are performed by those hospitals, they send the bills for payment to the Revenue Department for payment from Chief Minister's Relief Fund.

As the procedure followed for sanction of financial assistance from Chief Minister's Relief Fund is found quite cumbersome and not necessary. Government have decided after careful examination, that guidelines and procedure laid down earlier, require simplification as follows;-

The financial assistance shall be provided for the following types of medical treatment only:

1. Heart Surgery
2. Kidney Surgery
3. Brain Surgery
4. Cancer Radio Therapy

The patients belonging to poorer sections of the Society and possessing green ration card alone are made eligible for financial assistance for the type of medical treatment stated above.

The eligible patients can directly apply to Nizam's Institute of Medical Sciences with a xerox copy of green ration card, copy of passport size photograph, and a bond executed on a Rs. 5/- stamped paper (non-judicial) to the effect that the patient is a member of the family of green ration card holder along with the investgations made earlier and they need not approach M.L.A's., M.P's., Ministers etc., hereafter for recommending their cases. Hereafter no M.L.A's/M.P's, Ministers etc., need apply to Hon'ble Chief Minister to provide financial assistance from Chief Minister's Relief Fund. The Director, Nizam's Institute of Medical Sciences will prepare a register of such applications and assign them priority of treatment in accordance with the date of receipt

of their applications and the conditions of the patients. Accordingly he will either take up treatment in Nizam's Institute of Medical Science or refer such cases to other hospitals depending upon the type of facilities available and the nature of treatment required.

Financial assitance from the Government will be given direct to the concerned hospitals on reimbursement basis, for the actual expenditure incurred on consumbles/disposables if any, subject to a maximum of Rs. 30,000/- per beneficiary.

The scheme will come into force from 1-4-1990.

An amount of Rs. 50.00 lakhs will be provided under Non-plan during 1990-91 for the above purpose.

## సభా కార్యక్రమము

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు 304 నోటీసు తీసుకొందాము. ఇంకా జీ.రో. అవర్‌లో మేన్షన్ చేసేది ఏమయినా ఉన్నదా?

శ్రీ జీ. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- ఇంకా కొన్ని ప్రయివేట్ హాస్పటల్స్ మెడ్విన్, సి.డి.ఆర్. అపోలో ఇలా కొన్ని ఉండగా....

మిష్టర్ స్పీకర్:- స్టేట్‌మెంట్ అయిన తరువాత క్వశ్చన్ ఎందుకు.

శ్రీ కె. విద్యాధరరావు:- జీరో అవర్ గురించి శివరామకృష్ణ మాచెర్ల ఎం.ఎల్.ఎ. గారు మెన్షన్ చేస్తారు. కానీ స్టేట్‌మెంట్ మీద చర్చించకూడదు అన్నారు. రూల్స్ మాకు తెలుసు. నేను కాదనడం లేదు. కానీ మంత్రిగారు ఎందుకు ప్రయివేట్ హాస్పిటల్స్ ఇందులో ఎంటర్ చేశారు? You have to come to rescue.

Mr. Speaker:- We have got to go by rules.

Sri K. Vidyadhara Rao:- When there are Government Hospitals, why this Appollo.....

Mr. Speaker:- Yes. Please resume your seat. Nothing will go on record.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్, సార్, గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌కు....

మిష్టర్ స్పీకర్:- నో, ప్లీజ్. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని మీద చర్చ జరగదు. జనార్ధనరెడ్డిగారు దయచేసి కూర్చోండి. ఇంక ఏమీ అడగవద్దు. మీరు ఇంకో రూపకంగా ప్రశ్నలు ఇస్తే నేను అడ్మిట్ చేస్తాను. శివరామకృష్ణగారు మాట్లాడండి.

శ్రీ ఎన్. శివరామకృష్ణప్రసాద్ (మాచెర్ల):- అధ్యక్షా, మాచెర్ల నియోజక వర్గంలో శాంతిభద్రతలు కరువయ్యాయి. మాచర్లలో కొండపాటి వాస్తవ్యుడు అయిన సానికొండను పట్టపగలే హత్య చేయగా ఇంతవరకు దోషులను పట్టుకోలేదు. కారంపూడి మండలంలో చిన్నగార్లపాడుకు చెందిన పిచ్చయ్యను హత్యచేసి శవాన్ని నాగార్జునసాగర్‌లో కలిపితే ఇంతవరకు దోషులను పట్టుకోలేదు. మాచెర్ల మండలం కమ్మరంపాడు గ్రామంలో కారమెంట్ మోడయ్యను, అతని కుటుంబ సభ్యులను హతమార్చడానికి......

మిస్టర్ స్పీకర్:- చదవకండి, చెప్పండి. ఏదో మెన్షన్ చేయాలి. మెన్షన్ అంటే ఏదో రెండు వాక్యాలు, మూడు వాక్యాలలో చెప్పాలి.

శ్రీ ఎన్. శివరామకృష్ణప్రసాద్:- మాచెర్లలో జరిగిన హత్యలకు సంబంధించిన దోషులను ఇంతవరకు పట్టుకోలేదు. మాచెర్ల పోలీసులు వన్‌స్టెడ్ పని చేస్తున్నారు. వెల్దుర్తి మండలంలో రాడికల్స్, నక్సలైట్స్ పరిపాలన సాగుతున్నది. వేములానాయక్ అక్కడి చిగురుపాడు అడవులలో నివశిస్తున్నాడు. చిగురుపాడులో మ్యారేజ్ చేసుకొన్నాడు. అతను ప్రతి పల్లెటూరిలో రైతులవారీ ఎకరానికి రు. 100 లు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్:- ఏ తారీఖునాడు తేదీ చెప్పండి.

శ్రీ ఎన్. శివరామకృష్ణ ప్రసాద్:- నిన్నటిరోజున పేపర్‌లో వచ్చింది. 27వ తారీఖు రాత్రి వేములానాయక్‌ప్పైన బాంబులు వేశారు.

Sri D.K. Samarasimha Reddy:- Let the Hon'ble Member give a specific notice on the subject, then it could be considered.

మిష్టర్ స్పీకర్:- నోటీస్ ఇస్తే చూస్తారు. నాగేశ్వరరావుగారు మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 4వ తారీఖు నుంచి హంగర్ స్ట్రైయిక్ చేస్తున్నారు. గతంలో మన దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అగ్రికల్చర్ ఎక్స్‌ఫర్ట్స్ కమిటీ వేశారు. 'కూడా' తో సంబంధం లేకుండా అగ్రో ఇండస్ట్రీలో కూడా వారిని రిక్రూట్ చేయడానికి అవకాశం వున్నది. దయచేసి మంత్రిగారు ఆలోచన చేసి వాళ్లకు రెమిడీ చూపెట్టకపోతే ఆందోళన జరిగి కాలేజ్ స్టాఫ్ అంతా సమ్మెలో పాల్గొని పరీక్షలు జరగని పరిస్థితివున్నది.

మిష్టర్ స్పీకర్:- రేపు రూల్ 74 వున్నది నాగేశ్వరరావుగారు.

శ్రీ పి. నాగేశ్వరరావుగారు:- మంత్రిగారు వుంటే సమాధానం చెబితే స్ట్రైయిక్ చేయకుండా వుంటారు.

Sri CH. Vidyasagar Rao:- The Minister for Agriculture is not attentive.

Mr. Speaker:- If the Hon'ble Minister is also not attentive it is not good. He is disturbed by some members. I request the Hon'ble Members not to talk or disturb the Ministers atleast till 11.00 a.m. Under Rule 74 notice could come.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఈ లోగా వాళ్ళు స్ట్రైక్ నోటీస్ ఇస్తే ఇబ్బంది గదా· మినిష్టర్‌గారు దానికి పరిష్కార మార్గం చెబితే మంచిది· ఎక్స్‌పర్ట్ కమిటీ ద్వారా అయిదు విధాలుగా రిక్రూట్‌మెంట్ వుండవచ్చని, 'కాదా'నే గాకుండా, అగ్రో ఇండస్ట్రీస్‌లో కూడా ఏదయినా అవకాశంవుంటే ఎప్లాయి వేయవచ్చని మంత్రిగారు చెబితే బాగుంటుంది· Steps will have to be taken so that agitation does not start. So many times this subject has been postponed.

--(No reply)--

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:- సార్, సార్ ······

Mr. Speaker:- If the business is allowed to be transacted on time, we can take up all the important things. Please co-operate.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- గతంలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను ఎంపిక చేసినప్పుడు ప్రభుత్వంవారు జి·ఓ·నం· 603 ప్రకారం తెలుగు మీడియం చదివినవారికి కలపవలసిన మార్కులు కలపకుండా వుండడంవల్ల అందులోవున్న విక్టిమ్స్ కోర్టుకు వెళ్లితే కోర్టు ఆర్డర్ కూడా ఇచ్చింది· ఆ ఆర్డర్‌ను ప్రభుత్వం ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయకుండా వున్నది· దానికి కూడా రేపు తుదిగడువు దాటిపోయే పరిస్థితి వచ్చింది· ఆ 5 మార్కులు కలిపి మిగతా వాళ్లను సెలక్ట్ చేయమని కోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను ప్రభుత్వం అమలు జరుపుతుందా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినదానిని పరిశీలన చేస్తాము·

శ్రీ బి· బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో కరెంట్ కోత ఎన్ని గంటలు వున్నదనేది మంత్రిగారు సెలవివ్వాలి·

మిష్టర్ స్పీకర్:- ఎన్నిసార్లు అడుగుతారు· Almost everyday it is mentioned.

శ్రీ బి· బాల్‌రెడ్డి:- అది కాదు అధ్యక్షా, ఇప్పుడు పాత పట్టణంలో 4, 5 గంటలు కరెంట్ పోతున్నది· ఇది ఏ రోజువరకు దిగజారిపోయింది అంటే మొన్న ప్రమోదూత నామ సంవత్సరం ఉగాది రోజు కూడా మాకు కరెంటు కోత తప్పలేదు· ప్రజలు ఇంటిదగ్గరకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు· బూతులు తిడుతున్నారు· ఎప్పుడు కరెంటు పోతుంది? ఎప్పుడు నీళ్ళు వస్తాయి? కరెంటు కోత వల్ల పాత పట్టణంలో నీరు కూడా దొరకడం లేదు· దాని మీద ఏమయినా నియమ నిబంధనలు వుంటే మంత్రిగారు చెప్పాలి·

శ్రీ కె. రోశయ్య:- ఇదిగో ఈ పరిస్థితి వున్నదని ప్రతిరోజు వారికి చెప్పడం మినహా తెల్లవారేసరికి మార్పు చేయగలిగిన పరిస్థితి లేదు. తప్పనిసరిగా ఛైర్మన్‌కు, అధికారులకు ప్రత్యేకంగా ఆ ఏరియాలోవున్న సమస్యను చూడమని చెబుతాను.

మిష్టర్ స్పీకర్:- నా ఇంటిలో కూడా రోజుకు ఆరుసార్లు కరెంటు పోతున్నది. అది కూడా చూడండి.

(అంతరాయం)

శ్రీ సి. నర్సిరెడ్డి:- రాష్ట్రంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ పని చేయడం లేదు. తూకాలలో కానీ, రేట్లలో కానీ రైతులు చాలా నష్టపోతున్నారు. మార్కెట్ కమిటీలు లేనందువల్ల అక్కడవుండే స్టాఫ్ విచ్చలవిడిగా వాళ్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. అక్కడ ఎక్కువగా చిన్న స్టాఫ్ పైన ఆధారపడి మార్కెట్ కమిటీలు నడుస్తున్నందు వల్ల రైతులను అక్కడవుండే కమీషన్ ఏజెంట్లు అనేక విధాలుగా లూటీ చేస్తున్నారు. వారిని ఆదుకోడానికి మార్కెట్ కమిటీలు వేయవలసిన అవసరం వున్నది. అది ప్రభుత్వం గమనించి ఎప్పుడు వేస్తారో చెబుతారా?

మిష్టర్ స్పీకర్:- మంత్రిగారు సభలో లేనప్పుడు ఎందుకు చెబుతారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నోటు చేసుకుని రేపు చెప్పండి.

Mr. Speaker:- One Member from each party. I will give you chance. Please wait for your turn.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాలు సంబంధిత మినిస్టరుగారికి తెలియజేస్తాను. తప్పకుండా ఏమి చేశారో, వారికి తెలుపుమని కూడా చెబుతాను.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, మామూలుగా శాసన సభ్యులు స్థానిక సంస్థలలో ఎక్స్ అఫీషియో మెంబర్లుగా వున్నారు. కొన్ని స్థానిక సంస్థలు, అసెంబ్లీ జరిగేప్పుడు, వారి సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. గౌరవనీయ మంత్రిగారు అటువంటి దాని మీద విధాన ప్రకటన యిస్తారా? ఇంతవరకు ఆనవాయితీగా వుంది అది. కాని యిప్పుడు కొన్ని స్థానికసంస్థలు అమలు పరచడం లేదు. ఎక్కువగా మునిసిపాలిటీలవారు, అసెంబ్లీ సమావేశాలు జరిగేప్పుడు పెట్టుకుంటున్నారు. అటువంటివి జరపకుండా ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, there are already instructions in this regard given by the Government and we will see that they are implemented in its letter and spirit.

(Interruptions by Shri K. Yerran Naidu)

Mr. Speaker:- Mr. Yerran Naidu, your quota is over please. You have mentioned sometime else. Principles are involved in it.

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నేను ఒక ప్రమాదకరమైనటు వంటి విషయం చెబుతున్నాను· పటాన్‌చెరు దగ్గర శివదాసు అనే కార్మికుడిని నిన్న అంటే 28·3·1990 నాడు సాయంత్రం గం· 4·25లకు పోలీసువారు, ఒక యం·ఎల్·ఏ·కు సంబంధించిన గూండాలు నర్సపూర్ క్రాస్‌రోడ్స్ దగ్గర కిడ్నాప్ చేశారు· విపరీతంగా కొట్టారు· పోలీసువారు ఎత్తుకుపోయారు· ఇప్పటికి అతను చచ్చిపోయినాడో, బ్రతికి వున్నాడో తెలియదు· చిట్కాల అనే గ్రామానికి సంబంధించిన లక్ష్మయ్య అనే ఒక గుడిశెల గూండా, ఆయన అనుచరులు, యం·ఎల్·ఏ·కు సంబంధించిన అనుచరులు, వీరందరు కలిసి వచ్చి, శివదాసు అనే కార్మికుడిని 28·3·1990 నాడు గం· 4-25 కిడ్నాప్ చేసి విపరీతంగా కొట్టి టార్చర్ చేసి పోలీసులకు అప్పగించారు· దానిలో చక్రధర్ అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హ్యాండు కూడ వుంది·

మిస్టర్ స్పీకర్:- మెన్షన్ చేయడమంటే స్పీచ్ కాదు·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- ఇప్పటివరకు ఆయన చనిపోయాడో బ్రతికివున్నాడో హోం మినిస్టరుగారు సమాధానం చెప్పాలి·

Mr. Speaker:- Anything to say Mr. Samarasimha Reddy?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have no information.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇవ్వండి· దానికి చెబుతారు·

శ్రీ ఎన్· వి· కృష్ణయ్య:- వెనువెంటనే చర్య తీసుకోకపోతే అతనిని చంపివేసే ప్రమాదం వుంది·

Mr. Speaker:- One thing, I want to remind all the Hon'ble Members...

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పటాన్‌చెరు ఏరియాలో పనిచేస్తూ వుండే కార్మికులను అయిదుగురిని హత్య చేశారు· 50 మందిని గాయపర్చారు· ఇంతవరకు పోలీసువారు ఆ హత్య చేసిన వారిని ఎందుకు అరెస్టు చేయలేదు· ఎన్ని రోజులు అయింది? ఒక నెల అవుతున్నది· హత్య చేసినవారిని యింతవరకు అరెస్టు చేయలేదు· 50 మందిని గాయపర్చారు· అర్ధరాత్రి వచ్చి వారిని పొడిచి నరికి వేశారు· భర్తలు చనిపోయినవారు విధవలు అయినారు· వారి పిల్లలు రోడ్లమీద పడ్డారు· వారి కుటుంబాల సంగతి ఏమిటి? వారిని ఎందుకు అరెస్టు చేయలేదు?

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా···

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారు, మీరు చెప్పింది నోటు చేసుకున్నారు· మీరు నోటీసు యివ్వండి· సమాధానం చెబుతారు·

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్.

Mr. Speaker:- Please hear me. Any Point of Order will arise when rules are deviated. Zero Hour is an 'Admitted deviation from the Rules' - therefore no Point of Order can arise.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, యం.ఎల్.ఏ.స్. వారికి ప్రొటక్షను ఇస్తున్నారు. వారు యం.ఎల్.ఎ. క్వార్టర్సులో వున్నారు. వారిని ఎందుకు అరెస్టు చేయలేదు?

Sri D.K. Samarasimha Reddy:- Sir, this matter pertains to your own Constituency. With your rich experience on the criminal side, you know very well as to how the arrests are made and what action the Executive Machinery or the coersive authorities take - and the law will have to take its own course and no effort are being spared to arrest the accused. We have been making our own efforts Sir, but one thing, I definitely expect that the Hon'ble Members know that the accused have been at large. They required to be arrested. We have been taking all the necessary steps. There have been some difficulties in it. We are not able to trace them and what all we have to do, we have been doing. Sir, let them bear with us; and on this subject Sir, I think, I have already answered on the Floor of this House in detail and that there was nothing more to add to this now.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారు, చర్చ కాదు, మీరు చెప్పింది నోటు చేసుకున్నారు, యిన్ఫర్మేషను తెప్పించి యిస్తారు, మీరు నోటీసు ఇవ్వండి.

Mr. Speaker:- Now, the Zero Hour is over.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. రూలు 67 క్రింద ఒక ఎడ్జర్న్మెంటు మోషను ఇచ్చాను. ప్రభుత్వమువారు ఆరు గంటలు, ఉదయం పూట, పగటి పూట విద్యుచ్ఛక్తిని యిస్తామన్నారు. ఆరు గంటలు కాదు గదా, రెండు గంటలు కూడా రావడం లేదు. ఇచ్చిన రెండు గంటల్లో యింటరప్షన్ వుంటుంది, రైతులు యిబ్బంది పడుతున్నారు. రాయలసీమ రైతుల యిబ్బందులను మంత్రిగారు తీరుస్తారా అని అడుగుతున్నాను.

Mr. Speaker:- What is your Point of Order? I have not admitted your Adjournmnt Motion. There is elaborate reply

from the Government about the "Power" It is not a Point of Order please. It will not go on record. It is not a Point of Order Mr. Mysoora Reddygaru...

(Interruptions)

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- అధ్యక్షా....

మిష్టర్ స్పీకర్:- శ్రీపాదరావుగారు, జీరో అవర్ అయిపోయింది.

శ్రీ డి. శ్రీపాదరావు:- నాకు అవకాశం యిచ్చారు. రెండు ముఖ్యమైనటువంటి పాయింట్సు మాట్లాడాలి.

Sir, it is not about Zero Hour. It is for a clarification in the Zero Hour. With your permission....

Mr. Speaker:- I am not giving you time (repeated thrice) The Zero Hour is over. Let us take 304. Please resume your seat.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, లేడీ మెంబరు నిలబడినారు. ఆమెకు అయినా అవకాశం ఇవ్వండి.

మిష్టర్ స్పీకర్:- నేను ఇవ్వను. Mr. Naidu, don't attribute. I have not permitted anybody. Please resume your seat. Even for ladies same rules are applicable. Please resume your seats. Don't deviate. మీరు దయచేసి కూర్చోండి.

డాక్టర్ ఎస్ వేణుగోపాలాచారి(నిర్మల్):- అధ్యక్షా, వారికి ఒక ఛాన్సు యివ్వండి.

Mr. Speaker:- No. Principles are involved. No discretion No mercy. I just want to remind you that when Mr. Narasimhulu raised two days back, I never allowed the matter, though his issues was very serirous. Please don't deviate. యింకొక సందర్భములో అడగండి. మీకు సమయం ఇస్తాను. శ్రీపాదరావుగారు, మిమ్ములను పిలిచాను, క్షమించండి, దయచేసి కూర్చోండి. మైసూరారెడ్డిగారు, మీ పాయింటు ఆఫ్ ఆర్డరులో మెరిట్ లేదు.

శ్రీ యం. కోదండరెడ్డి (ముషీరాబాదు):- అధ్యక్షా....

మిష్టర్ స్పీకర్:- జీరో అవరులో మీ పార్టీనుండి ఒకరు అడిగారు. నేను ఏమీ చేయలేను. క్షమించండి.

శ్రీ యం. కోదండరెడ్డి:- పాలకపక్షములో వున్నవారికి అవకాశం....

మిష్టర్ స్పీకర్:- అది మీ లీడరుకు చెప్పండి. మీ విప్‌కు చెప్పండి. దయచేసి కూర్చోండి. ప్రతి ఒక్క పార్టీకి ఒక్కొక్క ప్రశ్నకు జీరో అవర్‌లో అవకాశం యిచ్చాను. ఒప్పందం ప్రకారము, మీరు యిన్‌సిస్టు చేస్తే వారు లేస్తారు. మీ పార్టీ లీడరుకు, లెజిస్లేటివ్ మినిస్టరుకు చెప్పుకోండి. Please Co-operate. I am helpless and I am not answerable to you. Please resume your seat. Please Co-operate. There is heavy business to-day. Please Co-operate. Mr. Mysoora Reddy, I have already given my view. Please resume your seat. మీరు అక్కడ ఎందుకు అడగరు? ఛైర్‌ను అడిగే ధైర్యం వుంది. Please resume your seat. Please Co-operate. Let us go to 304. I am sorrry. వారు లేడీ అయినా ఇంకొక సందర్భములో లేచి అడిగితే యిస్తాను. జీరో అవర్‌లో సెకండ్ క్వశ్చన్ యివ్వను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్.

మిష్టర్ స్పీకర్:- నో పాయింటు ఆఫ్ ఆర్డర్. Even heavens fall, I am not going to deviate and no 'more than one Zero Hour mention". If you want strong language, I cannot help. Please here me. I am giving my Ruling about Zero Hour:- "Zero Hour is not in the Rules. The entire thing is against the Rules, which is omitted. So, any Point of Order, will not arise, which is not mentioned in the Rules. This is my Ruling, regarding the Point of Order during Zero Hour. దయచేసి కూర్చోండి. స్త్రీలు దయాళులు అంటారు. మీరు యిన్నిసార్లు అడిగినా కూర్చోవడం లేదు. మైసూరారెడ్డిగారు, దయచేసి కూర్చోండి. మీరు అన్నట్లు హౌస్ నడపాలంటే నేను ఏమీ చేయలేను. I repeatedly requested you. I requested that side also. If all of you are raising - I cannot help - you do whatever you like and I have not allowed you. Even your privilege motion which you have given, I have not admitted. This is not a new subject. Daily it is coming in the proceedings. Now let us take item I of notice 304. Please Co-operate and resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది.

Mr. Speaker:- I am not allowing you. What do you want me to do? What can I do?

(Interruptions)

Shall I jump from my seat and make him to sit? Whether it is correct or not, it will not go on record. Nothing will go on proceedings unless you maintain order (in the House). Nothing will go on record unless the Members maintain the order.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మా బాధ ఎవరికి చెప్పుకోవాలి?

Mr. Speaker:- Mr. Mysoora Reddy, I request you to resume your seat.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా, సభానాయకులు నవ్వుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, దానికి క్షమాపణ అయినా ఇవ్వండి.

Mr. Speaker:- Nothing will go on record.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- Sir, may I make a submission Sir? ఈ ప్రోబ్లమ్స్ అన్నీ ఉంటాయి కనుక నేను మొదటినుంచీ సభతో, గౌరవ సభ్యులతో మనవిచేసాను. మనకు జీరో అవర్ తీసివేసి 304 అని పెట్టాము. అధ్యక్షా, నా మనవి ఒక్కటే. ఈ పరిస్థితిలో రూల్సుకు విరుద్ధంగా చేయమనడంవల్ల మీకు ఇబ్బందికరంగా ఉంది.

Mr. Speaker:- Hon'ble Minister for Legislature, there is no Zero Hour. We tried to remove it. There is an agreement that each Party wants one question in Zero Hour. But your Party members have got a grievance that "they are in large number and only one Question" You solve it in the B.A.C. I am helpless. If I allow one party, again it will give chance (to others).

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అందుకే అది వద్దు వద్దు అని మనవిచేసాను.

Mr. Speaker:- Now, let us go to 304.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మనకు 304లు రెండు ఉన్నాయి. కావాలని అంటే ఆ రెండూ కాకపోతే ఇంకొక రెండు యాడ్ చేయండి.

(ఇంటర్రప్షన్సు)

Mr. Speaker:- Mr. Hon'ble Minister for Legislature, you can argue this in the Business Advisory Committee Meeting.

Sri D.K. Samarasimha Reddy:- Sir, now we will proceed with the business.

Mr. Speaker:- In the Zero Hour, if you raise and mention something, it will come under "Zero Hour mention"

(Interruptions)

Mr. Speaker:- About other notices, I will pass order and send it.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మా సమస్యలు ఎట్లాగ తీరాలో చెప్పండి.

Mr. Speaker:- The Chair is helpless if the respective Leaders will not control their members. Unless the Floor Leaders and Hon'ble Chief Whip or respective Hon'ble Ministers if they cannot control their respective Members and if they stand and go on speaking, in spite of the Chair's telling them (not to do so), it applies to 'Indiscipline'. I cannot conduct the House. Mr. Mysoorareddy, once again I request you to resume your seat. There is no point of order. I have already announced my Order. It cannot be mentioned in the Zero Hour. You do it through appropriate notice. I will do....

(Interruptions)

డాక్టర్ ఎమ్.వి.మైసూరారెడ్డి:- అధ్యక్షా, నేను నోటీసు ఇచ్చాను. రూల్ 67 ప్రకారంగా నేను అడుగుతున్నాను.

(Interruptions)

Mr. Speaker:- You are with-holding the House. You are interrupting the business of the House. I request the Hon'ble Legislature Minister to come to my rescue. I am very helpless. Please come to my rescue. Unless the House is in order, I cannot conduct the business.

Sri D.K. Samarasimha Reddy:- Sir, we will go ahead with the Business.

Mr. Speaker:- I will read out some additional names. Any one of you please. Mr. Raghava Reddy, Mr. Chandrababu Naidu, Mr. G. Balakrishna Reddy, Shri A. Madhava Reddy......to raise the matter regarding Police firing at Nagari in Chittoor District on 12.3.1990. I request the M.L.A.s, not to interrupt

the Minister when he is on his subject. About this, how many times I must go on record?

Sri D.K. Samarasimha Reddy:- May I make the Statement Sir?

(Interruptions)

Sir, if the Hon'ble Members do not have been a little patience to wait and see what I say.....

(Loud Noices)

What is this? I am seeking permission of the Chair.

Mr. Speaker:- Please bear with me for one minute. If you agree, because I will tell you, this is mentioned earlier also and same information is passed on to you. Let the Minister make a statement - then, I will allow clarifications to save time.

Sri P. Nageswara Rao:- Sir, our application was there.

మిష్టర్ స్పీకర్:- ట్యిం సేవ్ చేయండి· నాగేశ్వరరావుగారు మీరు కొంచెము వినండి మాతో కో ఆపరేట్ చేయండి· ఇదివరకు ఇది మెన్షను చేసారు· చాలామంది నోటీసులు ఇచ్చారు కనుక నేను సెకండు ట్యిం ఎలౌ చేసాను·

శ్రీ డి·కె·సమరసింహారెడ్డి:-అధ్యక్షా,వారు మాట్లాడేముందు గౌరవసభ్యులందరితో నాది ఒక మనవి· ఈ ఇస్యూమీద ఇంతకుముందే సభలో నేను చాలా డిటెయిల్డుగా చెప్పడం జరిగింది· గౌరవసభ్యులు చాలావిషయాలు అడగడం జరిగింది· అయినా still even now as Hon'ble Speaker has allowed this 304, I am prepared to answer it Sir - and I am not standing in the way. కాని నా మనవి ఏమిటంటే - అక్కడ ఒక దురదృష్టకరమైన విషయం అయితే జరిగింది·"We are given a healing touch to the entire incidence. ఉండ్ మానిపోతున్నది· My earnest appeal to the Hon'ble Member in this is - let us not thinker with the wound. Our endeavour must be to see that peace is maintained. Sir, that is my appeal. Let us not make any provocative statement here. That is my appeal Sir and let us maintain that....

(Interruptions)

Mr. Speaker:- Yes, one of you. Please Co-operate. This is not the way. Once again I remind Hon'ble Members. Even news papers are writing about us. There is Press Gallery. There is Visitors Gallery and there are people outside. Let us do total business today according to the Agenda.

Sri D.K. Samarasimha Reddy:- Sir, our full Co-operation would be there.

Mr. Speaker:- Your Co-operation along with your party members' please.

Sri D.K. Samarasimha Reddy:- Sir, "Our" means all of us including.

Mr. Speaker:- Then, "Our's" means, I also involve.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I said, "Ours". That means as the Legislative Affairs Minister, I include all of you.

Mr. Speaker:- One thing I want to mention here Mr. Samarasimhareddy, that - in this House, I did not find one Hon'ble Member, who has got some sympathy on the Chair and the Speaker.

Sri D.K. Samarasimha Reddy:- Everybody has got sympathy for you, Sir.

Mr. Speaker:- Earlier, there were members, about half a dozen in this House, who had all kinds of help and sympathy to the Speaker. I want to create such people in the House.

### రూల్ - 304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు:
### (1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల వల్ల ముగ్గురు హరిజనులు చనిపోయారు. 13 మంది హరిజన స్త్రీ, పురుషులు గాయపడ్డారు. ఇది చాలా విచారకరమైన విషయం. డైరక్టుగా ప్రభుత్వాన్ని నిందించవలసిన అవసరాలు లేవు. మభ్యపెట్టవలసిన అవసరం లేదు. అయితే జరిగినటువంటి వ్యవహారం ఏమిటంటే - అమాయకులైన హరిజనులు చనిపోవడం విచారించదగిన విషయం. దీనికి దోషులు ఎవరంటే పోలీసులు. నగరి గ్రామంలో వచ్చినటువంటి వ్యవహారంలో ఇద్దరినీ పోలీసులు సమానంగా చూడలేదనేది మాకున్నటువంటి గ్రీవెన్సు. ఒక పక్షాన్ని వెనుక వేసుకొని మరొక పక్షాన్ని తుంచివేయడానికి తుపాకులు ఎక్కుపెట్టి పిట్టలను కాల్చి చంపినట్లుగా చంపారు అనేది మా అభియోగం. మా విచారణలో కూడా అదే తేలింది. ఇది ఎంత దారుణమైనదో మీకు తెలియనిది కాదు. మనిషి చచ్చిపోయిన తరువాత ఆ మూల్యం ఎవరూ చెల్లించలేనిది. విచక్షణా రహితంగా ఉండాల్సిన పోలీసులు - గోపాల్, సబ్ ఇన్స్పెక్టర్, మొగిలప్ప, సర్కిల్ ఇన్స్పెక్టర్ దోషులని మా ఎంక్వయిరీలో తెలిసింది. వారిని డిస్మిస్ చేసి, వారిమీద కేసులు నడిపించి, వారికి కఠిన శిక్ష ఇప్పించాలి. ముగ్గురు హరిజనులు చావడం అంత తేలిగ్గా తీసివేయడానికి వీలులేదు. మంత్రి చెప్పినట్లుగా

మొట్టమొదటి ఇన్‌ఫర్‌మేషన్ మీద సభలో చర్చ వచ్చింది. వారు చెప్పింది పోలీసులు ఆత్మ రక్షణకోసం కాల్పులు జరిపారని చెప్పారు – ఎప్పుడు జరపాలి సమరసింహారెడ్డిగారికి బాగా తెలుసు. పోలీసులు ఎవరికైనా గాయాలు అయ్యాయా అని ఎంక్వయిరీ చేస్తే – దానికి సమీపంలో ఒక ఆస్పత్రి ఉంది – ఆ ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు మూడు మంది ఉన్నారు ఆ మూడు మందిలో ఒక్కరికి ఒక దెబ్బలేదు. అక్కడ మెడికల్ ఆఫీసరును అడిగాను – ఆయన రిజిస్టరు తీసి చదివినాడు. దెబ్బ తగిలిన ఒక్క పోలీసు కూడా లేడు. ఎస్.ఐ.ని ఒక గంట ఉండమంటే ఉండలేదు. పోలీసులు చంపాలనుకున్నారు – చంపేసారు. ఒక వర్గాన్ని వెనకేసుకు వచ్చారు. చెంగారెడ్డిగారిపైన ఒక మాట అంటున్నారు. వారు నాకు చాలా కాలంగా పరిచయం. వారు పి.ఏ.సి. ఛైర్మన్‌గా ఉన్నారు. వారు మంత్రివర్గంలో ఉంటే వారిని తిట్టడం మా పద్ధతి కాదు. నగరి వారి నియోజకవర్గం. ఇక్కడ 26వ తేదీ విచారణ పెట్టారు. సబ్ డివిజనల్ ఆఫీసర్ 26న విచారణ పెట్టారు. 16న అక్కడికి వెళ్లారు. వెళ్లి పోలీసు స్టేషనులో కూర్చున్నారు. వారికి ఈ హత్యలతో, ఈ కాల్పులతో సంబంధం ఉన్నదని నేను అనుకోవడం లేదు. వారు పోలీసు స్టేషనులో కూర్చుని హరిజనులను రాజీ పడండని అనడం ఎంతవరకు సబబు? ఒక మానవుడు అనవసరంగా చచ్చిపోయాడు కాల్పులు జరిగి అని మా రెండు పార్టీలు స్పందించాయి. మా రెండు పార్టీల వాళ్లము అక్కడికి వెళ్లాము, సి.పి.ఎమ్. నుంచి రాజగోపాల్‌గారు వచ్చారు. ఎక్స్‌గ్రేషియా విషయంలో మా మంత్రిగారు కొంచెం తటపటాయించారు. అనాళ ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం విషయంలో చాలా తటపటాయింపు చేశారు. దాని ప్రక్కన ఉన్న మదనపల్లిలో పోలీసులు తప్పు చేశారని, అక్కడ విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సి.ఐ.ని. సస్పెండ్ చేశారు. కాలు డ్యామేజి అయి పోయిందని 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి – ఇక్కడ 5 వేల రూపాయలు ఇస్తా మన్నారు. ఈ రకంగా విచక్షణ చూపించడం ఏమిటి? నగరికి మదనపల్లి ఎంతో దూరం లేదు. బడుగువర్గాల ప్రజలను విచక్షణగా చూస్తే ఏమనుకొంటారు హృదయం మీద చెయ్యి వేసుకుని పరిశీలన చేసుకోవాలి. చచ్చిపోయిన వారిలో నాగమ్మ అనే ఆమె ఉంది. ఆమెకు ఒక ఆడపిల్ల పన్నెండు, పదమూడు ఏళ్లది, ఇద్దరు మొగ పిల్లలు ఉన్నారు. నివసించ డానికి ఇల్లు లేదు, భర్త కుంటివాడు. పిల్లలు అనాథలైపోయారు. చచ్చిపోయిన మరొక ఆమె శకుంతలమ్మ మూడు మాసాల గర్భిణి. మర్మాంగంలోకి తుపాకి గోలీ పోయి చచ్చి పోయింది. చాలా దారుణంగా ఉంది. చచ్చిపోయిన మరొక అతను నటరాజ్‌కు స్థానిక తగాదాలతో సంబంధంలేదు, అమాయకుడు. 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అప్పుడు చెప్పాను ఇప్పుడూ చెపుతున్నాను. దెబ్బలు తగిలిన వారు ఉన్నారు – రూయా ఆస్పత్రికి వెళ్లి వారిని చూసాము. ఆ తూటాలు తీయడానికి వీలులేకుండా ఉంది, అవి ఉన్నా బ్రతుకుతారు అని డాక్టర్లు చెపుతున్నారు. ఇంతవరకు వాటిని తీయలేదు. వారికి సరైన బెడ్స్ కూడా లేవు. పోలీసు వారు చేసిన తప్పుకు గ్రామంలో ఎంతో ఆర్తనాదం చేస్తున్నారు. వారికి న్యాయం చేయకపోతే బడుగువర్గాలలో చెడ్డపేరు ఉంటుంది. దీనికి కారణమైన ఇద్దర్నీ సస్పెండ్‌చేసి, డిస్క్రిమినేషన్ లేకుండా ఎగ్స్‌గ్రేషియా ఇవ్వాలి. జుడిషియల్ ఎంక్వయిరీ కూడా జరపవలసిన అవసరం ఉంది.

డా. పి. సుబ్బయ్య (పలమనేరు):– అధ్యక్షా, ఈ నెల 15వ తేదీన నగరిలో జరిగిన దుర్ఘటనవల్ల గత 15 రోజులుగా అక్కడ నగరిలోగానే పరిసర ప్రాంతాలలో ఉన్న

గ్రామాలలో ముఖ్యంగా హరిజనుల్లో చాలా భయాందోళన పరిస్థితి నెలకొని ఉంది. నేను రెండుసార్లు అక్కడికి వెళ్ళడం జరిగింది. మొట్టమొదట 17వ తేదీ, 18వ తేదీ, తరువాత 24వ తేదీ, 25వ తేదీ వెళ్ళడం జరిగింది. ఆ హరిజనులను చూడటం, తిరుపతిలో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను కూడా పరామర్శించడం జరిగింది. కొన్ని విషయాలు తెలుసుకోవడం జరిగింది. మంత్రి ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే – అక్కడ జరిగిన సంఘటనకు ఇక్కడ ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు కొంచెం కూడా సంబంధంలేదు. 12వ తేదీ సాయంత్రం ఒక హోటల్లో ఇద్దరు హరిజనులకు హోటల్ యజమానితో ఘర్షణ జరిగి, 13వ తేదీ ఆ ఇద్దరు హరిజనులను గాయపర్చడం, వారి రిక్షాలను పాడుచేయడం జరిగింది. అప్పటికి రెండు రోజులుగా ఇటువంటి దారుణం నగరిలో జరుగుతున్నా పోలీసులు ఏమీ చర్యలు తీసుకోకపోవడం, ఈ విషయాన్ని సత్యవేడు శాసనసభ్యులు దాసుగారు తెలుసుకొని, హైదరాబాదు వచ్చి సంబంధిత మంత్రికి ఈ విషయం చెప్పి, ఆ పరిస్థితి చక్కదిద్దమని, అదుపు చేయమని చెప్పడం జరిగింది. కానీ అవి ఏమీ మంత్రికి వినిపించినట్లు లేదు. చర్య కూడా ఏమీ తీసుకోలేదు.

40 1,2 రోజులు తర్వాత రెండు వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్న తర్వాత గొడవ సద్దుమణిగిన తర్వాత ప్రశాంతత ఏర్పడిందనే ఉద్దేశ్యంతో ఉంటే నగరిలో హరిజనులు రిక్షాలు త్రొక్కడానికి అడుగు పెట్టకుండా చేసినారు. కాని 14వ తేదీ రాత్రి అక్కడ యిన్‌చార్జ్‌గా ఉన్న ఎస్.ఐ., యిన్‌చార్జ్‌గా ఉన్న సి.ఐ. మొగలప్ప, కృష్ణయ్య అనే హెడ్ కానిస్టేబుల్, చంద్ర అనే కానిస్టేబుల్ కలిపి హరిజనవాడకు పోయి "మీరు రిక్షాలు త్రొక్కుకొనండి మీకు యిబ్బంది లేదు, మేము ఉన్నాము" అని హామీ యివ్వడం జరిగింది. ఆ హామీ యివ్వడంతో 15వ తేదీ ఉదయం గం. 8–30 లకు అక్కడ రిక్షా వారందరూ అక్కడికి వెడితే ఏమి అవుతుందోననే భయంతో ఒకరిద్దరు మాత్రం రిక్షాలు తీసుకుని అక్కడకు పోతే పోలీసులు ఎదురుగానే అక్కడ వారు ఆ రిక్షాలను నాశనంచేసి వారిని కొట్టి తరమడం జరిగింది. ఈ విషయాన్ని వారు గ్రామస్థులకు విన్నవించుకొనగా గ్రామస్థులు 500, 600 మంది పోలీస్‌స్టేషన్‌కు పోయి మీరిచ్చిన హామీ ఏమి అయిందని పోతూ ఉంటే మార్గ మధ్యంలో అయిదారుగురు పోలీసులతో ఉన్న ఒక వేన్ ఏ మాత్రం హెచ్చరిక లేకుండా బైపాస్ రోడ్డులో వెళ్ళి ప్రత్యర్థివర్గానికి యీ విషయం చెప్పి వారిని సమాయత్తపరచి వారికి అండగా నిలిచి ఉంటే, యీ 500, 600 మంది వెళ్ళే దారిలో ఒక సర్కిల్‌లో కాంగ్రెసు ఆఫీసు మిద్దెపై నుంచి రాళ్ళు, సోడాబుడ్లు వీరిపై విసరడం జరిగింది. ఆ సమయంలో వీర దగ్గర ఎటువంటి ఆయుధాలు, కర్రలు ఏమీ లేవు. వీరు పోలీస్ స్టేషన్‌కు విన్నవించుకోవడానికి పోతూ ఉన్నారు. అక్కడ మిద్దెపై నుంచి రాళ్ళు, సోడాబుడ్లను తప్పించుకోడానికి వీరు తమ రక్షణ కొరకు ఆ ప్రక్కన సోడా అంగడిలోని 1,2 సోడాబుడ్లు తీసుకుని తిరిగి విసరడం జరిగింది. వీరు విసరిన సోడాబుడ్లు ఎవరికీ తగల్లేదు. 50 అడుగులలోనే అక్కడ ఎం.ఆర్.ఓ. ఉన్నారు. కనీసం మెజిస్ట్రియల్ ఆర్డరు లేకుండా కాల్పులు జరిపినారు. సాధారణంగా మొదట లాఠీచార్జ్ జరిపి తర్వాత గాలిలో రెండుసార్లు కాల్పులు+జరిపి తర్వాత కాల్పులు జరపాలి. ఇది చేయకుండా ఎం.ఆర్.ఓ. పర్మిషన్ తీసుకోకుండా చట్టవిరుద్ధంగా కాల్పులు జరపగా అక్కడ ముగ్గురు చనిపోవడం 13 మంది గాయపడడం జరిగింది. ఇన్ని సంఘటనలు జరిగి వారు చేసిన

తప్పుడు చర్యలను కప్పిపుచ్చుకోవడానికి అక్కడ చిందిన రక్తాన్ని గుడ్డలో వేసుకుని అక్కడనే ఉన్న రవి ఫోటో స్టూడియోలో ఫోటో తీయించి తీసుకుని 5 నిముషములు కూడా అక్కడ లేకుండా గుంటూరు హాస్పిటల్‌లో చేర్చి అక్కడ ట్రీట్‌మెంటు జరుగుతున్నట్లు తప్పుడు సమాచారం అందచేసినారు. హరిజనుల ఓట్లు మెజారిటీతోనే మీరు అధికారంలోకి వచ్చినారు. వారికి మీరు న్యాయం చేయకపోతే ఎట్లా? ఎటువంటి ఫార్మాలిటీ లేకుండా కాల్పులు జరిపిన వారిప్పై చర్యతీసుకుని సస్పెండు చేయాలి. అవసరం అయితే డిస్మిస్ కూడా చేసి వారిప్పైన చట్టపరంగా కేసులు నమోదుచేసి చర్యతీసుకోవాలి. అట్లాగే రజబలీగారు అన్నారు. మదనపల్లిలో ఒకరికి కాలు గాయపడిందని రూ. 10,000లు యివ్వాలి అని అగ్రవర్ణాల వారికి 20,000లు కాంపెన్‌సేషన్ యిచ్చి యిక్కడ హరిజనునికి రూ. 1000లు మాత్రం యివ్వడం న్యాయం కాదు. చనిపోయిన వారికి రూ. 1 లక్ష గాయపడినవారికి రూ. 20,000లు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. తిరుపతిలో ఒకరికి తుపాకీ గుళ్ళు లోపలికిపోతే వాటిని బయటకు తీసి ట్రీట్‌మెంటు చేయాలి. వారికి సరియైన వైద్యం జరుగుతుందని నమ్మకంలేదు. వారిని హైదరాబాదులో నిజామ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు తరలించి వైద్య సహాయం చేయించాలి. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీ వేయించాలి. లేకపోతే హవుస కమిటీని వేయాలి; అని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పినారు. ఆ వివరాలలోకి నేను పోదలచుకోలేదు. ఇది మార్చి 12న ప్రారంభమయి 15న కాల్పులు జరిగినాయంటే యీ సంఘటన చూసినట్లయితే పోలీసులు పక్షపాత వైఖరి ఉన్నట్లు కనపడుతోంది. ఈ సందర్భంలో ఎస్.ఐ.ని, సి.ఐ.ని డిస్మిస్‌చేసి హత్యానేరం క్రింద 202 సెక్షన్ క్రింద ప్రాసిక్యూట్ చేస్తే జుడిషియల్ ఎంక్వయిరీ అవసరంలేదు. ఏ ఎంక్వయిరీ అవసరంలేదు. గాయపడిన వారిని ఉన్నతమైన హాస్పిటల్‌కు పంపించి వారికి వైద్యం చేయించాలి. చనిపోయిన కుటుంబం వారికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం చేయాలి.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, ఈ నగిరి హరిజన కాలనీలో జరిగిన కాల్పులు సంఘటనను చూడడానికి మా పార్టీవారు, రజబలీగారి పార్టీవారు తరపున వారు వెళ్ళడం జరిగింది. అక్కడ జరిగిన సంఘటనలు చెప్పడానికి వీలులేకుండా ఉన్నవి. అక్కడ బసవయ్య అనే హరిజనుని కొడితే ఆ కొట్టిన తర్వాత అతను పోలీసు స్టేషన్‌కు వెళ్ళి రిపోర్టు చేసుకోవడానికి పోతే వారు ఆ రిపోర్టు తీసుకోకుండా నీకు వేళాపాళా లేదు అని తిరగి వానిని పంపించడం జరిగింది. ఆ రోజు 12న గొడవ ప్రారంభమయి 15వ తేదీ ఉదయం కాల్పులు జరిపినారంటే ప్రత్యర్థివర్గం వారు పోలీసులు కుమ్మక్కు అయి యీ మూడు రోజులలో గొడవ పెంచి 15వ తేదీన వీరిప్పై కాల్పులు జరిపినారు. అప్పుడు మేము మంత్రిగారిని అడిగితే అసెంబ్లీలో తప్పుదారి పట్టించడానికి ఒక స్టేటుమెంటు చేయడం జరిగింది. ప్రత్యర్థివర్గం కొట్టడం కోసం వస్తే పోలీసులు రక్షణ కోసం కాల్పులు జరపడం జరిగిందని 9 మందిని హాస్పిటల్‌లో చేర్పించడం జరిగిందని అన్నారు. ఆ హాస్పిటల్ డాక్టర్‌ను ఎంక్వయిరీ చేసినాము. ఆ 9 మంది ఎవరికీ కూడా గాజులాంటి గీత గీసుకున్నది లేదని కేవలం పోలీసులు కాల్పులు జరిపి వారి దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకోవడానికి వీరిని ట్రీట్‌మెంటుకోసం అని చేర్పించడం జరిగిందని అన్నారు. కనీసము – కాల్పులు జరపాలంటే

ముందుగా పై అధికారుల ఆర్డరు తీసుకోవాలి. కనీసము – యం.ఆర్.ఓ. ఎక్జిక్యూటివ్ ఆర్డరు తీసుకోలేదు. ఘటన 12వ తేదీన జరిగితే 15వ తేదీ వరకు – ఈ మూడు రోజులు దాటిన తరువాత పోలీసుల నిర్లక్ష్యము వలన పరిస్థితులు ఆ విధంగా ఏర్పడి పోలీసు కాల్పులకు దారి తీసింది. అక్కడ రెండు వర్గాల వారు – కాంగ్రెసు పార్టీకి చెందిన గ్రూపువారు – రెండు గ్రూపులు కొట్లాడుకుంటే మధ్యలో అన్యాయం జరిగింది హరిజనులకు. అక్కడ బులెట్‌లు తీయడానికి – ట్రీట్‌మెంట్ చేయడానికి కొన్ని యిబ్బందులు పడుతున్నారు. నగరి కానిస్టిట్యూయన్సీ యం.యల్.ఏ. – మంత్రిగారు శ్రీ ఆర్. చెంగారెడ్డిగారు అక్కడకు వెళ్ళి వారితో సంప్రదించి 5000 రూపాయలు యివ్వడానికి ఒప్పందము చేశారు. ఒక ప్రక్కన మెజిస్ట్రీరియల్ విచారణకు ఉత్తర్వులు జారీచేయగా వారు ఆ విధముగా పోయి ఆ విధముగా చేయడం అనేది నేరము కాదా? అన్యాయం జరిగిన వారికి న్యాయం కల్పించండి. నాగమ్మ, నరసమ్మ, నటరాజన్ చనిపోయిన ఈ ముగ్గురికి – మూడు కుటుంబాల వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా గ్రాంటు చేయండి. తక్షణమే యస్.ఐ.ని సస్పెండు చేయండి. జుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి. లేదా హౌస్ కమిటీని వేయండి. పోలీసు వారిని వెంటనే సస్పెండు చేయండి. నగరి టౌనులోకి రిక్షావారు రావడానికి వారికి రక్షణ కల్పించాలి. పోలీసు వారి వలన వారికి అన్యాయం జరిగింది. వారు నగరి టౌనులో రిక్షాలు వేసుకుని రాలేకపోతున్నారు. వారు నగరి టౌనులోనికి వచ్చే ఏర్పాట్లు వేయండి. మినిష్టరుగారు వారితో సంప్రతించి చేసినటువంటి అంగీకారం – మాకు సమ్మతం కాదని హరిజనులు మంత్రిగారి ప్రకటన మేము ఒప్పుకోవడం లేదని చెప్పడం జరిగింది. యిందులో మినిష్టరుగారు కూడా ఇన్‌వాల్వ్ అయినారు. జుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలి. లేదా హౌస్ కమిటీని ఏర్పాటుచేసి వారికి న్యాయం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:–అధ్యక్షా, 15వ తేదీన దళితవర్గాలమీద జరిపినటువంటి కాల్పులు చాలా అమానుషమైన విషయంగా మా పార్టీ తరఫున ఖండిస్తున్నాను. నగరిలో జరిగినఘటన విషయంలో పూర్తిగా అధికారంలో ఉన్నటువంటి మంత్రిగారు వారియొక్క అనుయాయులకు పోలీసులు వత్తాసు పలికినట్లు తెలిసిన విషయమే. మంత్రిగారికి ఒక విషయం తెలియజేయాలి. మంత్రిగారు యిచ్చిన వివరణలో సవర్ణహిందువైన అనేపదము ఒకటి అందులోవాడారు దయచేసి మంత్రిగారినికోరుతున్నాను అటువంటి పదాలువాడకూడదని గతములో కూడా శ్రీ వసంత నాగేశ్వరరావుగారు ఉన్నప్పుడు ఈ విషయంలో యిట్లాగే వాడితే వాడకూడదని చెప్పడం జరిగింది. కాబట్టి అటువంటి పదాలు యిక ముందు వాడకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. టీస్టాల్ యజమాని అగ్రకులస్థుడై ఉంటే ఉండవచ్చు. ఒక హమాలీ నాయకుడు వచ్చి యింకో కులానికి చెందిన వారితో ఘర్షణ జరిగినప్పుడు – సమయంలో పోలీసులు కల్పించుకుని సర్దుబాటు చేయాలి. కాని వారు అట్లాగు చేయలేదు. రెండవ రోజున 13వ తేదీన చిన్న చిన్న కొట్లాటలు జరిగిన ఫలితంగా కర్ఫ్యూ విధించడం – ఆ తరువాత 14వ తేదీన అవాంఛనీయమైన సంఘటనలు ఏమీ జరగకపోవడం – శాంతంగా ఉండడం – ఆ తరువాత 15వ తేదీన హరిజనులు రిక్షాలు తోలినప్పుడు రెండవ వర్గము వారు వారి రిక్షాలకు నష్టము కలిగించడం జరిగింది. ఆ తరువాత ఇరువర్గాలవారు యిటు 400 మంది, అటు 300 మంది వరకు గుమికూడి ఒకరి మీద ఒకరు సోడాలు విసిరారు –

అని వివరణలో ఉంది. ఈ మధ్యలో పోలీసులు హరిజనుల మీద కాల్పులు జరిపారు. గత ప్రభుత్వ హయాంలో కారంచేడులో సంఘటన జరిగితే హరిజనులకు అన్యాయం జరిగింది ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోయింది అని చెప్పిన కాంగ్రెసు ప్రభుత్వము యిప్పుడు మంత్రిగారు ఉండి కూడా ఏమీ రక్షణ కల్పించలేకపోయారు. ముగ్గురు చనిపోయారు. తప్పుడు గాయాలతో తమకు కూడా తగిలినాయని ఆస్పత్రిలో పోలీసులు ఎడ్మిట్ అయి ఏమాత్రం కేసులేకుండా చేసుకున్నారు. నగరిలో జరిగిన ఘటన మంత్రిగారు వెళ్ళి చూసినప్పుడు – యింకా జుడిషియల్ ఎంక్వయిరీ వేసే ముందు వెంటనే పోలీసు సబ్–ఇన్‌స్పెక్టరును, సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండుచేసి జుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి. ఆ మూడు కుటుంబాల వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియా 50,000 రూపాయలు చెల్లించండి. ఆ కుటుంబాలలో ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, నగరిలో 15వ తేదీన పోలీసు కాల్పులు జరగడం దురదృష్టకరమైన విషయం అయినప్పటికి ఎక్సిడెంటల్‌గా జరిగినటువంటి విషయం. 12, 13, 14, 15వ తేదీలలో వరుసగా ఘర్షణలు జరుగుతూ ఉన్నవి. అటువంటప్పుడు సకాలంలో – ఇన్ టైము పోలీసులు యాక్షను తీసుకుని ఉంటే పునరావృత్తం అయ్యేది కాదు; దురదృష్టకరమైన విషయం. ఆ ఘటన జరిగిన వెంటనే పంచాయతీరాజ్ శాఖా మాత్యులు శ్రీ ఆర్. చెంగారెడ్డిగారు అక్కడకు వెళ్ళిరావడం జరిగింది. వారు అక్కడకు వెళ్ళి క్షుణ్ణంగా తెలుసుకుని రావడం జరిగింది. ఇట్లాంటి విషయాలలో హోం మినిష్టరుగారు చేసిన వివరణలో – కొన్ని మతాల పేర్లు వ్రాశారు – అట్లాగు వ్రాయకుండా ఉంటే బాగుంటుంది. అదర్ పార్టీస్ నుంచి రీయాక్షను వస్తుంది. పేర్ల వరకే పరిమితి చేసి ఉంటే బాగుండేది. పోలీసుల నిర్లక్ష్యము వలన జరిగింది – వారి విషయం తెలిసినదే కాబట్టి పోలీసుల మీద యాక్షను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– నా మీద అభియోగం చేశారు కాబట్టి నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

Mr. Speaker:- I apprise you, Mr. Chenga Reddy. Afterwards, you can speak. You have got a right. You think over it. Let the Minister give his statement.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు ఎంతో ఆవేదనతో బాధతో అక్కడకు వెళ్ళి వారు పరిశీలించిన మేరకు వారికున్నటువంటి అభిప్రాయాలు చెప్పినందులకు వారికందరికి నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఈ వ్యవహారంలో యింతవరకు చాలామంది సభ్యులు చాలా విషయాలు మనవిచేయడం జరిగింది. వాస్తవానికి గౌరవసభ్యులు శ్రీ వి. రాంభూపాల్ చౌదరిగారు – వారు చెప్పిన విషయం ఏదైతే ఉందో అందుకు వారికి హృదయపూర్వక అభినందనలు చెప్పాలి. Now, there has been a mistake here. I am prepared to accept that

mistake. I will see that such mistakes do not occur in future. I can assure this House on this account. గౌరవసభ్యులు అంత బాధలో కూడా చాలా మాటలు ఖాతరుచేయకుండా వారు ఉపన్యాసాలు యిచ్చినందులకు నాకు సంతోషంగా ఉంది. వివరణ పెట్టాను. మిగతా సభ్యులకు ఈ వివరణ చెప్పి కొన్ని విషయాలు చెబుతాను.

చిత్తూరు జిల్లా నగరిలో 12–3–1990 తేదీ రాత్రి నగరి హరిజనవాడకు చెందిన రిక్షాలు నడిపే కొందరు వ్యక్తులకు అక్కడ ఉన్న టీస్టాల్ యజమానికి మధ్య చిన్న తగాదా జరిగింది. త్రాగిన స్థితిలోవున్న వ్యక్తులు టీస్టాల్ యజమానిపై దౌర్జన్యం జరిపినట్లు చెప్పడమయింది. ఆ సమయంలో అక్కడవున్న స్థానిక ఆర్.టి.సి. బస్‌స్టాండ్ హమాలీ నాయకుడు జోక్యం చేసుకోగా అయనకు ఆ వ్యక్తులకు మధ్య గట్టి వాదన జరిగింది. 12–3–1990 తేదీ రాత్రి టీస్టాల్ వద్ద జరిగిన సంఘటనకు పర్యవసానంగా మరుసటి రోజు ఉదయం సుమారు 11–30 గంటలపుడు పట్టణంలోని కొంత మంది, కొంత మంది హరిజన రిక్షా లాగేవారిపై దౌర్జన్యం జరిపి 3,4 రిక్షాలకు నష్టాన్ని కూడ కలిగించారు. దరిమిలా, ఆరోజు అంటే 13–3–1990 తేదీ సాయంత్రం సుమారు 2–30 గంటలపుడు ఇరువర్గాలు ఒకరిపై మరొకరు ఇటుకలు విసురుకొన్నారు. ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని కీలకమైన ప్రదేశాలలో పోలీసు పికెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదనపు పోలీసు బలగాన్ని సమీకరించి అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమైనది. ఆ పిమ్మట 15వ తేదీ ఉదయం వరకు రిక్షాలు తిరగలేదు. 14–3–1990 తేదీన అవాంఛనీయ సంఘటన ఏదీ జరగలేదు. అయితే, 15–3–1990 తేదీ ఉదయాన కొంతమంది తమ రిక్షాలను నడపినపుడు రెండో వర్గంవారు రిక్షాలను నష్ట పరిచారు. ఈ వార్త ఆ వర్గ బస్తీకి ప్రాకింది. ఆ పిమ్మట సోడాసీసాలు, కర్రలు, రాళ్లను తీసుకొని సుమారు 400 మంది రిక్షా పుల్లర్స్ క్లాక్‌టవర్ వద్ద గుమికూడారు. ఇదే విధంగా సుమారు 250 నుండి 300 మంది వరకు ఎదిటివైపు వర్గంవారు గుమి కూడారు. ఈలోగా, పోలీసులు అక్కడికి చేరుకొని ఘర్షణను నివారించాలనే దృష్టితో ఇరు వర్గాలమధ్యన వేరే స్థానాలలో నిలబడ్డారు. ఒక వర్గంవైపు నుండి పోలీసులపై రాళ్లను, సోడాసీసాలను విసరడం జరిగింది. కత్తులు ఝుళిపించడం జరిగింది. కొంతమంది పోలీసు సిబ్బంది గాయపడ్డారు. ఆ తరువాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఫలితంగా ఒక మహిళ అక్కడికక్కడే చనిపోయింది. మరో 14 మందికి బుల్లెట్ గాయాలు తగిలాయి. గాయపడిన 14 మందిలో ఇద్దరు ఆ దరిమిలా గాయాలతో చనిపోయారు. గాయపడిన మరో 12 మంది తిరుపతిలోని ఎస్.వి.ఆర్.ఆర్. ఆసుపత్రిలో ఇన్–పేషంట్లుగా చికిత్సపొందుతున్నారు. వీరికి ప్రాణాపాయం లేదని పేర్కొనడమయింది. రాళ్లు విసరడం మున్నగు సంఘటనలలో మరో 5 మందికి కూడా స్వల్పంగా గాయాలు తగిలాయి.

ఈ సంఘటనకు సంబంధించి మెజిస్ట్రీరియల్ విచారణకు ఉత్తరువు చేయడమైంది. మెజిస్ట్రీరియల్ విచారణ పూర్తి అయిన తరువాత కేసు వాస్తవ విషయాలు తెలుస్తాయి.

పోలీసు కాల్పులలో చనిపోయిన కుటుంబాలలో ఒక్కొక్కరికి రూ. 10,000/–ల చొప్పున గాయపడిన 12 మందికి సంబంధించి ఒక్కొక్కరికి రూ. 1,000/–ల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసింది.

(1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

ఆ ప్రాంతంలో శాంతి, భద్రతలను కట్టుదిట్టంగా కాపాడటానికై అన్ని అవసరమైన చర్యలను తీసుకోవడమైనది. నగరిలో పరిస్థితి బాగా అదుపులో ఉంది. గట్టి నిఘావేసి ఉంచడమయింది. గౌరవ సభ్యులు మాట్లాడారు. ఇంకా తమ యొక్క అభిప్రాయాలను చెప్పని కొందరు సభ్యులు చదువుకొన్నారు. నేను చెప్పిన ఆ వివరాల్లోకి పోకుండా, సభ్యులకు ప్రొవయిడ్ చేసిన స్టేట్‌మెంట్‌లో ప్రొవోక్‌చేసే కొన్ని వర్డ్సని ఒమిట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అన్యథా భావించకుండా ఉండాలని సవినయంగా మనవి చేస్తున్నాను. దానితోపాటు పోలీసు విషయంలో గౌరవ సభ్యులు ఏమన్నారంటే, వాళ్ళను తక్షణమే డిస్మిస్ చేయాలని గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలను వ్యక్తము చేశారు. అంతేకాకుండా, ఎక్స్‌గ్రేషియాను తగు విధంగ పెంచాలని కొందరు గౌరవ సభ్యులు కోరారు. గౌరవ సభ్యులు ఓంకారుగారు చెప్పినట్లు జుడిషియల్ ఎంక్వయిరీ అవసరంలేదని, వాళ్ళమై క్రిమినల్ చార్జ్‌పెట్టి, రెగ్యులర్ క్రిమినల్ కోర్టులో పెడితే బాగుంటుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు. దానితోపాటుగా, మెడికల్ ట్రీట్‌మెంట్ వారికి సక్రమంగా జరగడం లేదని ఇంకా బెటర్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటి ఉన్న ఆసుపత్రికి షిఫ్ట్‌చేసే ఏర్పాటు చేయాలని పెద్దలు ఓంకార్‌గారు అక్కడ జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వారికి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని తమతమ అభిప్రాయాలను వివరంగా చెప్పడం జరిగింది. కానీ దురదృష్టకరమైన పరిస్థితి ఇక్కడ ఏమిటంటే, రెండు వర్గాలవారు కాంగ్రెసు పార్టీకి చెందినవారే. మేము తప్పుచేసిన వారిని కాపాడవలెనని గాని, దెబ్బతిన్న వారిని నెగ్‌లెక్ట్ చేయాలని గాని మా ఉద్దేశము లేదు. అందరికి న్యాయం చేయాలనేది ఈ ప్రభుత్వము యొక్క బాధ్యత. కర్తవ్యాన్ని నిర్వహించడంలో ఎప్పుడూ ఈ ప్రభుత్వము వెనక్కిపోదని మనవిచేస్తున్నాను. పోలీసు అధికారులను ఎవరినైతే డిస్మిస్ చేయాలని అంటున్నారో, తమరికి బాగా తెలుసు. కొన్ని కొన్ని పద్ధతుల ప్రకారం కొన్ని చేయవలసి ఉంటుంది. ఇపుడు మెజిస్ట్రీరియల్ అర్డర్ వేయడం జరిగింది. వారిని అక్కడే పెట్టి మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరిపితే ఉపయోగంగా ఉండదని డి.ఎస్.పి. ఇంచార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టరును, ఎస్.ఐ.ని ఏడుగురు కానిస్టేబుల్సను అక్కడ నుండి దూర ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ పూర్తి అయిన తరువాత, డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుగుతుంది. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీలో ప్రూవ్ అయితే – We are not going to spare anybody. Whoever is found to be guilty we will take action. It will be done differently on different lines altogether. Mere suspension, right now, will not be enough punishment. If they are found to be guilty, definitely we will initiate action. దానిలో మీరు డిస్మిస్ చేయాలని ఏదయితే అన్నారో, అదే గనుక ఎంక్వయిరీలో వస్తే ఖచ్చితంగా వాళ్ళను డిస్మిస్ చేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్)

వారిపైన ఎంత తీవ్రమైన చర్యలు తీసుకోవాలని వస్తుందో, అంతే తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు యంత్రాంగానికి కఠినంగా ఆదేశాలివ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితులలోనూ, ఇటువంటివి ఎక్కడ జరిగినా ఎలాటి ఎగ్జంప్షన్ లేకుండా, ప్రభుత్వ

దృష్టికి రాగానే తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ పరిస్థితిని చక్క దిద్దడం జరిగింది. గౌరవ సభ్యులు చాలా మంది ఈ రోజు ఏమన్నారంటే, మంత్రిగా ఉండి వారు అక్కడకు ఎందుకు పోలేదని గౌరవ సభ్యులు ఎంతో ఆవేదనతో ఆ రోజు కూడా చెప్పారు. మంత్రిగారు అక్కడకు పోయారు. నగరికి సంబంధిన శాసనసభ్యుడు, ఆ జిల్లా మంత్రి అయినందువల్ల ఇపుడు నేను ఆ జిల్లాకు ఇంచార్జి మంత్రిని, వారు అక్కడకు పోయారు, కూర్చొన్నారు. ఆ రెండు వర్గాల మధ్య మంత్రిగా, శాసనసభ్యుడిగా అక్కడకు పోయినప్పుడు, ఇంకా బాగా కొట్లాడండని బాధ్యతగల వారు ఎవరు కూడా చెప్పరు. గ్రామములోపల, పట్టణంలోపల రెండు వర్గాల మధ్య అభిప్రాయబేధాలు వస్తే, కొట్లాటలు జరిగితే, సయోధ్యకు ప్రయత్నం చేయడం కనీస ధర్మం, ప్రజాస్వామ్య సత్ సాంప్రదాయ పద్ధతిని వారు అక్కడ క్రియేట్ చేయడానికి చూచారు. 'అమెటీ' క్రియేట్ చేయడం జరిగింది. మొత్తం మీద అక్కడ చక్కని వాతావరణం ఏర్పడింది. రెండు వర్గాల మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో రాజీలు కూడా అయిపోయాయి. ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు లేకుండా, ప్రశాంతంగా ఉన్నదాన్ని భంగపరచడానికి ఎట్టి పరిస్థితిలోనూ చేయకూడదు.

(Interruptions)

(Mr. Deputy Speaker in the Chair)

I am on my legs. I also earnestly appeal to all the Hon'ble Members to please co-operate with us. Let us give a healing touch to the wounds of the people who have been injured in this incident.

**Sri K. Vidyadhara Rao:-** Sir, what is this lecture?

**Mr. Deputy Speaker:-** Let him complete the reply.

**Sri D.K. Samarasimha Reddy:-** Sir, I am giving reply to what all the Hon'ble Members said.

**శ్రీ కె. విద్యాధరరావు:-** నీరుకొండలో ఒక వ్యక్తి చనిపోతే అప్పుడు వారు ఏవిధంగా మాట్లాడారో అందరికి తెలుసు. ఇపుడు హౌస్ కమిటీ లేకుండా సమాధానమిస్తే ఎవరు తృప్తిపడతారు? You go in for judicial enquiry.

**Sri D.K. Samarasimha Reddy:-** Each case has to be adjudicated on its own merits. The merits of this case do warrant some enquiry.

(ఇంటరప్షన్స్)

సర్, అన్నిటికి ఒకటే కొలతబద్ద పెట్టడానికి వీలులేదు. Magisterial Enquiry is going on. Departmental enquiry will be continued. As a first step, we have already shifted everyone of the people who have involved in this case from that place to another place. After the enquiry is completed, definitely, we stand by you in taking action. We require your co-operation in this House. అన్నీ కూడా నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తూ, మళ్లీ మంత్రిగారిని కూడ, వాస్తవానికి చెప్పాలంటే వారు చేసిన దానికి, అక్కడకు పోయి కూర్చుని వారు ఒక చక్కని వాతావరణాన్ని ఏర్పాటు చేసిన దానికి సభలో ఉన్న మనందరము కూడ వారిని అభినందించ వలసిన అవసరం కూడ ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు మంత్రిగారు చెప్పినది ఎట్లా ఉందంటే అతి దారుణంగా ముగ్గురు హరిజనులను ఏమాత్రము ప్రొవకేషన్ లేకుండా పోలీసులు నిర్దాక్షిణ్యంగా చంపడం జరిగింది. అది కూడ చంపే ముందు ఏమాత్రము హెచ్చరిక చేయకుండా గాలిలో పేల్చకుండా లాటీ చార్జి చేయకుండా కాళ్లదగ్గర కొట్టకుండా ఏమాత్రము హెచ్చరికలు చేయకుండా అతి దారుణంగా 14 మంది పైన కాల్పులు జరిపి ఇంకొక ముగ్గురుని చంపారు. అది కూడ, మినిష్టరుగారు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ కరెక్టు కాదు అధ్యక్షా. వారు టవరు క్లాక్ దగ్గరికి రాలేదు. వారు ఊరునుండి వస్తూ దారిలోనే పోలీసులు ఎటాక్ చేయడం జరిగింది. అందులో హరిజనులు కొంతమంది ఆ పోలీసులు సూచనలు ఇచ్చినప్పటికీ కూడ అవసరమైతే మావాళ్లు వచ్చారు, వాళ్లని అదుపు చేయమంటే చేయకుండా బైపాస్ రోడ్డులో వచ్చి పోలీసులను తీసుకువచ్చి నిర్దాక్షిణ్యంగా చంపారు. అది ఒక యుద్ధం మాదిరిగా జరిగింది. సోడాబాటిల్ టాంకర్సు తీసుకువచ్చి ఆ సోడా బాటిల్ విసిరివేస్తూ, సోడాబాటిల్స్ అయిపోయిన తరువాత పోలీసులు కాల్పులు జరిపారు. అధ్యక్షా. అందులో కూడ ముగ్గురు నలుగురు పడిపోయి ఇమీడియట్‌గా అక్కడ మనుషులు తీసుకుపోవాలి అంటే పోకుండా ...

Sri D.K. Samarasimha Reddy:- I have made a statement. If he has got clarification, I will answer. Let him not make a speech. Let him ask a clarification.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్పీచ్ కాదండి. ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. వారు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ కరెక్టు కాదు. ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. జరిగిన వాస్తవాలు చెబు తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Let him ask a clarification.

Sri K. Vidyadhara Rao:- He is telling the truth. Whatever he said is a truth.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము వాస్తవాలు చెబుతున్నాము. వారిది వాస్తవం కాదు.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది సరే మళ్లీ ఉపన్యాసము చెబితే ఎట్లా. మీరు చెప్పారు, సుబ్బయ్యగారు చెప్పారు. అవి వాస్తవాలు కాదా. మళ్లీ రిపీట్ చేయడం ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వాస్తవాలు చెబుతున్నాను అధ్యక్షా. వారి సెంటిమెంటు చూడండి. అయ్యా, మున్సిపాలిటీలో కుక్కలను చంపాలంటేనే పర్మిషన్ కావాలి. మరి అక్కడే నూరు అడుగుల దూరములో ఎం.ఆర్.ఓ. ఉంటే. ఆయన పర్మిషన్ తీసుకోలేదు.

Sri D.K. Samarasimha Reddy:– Sir, that is all part of the Magisterial Enquiry. I cannot allow this type of speech.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మెజిస్టీరియల్ ఎంక్వయిరీ ఏమిటి? నేను వాస్తవాలు చెబుతున్నాను. వినే ఓపిక ఉంటే వినండి. మేము ఇక్కడ పొలిటికల్ స్పీచ్ ఇవ్వడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అవతలి వారి పార్టీ డాక్టరు సుబ్బయ్యగారు చెప్పారు. ఇంతకుముందు రజబలిగారు చెప్పారు అవి అన్నీ వాస్తవాలు కాదా? రూల్సు చూడండి. Otherwise just look into the rules. Know the conventions of the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లారిఫికేషన్సు అడగండి.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు ఉపన్యాసాలు ఇవ్వండి. మేము వింటాము...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మిగతా ప్రతిపక్ష నాయకులతో కూడ నా మనవి. Let us follow the conventions and rules. After the statement is made by the Minister, it is only the clarifications that come.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎసంబ్లీ దగ్గర మాట్లాడుతున్నాము. రూల్సు కన్వెన్షన్సు మాకు కూడ తెలుసు.

Sri D.K. Samarasimha Reddy:– I know, you are incapable of learning. You are incapable of, I know that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నువ్వు నీతులు మాట్లాడుతుంటే వినేందుకు ఎవరూ లేరు. You are incapable. You are unfit. You are unfit You do not know.

Sri D.K. Samarasimha Reddy:- Speaker Sir, I want this House to be run according to the rules.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నువ్వు రూల్సు మాట్లాడుతావా, నాకు తెలియవా రూల్సు. మీరు ఉపన్యాసాలు ఇవ్వవచ్చునా. మేము చెప్పకూడదా? చెప్పేవి శ్రీరంగనీతులు, దూరేవి దొమ్మర గుడిశెలు ——

Mr. Deputy Speaker:- Let there be no exchanges please.

Sri D.K. Samarasimha Reddy:- I have a strong objection, to this. He has no business to speak in this manner. What is that?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటి, ఏమి అబ్జక్షను.

Mr. Deputy Speaker:- Please resume your seats.

Sri D.K. Samarasimha Reddy:- Sir, the Hon'ble Member is crossing his limits.

Mr. Deputy Speaker:- Please resume your seats. Please don't have exchanges. Whatever you want, you address the Chair. Let us go to business.

(Interruptions)

On both sides there are exchanges. Please try to avoid them. That is not a good atmosphere. Let us try to be peaceful and do the business. On both sides, there are exchanges. They are not desirable.

---

Sri K. Vidyadhara Rao:- As a Legislature Minister, he is unfit. He is unfit to be a Legislative Affairs Minister. Do you want the House to run or you want the House to adjourned.

Sri D.K. Samarasimha Reddy:- I do not require any certificate from those people. Was there any clarification? I know much about it. I have restrained myself in giving the reply. The mischievous role that has been played by some elements are there. Still, I have not brought before this House.

(Interruptions)

అధ్యక్షా, ఇప్పుడు నేను సభకు సమాధానం చెబుతూ చాల జాగరూకతతో సమాధానం చెప్పాను. సర్, నేను ఎన్నో విషయాలు నా దగ్గర ఉన్నా నేను ఆ విషయాలు చెప్పలేదు. ఎందువల్లనంటే మేము దీనివల్ల ఎవరియొక్క లాభం కోసం, ఆ కార్యక్రమాలు ఎవరికి లాభం అందజేస్తే దానికి చేస్తున్నామో దానికి విఘాతం కలుగుతుందని చెప్పలేదు.

---

(Interruptions from T.D.P. Hon'ble Members)

Mr. Deputy Speaker:- I want Mr. Nageswara Rao to speak. How can we proceed with the business.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది చాల సున్నితమైనటువంటి పరిస్థితి. రెండువైపులా కూడ అటువంటి పరిస్థితి ఉండాలి. మంత్రిగారు కూడ కొద్ది ఆవేశంతో—

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సర్, నాగేశ్వరరావుగారు అంటే నాకు చాలా గౌరవం. అధ్యక్షా, తమరి అనుమతితో నేను ఎంతో రెస్ట్రయిన్స్‌గా సమాధానం చెప్పాను. నేను ఒక మాట అయినా అన్నానా? నేను మొదటనే మనవి చేశాను. నిజము లేకపోతే తప్పు తప్పుగా ఒప్పుకునే ధైర్యము నాకు ఉంది. ఒప్పుకుని తీరతాను. మంచి కన్‌వెన్షన్సు పాటించండి, రూల్సు పాటించండి. అంటే నన్ను నేర్చుకోవాలి అంటే నేను ఏమి చెప్పాలి?

Mr. Deputy Speaker:- Let Mr. Nageswara Rao speak.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, విషయం సున్నితమైనదని చెప్పాను. మొదట రెస్ట్రయిెంట్‌గా ఉన్నా మధ్యలో రెస్ట్రయింట్ లేకుండా మంత్రిగారు లేచినందుకు నాకు ఆవేదన కలిగి చెప్పాను. ఇప్పుడు వెళ్ళివచ్చిన సభ్యులు స్పష్టంగా చెప్పారు. వారికి కూడా ఇన్ఫర్‌మేషన్ ఉండవచ్చు - మంత్రిగారు వెళ్ళకపోయినా ఇన్ఫర్‌మేషన్ ఉంది. రెస్ట్రయింట్‌గానే సమాధానం చెప్పారు; నేను కాదనడం లేదు. కాని వివరణ అడిగినప్పుడు మంత్రిగారికి కోపతాపాలు రావద్దు. ఎందుకంటే ఇది ఆందోళనకమైనటువంటి విషయం.

(ఇంటరప్షన్స్)

అందుకని ఈ హౌవుస్ కామ్‌గా నడవడం కోసం మంత్రిగారు దీనిలో వివరాలు నిజంగా అన్నీ ఇస్తే మంచిది. చాలా రెస్పాన్సిబుల్‌గా ఉన్న మాట వాస్తవం. అనేక విషయాలు ప్రతిపక్షాల సభ్యులు వివరణ అడిగారు. ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు. ప్రక్కన మదనపల్లెలో ఒట్టిగా దెబ్బ తగిలితే రూ. 25 వేలు ఇచ్చారు. ఇక్కడ మనిషి చచ్చిపోయాడు రూ. 50 వేలు ఇవ్వండి అన్నారు. మరి 10 వేలు ఇచ్చారు. పోనీ రూ. 25 వేలు ఇస్తామని చెప్పొచ్చు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ అన్నారు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ కాదు జుడిషియల్ ఎంక్వయిరీ కావాలని అడిగారు. Magisterial enquiry is not an enquiry at all. ట్రాన్స్‌ఫర్‌చేశారు. Transfer is not a punishment at all. Even suspension is not a punishment at all. డిస్మిసల్ కావాలి అన్నాము. పోనీ దానికి సెకండ్ స్టేజ్‌లో ఆలోచన చేస్తారా? వివరణ ఇచ్చిన దానిలో ప్రమాదం జరిగిపోయింది అంటున్నారు. మేము అడుగుతున్నాము. ఒక్క 24 గంటలలో ఏ ఒక్క పోలీసు కానిస్టేబుల్ కాని ఆఫీసర్ కాని ఇన్‌పేషంట్‌గా ఉన్నట్లు మీరు రుజువు చేస్తారా? 24 గంటల లోపల ఇన్‌పేషంట్‌గా ఉన్నవారు ఉన్నారా? లాఠీ ఛార్జి కోసం – ఏమైనా గాలిలోకి కాల్పులు జరిపారా? గాయాలు అన్నీ బిలో ది బెల్ట్. ధర్మయుద్ధం కాదు ఇది. మనకు కొన్ని ప్రిన్సిపుల్స్ ఉన్నాయి. అందుకని తప్పకుండా పొరపాటు జరిగిందని చాలా స్పష్టముగా అర్థమవుతోంది. వారి మీద ఏక్షన్ తీసుకోడానికి స్పష్టమైన అవగాహన తప్ప ఏదో రెస్పాన్సిబుల్‌గా ఉన్నారు. But, there is not explanation. మేము క్లారిఫికేషన్ అడుగుతున్నాము అంటే ఆవేదనతో అడుగుతున్నాము. ఎవరు ఉన్నా ఆవేదనతో ఉంటారు తప్ప ఏదో పుండు మీద కారం చల్లే అభిప్రాయం కాదు. అక్కడ నార్మలిసీ రావలసిందే. మన స్టేట్‌లో భవిష్యత్తులో ఇటువంటి వాటికి ఆస్కారం లేకుండా మా అభిప్రాయం మేము చాలా స్పష్టముగా చెపుతున్నాము. దీని మీద క్లారిఫికేషన్ రావాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఇక్కడ విజ్ఞప్తి చేసేది ఏమిటంటే మంత్రిగారు ఓపికగా చెపుతున్న మాట నిజమే – అందులో నాకేమీ సందేహం లేదు. విషయం ఏమిటంటే క్లారిఫికేషన్స్ అడిగేటప్పుడు అటు ముందు అడిగారు. కాకపోతే క్లారిఫికేషన్స్ కాకుండా కొంచెము ఎక్కువ ఒకటి రెండు మాటలు మాట్లాడవచ్చు.

(ఇంటరప్షన్స్)

(కొందరు కాంగ్రెస్–ఐ పార్టీ గౌరవ సభ్యులు లేచారు)

మీ సభ్యులను ఆపుచేయాలి. అందుకని దయచేసి మంత్రిగారు జోక్యం కలిగించుకోకుండా రెండు మాటలు మాట్లాడనివ్వండి. తమరు జోక్యం కలిగించుకోవద్దని మనవిచేస్తున్నాను. అలాగే ఇటు ప్రతిపక్షాల సభ్యులు కూడా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఉన్నప్పుడు అందరూ మాట్లాడకుండా ఒక్కరే మాట్లాడాలని నా విజ్ఞప్తి.

(ఇంటరప్షన్స్)

(కొందరు టి.డి.పి. గౌరవ సభ్యులు ఏదో చెప్పబోయారు)

దయచేసి మీరు క్షోభ్యం కలిగించుకోవద్దు. పోతే నేను మనవిచేసేది ఏమిటంటే ప్రక్కన నిమ్మకాక మొన్న 25 వేల రూపాయలు జరిగిన దానికి ఇచ్చారు. పోతే ఇక్కడ నా అభిప్రాయం ఏమిటంటే అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినప్పుడు – అది మండలి హెడ్ క్వార్టర్స్ – పోలీసులు మండలి మెజిస్ట్రేరియల్ అధికారికి ఇన్‌ఫారమ్ చేయడములో విఫలమ్యైనారా? వెళ్ళివచ్చిన గౌరవ సభ్యులు చెప్పారు. వరుసగా మూడు రోజుల నుంచి జరుగుతూ ఉంది. రెండు, అప్లికేషన్స్ ఇచ్చినా కూడా ఒక్కటి కూడా పోలీసులచే నమోదు చేయబడలేదు. మూడు, పోలీసులు వెళ్ళి మరుసటి రోజు రిక్షాలు తీసుకువచ్చి పెట్టుకోమని చెప్పిన ఇన్ఫర్మేషన్ నాకు ఉంది. అది వాస్తవం కాదా? అదేవిధంగా మెజిస్ట్రియల్ ఎంక్వయిరీ జరిపిస్తాము అన్నారు. అక్కడ ప్రయిమా ఫేసి దృష్ట్యా పోలీసులను అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. సస్పెండ్ చేయండని అడుగుతున్నాము. అక్కడ ఉన్నటువంటి ఎస్.ఐ., సి.ఐ., డైరెక్ట్‌గా ఉన్నవారిని ఏ స్థాయిలో ఉన్న వారినయినా సస్పెండ్ చేయాలన్నది నా విజ్ఞప్తి. మీరు మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీ కన్నా జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి చర్యలు తీసుకుంటారా? మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే – ప్రధాన ప్రతిపక్షములో ఒక సభ్యుడు నాలుగు మాటలు ఎక్కువ చెప్పవచ్చు, మాట్లాడనివ్వండి – మీరు ఎందుకు క్షోభ్యం కలిగించుకోవాలి. క్లారిఫికేషన్ అడిగాము. దయచేసి మంత్రిగారు ఓపికతో వింటూ ఉండాలి. ఒకరిని మాట్లాడనివ్వండి. అలాగే ప్రతిపక్ష సభ్యులలో కూడా చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ఉన్నప్పుడు అందరూ ఒకేసారి లేచి మాట్లాడడం మంచిది కాదు. దయచేసి వారు కూడా ఓపికగా ఉండాలని నా అభిప్రాయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ విషయములో గౌరవనీయ మంత్రి సమరసింహారెడ్డిగారు.....

(ఇంటరప్షన్స్)

ఇది చాలా సెన్సిటివ్ ఇస్యూ ......

(శ్రీ పి. వెంకటాప్రు (నూజివీడు), శ్రీ ఎ. వీరప్ప,
డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి లేచి నిలబడ్డారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు ఇస్తాను కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

Mr. Mysoora Reddy, you please wait for one minute. Let him complete, then you will have the opportunity. Let him complete first. ఎగ్రావేట్ అయిన సిట్యుయేషన్‌ను సబ్‌సైడ్ చేసుకోవాలి కదా! It has taken another turn.

(ఇంటరప్షన్స్)

(1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ హౌస్ ఏ విధంగా నడుస్తోందో అర్థం కావడం లేదు. ప్రతిసారి ఇంటరప్ట్ చేస్తూ వినడం లేదు వారు. ఇది చాలా సెన్సిటివ్ ఇస్యూ. మంత్రిగారు సమరసింహారెడ్డిగారు చాలా స్పష్టముగా, వివరంగా, చాలా శాంతియుతంగా జవాబు చెప్పారు. దానికి నేను ధన్యవాదాలు చెపుతున్నాను. అయితే టోన్ అండ్ టెనర్‌లో వయిలెంట్‌గా మాట్లాడబోయారు. మంత్రిగారు ఇంత వయిలెంట్‌గా జవాబు చెప్పే పద్ధతి చూస్తూ ఉంటే వారికి సబంధించిన పోలీసులు ఏ విధంగా బయట బిహేవ్ చేస్తారో అన్నది మనము ఆలోచించుకోవాలి. ఏది ఏమైనప్పటికి మంత్రిగారు సమాధానం ఇస్తే ఇది సమసి పోతుంది. జుడిషియల్ ఎంక్వయిరీ అడిగారు. ఎందుకంటే ఇరువర్గాలు ఇన్‌వాల్వ్ అయ్యాయి కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ వేసినట్లయితే భవిష్యత్తులో కూడా ఇటువంటివి జరిగే అవకాశం లేకుండా సప్రెస్ చేయడానికి గాను సూచనలు ఇచ్చే అవకాశం ఉంటుంది. అల్‌రెడీ ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రయిమా ఫేసీ స్పష్టంగా ఉంది కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే సమస్య తీరిపోతుందని భావిస్తున్నాను. అదేవిధంగా ఎక్స్‌గ్రేషియా మీరు ఎక్కువ చేయాలి. మదనపల్లిలో ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. దానికి వ్యతిరేకం లేదు. పిలిపించి చాలా పెద్దఎత్తున ఎమౌంట్ ఇచ్చి అక్కడ పెద్ద ఎత్తున ప్రచారం చేసే పద్ధతిలో చేశారు. ఎక్స్‌గ్రేషియా పొందిన వారు ఎవరైనప్పటికి నేను అందులోకి పోవడంలేదు. హరిజనులు అక్కడ చంపబడ్డారు. కాబట్టి, మీరు ఖచ్చితముగా దానికి ఎక్స్‌గ్రేషియా ఇంక్రీజ్ చేయాలి. రెండు, జుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోండి. ఒప్పుకుంటే ఈ ఎక్స్ ఛేంజెస్ ఉండవని, దీనిని సింప్లిఫై చేయమని నేను సమరసింహారెడ్డిగారిని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు ఏదయినా క్లారిఫికేషన్ ఇస్తే సరిపోతుంది.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు ఆ కానిస్టిట్యుయన్సీ నుంచి వచ్చిన శాసనసభ్యులు మంత్రిగారు వారి పేరు రిఫర్ చేశారని వారు ఫీల్ అయ్యారు కాబట్టి.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఒక్క మనవి. ఇప్పుడు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చాలా చక్కగా శెలవిచ్చారు. ఇప్పుడు వారు విద్యాసాగరరావుగారు వివరణలు అడిగితే ఎన్నడిగినా జవాబు చెపుతాము. ఉపన్యాసాలు మళ్లీ మొదలుపెడితే ప్రాబ్లెమ్ వస్తుంది. వారికి అవకాశం ఇవ్వండి నాకు అభ్యంతరంలేదు. కాని నేను సభ్యులకు క్లారిఫికేషన్ చెపుతాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారు మీరు అడగదలచుకొన్నది క్వశ్చన్ ఫారమ్‌లో అడగండి.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- (డాక్టర్ యం.వి. మైసూరారెడ్డిని ఉద్దేశించి): మీకు అవకాశంఇస్తాం. చంద్రబాబునాయుడుగారిని మాట్లాడనివ్వండి. చంద్రబాబునాయుడుగారూ మాట్లాడండి.

(డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి, శ్రీ పి. వెంకటాా్రమ తదితర సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెప్పిన తరువాత వారిని చెప్పమనండి.

(అంతరాయము)

Mr. Deputy Speaker:- We are sitting here for another two hours, Mr. Mysoora Reddy. After closing this issue, if you have got any point, we shall meet it.

(Interruptions)

Let us go to the business and see that we work in a smooth manner.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- నా పరిస్థితి కూడా ఒక్కమారు మీరు ఆలోచించండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇందులో మైసూరారెడ్డిగారి పేరు కూడా లేదు, కూర్చోమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మైసూరారెడ్డిగారూ, తరువాత మాట్లాడండి, పంతాలు, పట్టింపులకు పోవడం మంచిది కాదు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- మేము మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి, దానికి సంబంధించిన విషయం కాదు నేను మాట్లాడేది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాత మాట్లాడవచ్చు కదా? మధ్యలో డిస్టర్బ్ చేయడం ఎందుకు? Mysoora Reddy Garu, please resume your seat. I will certainly give you an opportunity, but not now. Let him complete.

(Interruptions)

Hon'ble Member:- Kindly give us time.

Mr. Deputy Speaker:- Please resume your seat.

(1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను, మాకు సమాధానం రావాలి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– నాకు క్లారిఫికేషన్ ఇవ్వండి.

(డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి తదితర గౌరవ సభ్యులనుంచి అంతరాయము)

డాక్టర్. ఎస్. వేణుగోపాలాచారి:– మేము సిగ్నిటరీస్‌ము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మైసూరారెడ్డిగారూ, మధ్యలో వద్దు, రూల్స్ పర్మిట్ చేయవు.

శ్రీ పి. వెంకటరావు:– మాకు అన్యాయం జరుగుతోంది.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– మాకు అన్యాయం జరుగుతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు అన్యాయం జరగడం ఏమిటి?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– (డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డిగారిని ఉద్దేశించి) వారు కంప్లీట్ చేసిన తరువాత మాట్లాడండి. మీరు పట్టుపట్టవద్దు. తరువాత అవకాశం ఇస్తాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– నాకు అవకాశం ఇవ్వండి. నేను చెప్పేది వినండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ ప్రొవిజన్ క్రింద మమ్మల్ని వినమంటారు?

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– నేను రూల్ 304 క్రింద మేటర్‌పై మాట్లాడడం లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ రూల్ ప్రకారం అవకాశం ఇవ్వమంటారు?

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– ఏ ఉచిత సలహా మమ్మల్ని అడిగారో ఆ ఉచిత సలహా ఇస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ రూల్ క్రింద మీకు అవకాశం ఇవ్వాలో దయచేసి చెప్పండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– మీరు ఏ రూల్ క్రింద మమ్మల్ని అడిగారో ఆ రూల్ క్రింద అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది అన్యాయం అధ్యక్షా.

మిష్టర డెప్యూటీ స్పీకర్:– (అధికార పక్ష సభ్యులను ఉద్దేశించి): దయచేసి కూర్చోండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– ఈ శాసనసభను ఎట్లా నడపాలని తాము సలహా అడిగారో దానిగురించి చెప్పదలచుకొన్నాను కాని రూల్ 304 అంశం గురించి మాట్లాడడం లేదు. మీరు చెప్పమంటే రెండు మాటలు చెపుతాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నేనంటే మీకు గౌరవం లేదు. చంద్రబాబునాయుడుగారు ఉపన్యాసం చెపుతూవుంటే మంత్రిగారు క్లారిఫికేషన్ అడిగితే క్లారిఫికేషన్ ఇస్తామన్నారు.

(సభలో తీవ్రమైన గందరగోళం)
(గౌరవ డిప్యూటీ స్పీకర్ లేచి నిలబడ్డారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మైసూరారెడ్డిగారూ, మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు. అవతల అక్రమంగా మాట్లాడివున్నారు. ఎక్స్ఛేంజెస్ వచ్చాయి, 15 నిముషాలు పోయింది. Now, Mr. Chandrababu Naidu.

Sri M.V. Mysoora Reddy:- One time you should give opportunity for clarification. How many times you will give ..... To-day it must be settled....

(Interruptions)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నువ్వు ఎవరు చెప్పడానికి స్పీకరువా? మేము కూడా గట్టిగా చెప్పగలుగుతాం.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– రూల్ 304 క్రింద ఒక్క నోటీసు ఇస్తే గంట ఎలాట్ చేస్తే ఎట్లా?

(సభలో తీవ్ర గందరగోళం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీ ఇష్టప్రకారం మీరు మాట్లాడుతున్నారు. రూల్ 304 క్రింద ఇచ్చిన నోటీసులో మీ పేర్లు లేవు. మీకు రూల్స్ అవసరం లేదా? ఏమైనా మాట్లాడవచ్చా? ఇది అన్యాయం, మీరు అన్యాయంగా మాట్లాడుతున్నారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– మీరు చంద్రబాబు నాయుడుగారికి అవకాశం ఇస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము సంతకం పెట్టాం. క్లారిఫికేషన్ అడుగుతున్నాం. హూ ఆర్ యు? మీరు ఎవరండీ చెప్పడానికి?

(సభలో తీవ్ర గందరగోళం)
(గౌరవ డిప్యూటీ స్పీకర్ లేచి నిలబడ్డారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) వారికి (శ్రీ చంద్రబాబునాయుడుగారికి) అవకాశంఇస్తే ఇంతలో గవర్నమెంటు మునిగిపోతుందా? The Minister is capable enough to give the reply. Why are you worried much? దయచేసి కూర్చోండి.

(Interruptions)

Please, the Minister is capable of given the reply. Mr. Mysoora Reddy, please do not take indulgence. Please allow the House to go on. You cannot obstruct the proceedings.

Dr. M.V. Mysoora Reddy:– Why you have given opportunity to Sri Chandrababu Naidu? It should be given once. But how many times?

Mr. Deputy Speaker:– It is too much. It is my discretion. నేను అందరికీ ఇస్తాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– మారి పోస్ట్‌ఫోన్ అవుతోంది.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– మాది పోస్ట్‌ఫోన్ అవుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మైసూరారెడ్డిగారూ, వారు కంప్లీట్ చేయడానికి నేను అనుమతి ఇచ్చాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– కరువు సమస్యను గురించి రూల్ 74 క్రింద నోటీసు ఇచ్చాను. అది ఎన్ని రోజులకు వస్తుంది? ఈ శాసనసభ చంద్రబాబునాయుడుదేనా? మేము శాసనసభ్యులం కామా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వన్ మినిట్ కంప్లీట్ చేయండి?....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఆ రోజు రెండు వర్గాల మధ్య, పోలీసుల మధ్య ఘర్షణ జరిగినప్పుడు.....

Mr. Deputy Speaker:– What do you want from the Government?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను అడిగేది క్లారిఫికేషన్ – ఒకటి, ఆ రోజు గలాటా జరిగినప్పుడు, కాల్పులు జరిగినప్పుడు ఇరువర్గాల మధ్య జరిగిందని అన్నారు. మదనపల్లిలో కాలిపోతే రు. 25 వేల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, సి.ఐ.ని ముఖ్యమంత్రిగారు సస్పెండు చేయడం వాస్తవమా కాదా? మూడవది – నేను అడుగుతున్నాను, చెప్పండి. లేదా మీ ఇష్టం. ఇన్సిడెంటు అయిపోయిన తరువాత పోలీసులు అక్కడ ఎవరు అయితే హరిజనులను కాల్చారో వారి బ్లడ్‌తో పూసుకుని ఫోటోలు తీసుకున్న మాట వాస్తవమా? ఈ పురుషోత్తమరెడ్డికి రు. 25 వేలు, పేదవారికి, హరిజనులకు రు. 10 వేలు ఎనౌన్స్

చేశారు అంటున్నారు. నేను ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని మంత్రిగారితో డిమాండు చేస్తున్నాను. నాలుగవది – హాస్పిటల్‌లో ఎవరు అయితే గాయపడినవారు ఉన్నారో, వారిని పోలీసులు ఎత్తుకు పోలేదా? యీ విషయం వాస్తవం కాదా? ఐదవది – ఎవరు అయితే దెంట్లో దెబ్బలు తిని డిసీజ్డ్ ఉన్నారో నటరాజు భార్య శ్రీమతి శకుంతలమ్మ కొడుకును ఉద్యోగంలో తీసుకొనవలసిందిగా డిమాండు చేస్తున్నాను. ఇవన్నీ వాస్తవాలు. ఇంత దారుణంగా, అమానుషంగా, అనాగరికంగా జరిగిన కాల్పులపై ముద్దాయిలు పోలీసులు కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ వేయండని మంత్రిగారిని అడుగుతున్నాను. న్యాయం చేయండి? మీ చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపించాలని మరొకసారి డిమాండు చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు వారు యీ 304 గురించి వారు ఏమీ అడుగదలచుకోలేదు. వేరే ఏదో ఉన్నది. దీనికి సంబంధం కాకుండా.....

(ఇంటరప్షన్)

యీ 304 మనం ముగించేస్తే, ఇమ్మీడియేట్‌గా వారికి చెప్పడానికి అవకాశం ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.....

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– 304 క్రింద క్లారిఫికేషన్ ఇస్తారు. కాని ఉపన్యాసం ఇవ్వడం లేదు అన్నారు. కాని చంద్రబాబునాయుడుగారు ప్రతిదానికి ఉపన్యాసం చెప్పి యీ సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. కడప జిల్లాకు కరువు వచ్చింది, రూలు 74 క్రింద మేము మొట్టమొదటి రోజున యీ రోజుకు 15 రోజులు అవుతుంది, యీ రోజుకు కూడా ఉత్పన్నం కాలేదు. శ్రీ చంద్రబాబునాయుడుగారు సభా సమయాన్ని వృథా చేస్తూ, క్లారిఫికేషన్ పేరుతో రోజూ గలాభా సృష్టిస్తూ, ఒక సమస్య మీదనే మాట్లాడు తుంటే – మేము కూడా శాసనసభ్యులం. మాకు కొన్ని.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మైసూరారెడ్డిగారు సభా సమయం వేస్టు అవుతుందని మీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అది నిజం. కాని అట్లా వేస్టు కాకుండా ఉండాలంటే అందరూ సహకరించాలి. మీరుకూడా సహకరించాలి. Now the Minister from the District will speak. Let us economise the time.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు కొందరు – పాలకపక్షం వైపు కొందరు
గౌ. సభ్యులు లేచి, ఒకేసారి మాట్లాడనారంభించారు)

(ఇంటరప్షన్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.... మైసూరారెడ్డిగారు చెప్పినది రిలవెంటు కాకుంటే రికెక్టు చేస్తాము.....

(1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:– పాయింటు ఆఫ్ ఆర్డర్.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పాయింటు ఆఫ్ ఆర్డర్ నాట్ ఎలౌడ్. ఓన్లీ 304 యీజ్ ఎలౌడ్.....

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– క్వశ్చన్ అవర్‌లో పాయింటు ఆఫ్ ఆర్డర్ లేదు కాని 304లో గాని మిగతా ఇష్యూస్‌లో ఉంది. If there is any breach of rule or anything the Member can certain raise and the Member is at liberty to raise the point of order and the Speaker has got the right to rule it out. I do not require to explained further.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటరావు:– అధ్యక్షా, ఇప్పుడు యీ సభలో మేము కూడా ఇక్కడకు వచ్చింది ఏ సమస్యమీద అయినా.....

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.....

శ్రీ పి. వెంకటరావు:– మా అభిప్రాయాలు చెప్పడానికి మాకు కూడా కొంత అవకాశం ఇవ్వాలి.....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– రూలు కోట్ చేయమనండి?.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– 302 రూలు మా అందరికి తెలుసు.

శ్రీ పి. వెంకటరావు:– అధ్యక్షా, ఇది పద్ధతి కానే కాదు. మీరు యీ రకంగా మా నోరును కట్టాలనుకునే ధోరణి యీ సభకు, ప్రతిపక్షానికిగాని, మరొకరికిగాని న్యాయం కాదు. మేము అందరము కూడా చెప్పాలి. ప్రతిపక్షాల వారు చెప్పారు. వారు చెప్పినా... వారు పెద్దలు చెప్పినా... గౌరవిస్తాము... ఏ సలహా ఇచ్చినా మేము గౌరవిస్తాము....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హరిజనులను ఎక్కడ కొట్టినా, పేదవారిని చంపినా, ఎవరిని చంపినా.....

50 శ్రీ పి. వెంకటరావు:– మీకే కాదు, మాకూ అనుమానమే. ఇందాక పెద్దలు నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ఇటీజ్ ఆల్ రిస్ట్రెయింట్.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

పెద్దలు ఎవరు ఏమి చెప్పినా మేము గౌరవిస్తున్నాము. వారు అసెంబ్లీలో యిచ్చిన సలహాలను గౌరవిస్తున్నాము. చంద్రబాబునాయుడు బాసిజం యిక్కడ చెల్లదు. గండిపేటలోనో, మరొకచోటో బాసిజం చేసినట్లు అసెంబ్లీలో బాసిజం చేద్దామంటే, ఇక్కడ చంద్రబాబు నాయుడు బాసిజం చెల్లదు. దానికి ప్రజలు గోరీ కట్టారు. అది తెలుసుకోవాలి. మీ పార్టీకి ప్రజలు గోరీ కట్టారు.

(అధికార పార్టీ గౌరవ సభ్యుల నుండి చప్పట్లు)

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:-Now Mr. R. Changa Reddy will explain.

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, నా పేరు కూడా ఉంది. నాకు అవకాశం యివ్వండి.

(శ్రీ ఆర్. చెంగారెడ్డిగారు లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారిని ఎక్స్‌ప్లెయిన్ చేయనివ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, మేమూ, మిగతా పార్టీల నాయకులు ఒక క్లారిఫికేషన్ అడిగాము. ఎక్స్‌గ్రేషియా విషయంలోను జుడిషియల్ ఎంక్వయిరీ విషయంలోను క్లారిఫైచేసి, యిష్యూ సమాప్తిచేస్తే మంచిది. చెంగారెడ్డిగారు క్రొత్తగా చెప్పవలసింది ఏమీ ఉండదు. తదుపరి చెప్పవలసిన అవసరం వస్తే చెప్పవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెంగారెడ్డిగారు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు. చెంగారెడ్డిగారూ మీరు ఏదయినా ఎక్స్‌ప్లెయిన్ చేస్తే బాగుంటుంది. మీ మీద యాస్పర్షన్స్ ఏమీ లేవు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు ఈ సంఘటనకు, యింత సమయం యిచ్చి, డిస్కషన్‌కు అవకాశం కల్పించారు. ఈ సంఘటన విషయంలో నాపైన కూడా ఆరోపణలు చేయడం దురదృష్టకరమైన విషయం.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ మీద ఆరోపణలు ఏమీ లేవండీ. సామరస్యంగా ఉండండని చెప్పడం జరిగింది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, మీరు కొంచెం ఓపికతో నేను చెప్పేది వినండి. నా నియోజకవర్గంలో కానివ్వండి, చిత్తూరు జిల్లాలో కానివ్వండి నా మాదిరిగా హరిజనులను అభిమానించే వారు ఎవరూ లేరని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి ఇంటరప్షన్స్, ఆహా, ఓహో అనడం వినిపించింది)

ఈ ఆహా, ఓహోలు నాకు తెలుసు. నేను ఎక్కువ మాట్లాడితే వారు (తెలుగుదేశం పార్టీ వారు) లేనిపోనివి పెడతారు, కనుక తక్కువే చెబుతాను. ఈ దుస్సంఘటన నిజంగా ఎంతో విచారకరమైన, దురదృష్టకరమైనటువంటిది. అధ్యక్షా, రజబ్ అలీగారు మిగతా గౌరవ సభ్యులు ఈ విషయంలో మాట్లాడారు. 13వ తేదీనాడు గౌరవ సభ్యుడు దాసుగారు వెళ్ళి వచ్చినప్పుడు, అక్కడ రాళ్ళు వేసుకున్నారు, వెళ్ళలేకపోయాను అని యిక్కడ, అసెంబ్లీలో నాకు 14వ తారీఖునాడు చెప్పారు. నేను యిమీడియేట్‌గా కంటాక్ట్‌చేస్తే, ఏదో చిన్న సంఘటన జరిగి, రాళ్ళు విసురుకోవడం జరిగింది. ఏమీ ప్రమాదం లేదని నాతో చెప్పడం జరిగింది. 15వ తారీఖునాడు ఒంటిగంట వరకు నేను అసెంబ్లీలోనే ఉన్నాను. రెండు గంటలకు నాకు ఫోన్‌చేస్తే నేను ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రిగారితో యిమీడియేట్‌గా మాట్లాడి, ఈ విధంగా సంఘటనలు జరిగాయి, వెళ్ళాలి అని చెప్పగా, 'తప్పకుండా వెళ్ళండి' అని వారు చెప్పారు. ఎక్స్‌గ్రేషియా విషయం అడిగినప్పుడు, కలెక్టర్‌గారితో సంప్రదించి, నిర్ణయం చేయుండని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కొంతమంది శాసనసభ్యులు నా మీద ఆరోపణలు చేశారు. నేను 16వ తేదీ ఉదయం అక్కడికి వెళ్ళిన తరువాత, కలెక్టర్‌గారు, నేను, అందరం కలిసి ముందు తిరుపతిలోని హాస్పిటల్‌కు వెళ్ళి, వారందరినీ పరామర్శించడం, గాయపడిన వారిని చూడడం, వారి బాధలను అర్థంచేసుకోవడం జరిగింది. తరువాత నగరికి వెళ్ళి అక్కడి హరిజనవాడకు వెళ్ళడం జరిగింది. అక్కడి పోలీసులు ఎవరినీ రానివ్వలేదు. నన్నూ, కలెక్టర్‌గారినీ మాత్రం రమ్మన్నారు. రెండు,

మూడు గంటలు వారితో మాట్లాడి, వారి బాధను అర్థంచేసుకోవడం, వారితోబాటు నేనూ బాధపడడం జరిగింది. తరువాత పోలీసు స్టేషనుకు వెళ్లి, అక్కడ హరిజన నాయకులను చాలా మందిని కలుసుకొని, గ్రామంలోని మిగతా వారిని కలుసుకొని ఒక పీస్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధమైన దురదృష్టకరమైన సంఘటన జరుగకూడదు, కానీ జరిగింది. ఈ విధంగా జరగడం మంచిదికాదు అని నేను చెప్పడం, పీస్ కమిటీని ఏర్పాటు చేయడం, సామరస్యభావనతో అందరూ, హరిజనులూ బాధపడడం జరిగింది. కొంతమంది మిత్రులు నేను రాజీపరచడానికి వెళ్లానని చెప్పారు. రాజీ కూడా కావచ్చు. అక్కడ ఉద్రిక్తత ఏర్పడకుండా, పరిస్థితులు విషమించకుండా, నగరిలో ప్రశాంత వాతావరణం ఏర్పరచడానికి యిదంతా చేయవలసి వచ్చింది. సంఘటన చిన్నదైనా, గోరంతలు కొండంతలు చేయడం జరిగింది. ముందు చిన్న సంఘటనతో గొడవలు మొదలై, చిలికి చిలికి గాలివాన మాదిరిగా తయారయింది. సామరస్యత ఏర్పరచిన తరువాత, ఈ విధమైన దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయి అని ముఖ్యమంత్రిగారికి తెలిపి, అధికారులను బదలీ చేయాలని కోరడం జరిగింది. అధికారులను బదిలీ చేయడం కూడా జరిగింది. కానీ ఆ తరువాత కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అక్కడకు వెళ్లి, రాజకీయం అయినట్టి ఒక కలర్ దానికి యిచ్చి, వారు ఒత్తిడిచేసి, హరిజనులను ప్రోత్స హించి వారికి రూ. 20 వేలు, రూ. 25 వేలు, రూ. 30 వేలు యిస్తామని వారందరికీ చెప్పి....

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– మెజిస్టీరియల్ ఎంక్వయిరీ విషయం చెప్ప మనండి. అధ్యక్షా, మాకూ అవకాశం యివ్వాలి. అపోజిషన్ మెంబర్స్‌గా మాకూ రెస్పాన్సి బిలిటీ ఉంది. మేమూ మాట్లాడాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– ముందు వారిని చెప్పనివ్వండి. తరువాత, మీరు చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మీరు మాట్లాడినప్పుడు, మధ్యలో మేము మాట్లాడినామా? మీరు మాత్రమే మగాళ్లా? మేము మనుషులం కాదా?

(ఇంటరప్షన్స్)

ఇదంతా ఏమి తమాషా?

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– దయచేసి అందరూ కూర్చోండి. ఎవరూ మధ్యలో యింట రప్ట్ చేయవద్దు.

(1) చిత్తూరు జిల్లా నగరిలో పోలీసు కాల్పుల గురించి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ రోజు ఈ ప్రతిపక్ష నాయకులకు, ప్రత్యేకంగా చంద్రబాబునాయుడు, ముద్దుకృష్ణమనాయుడుగార్లకు హరిజనుల మీద ఎందుకు అభిమానం పుట్టిందో నాకు అర్థం కావడంలేదు. ముద్దుకృష్ణమనాయుడు మా ఊరి సర్పంచ్‌ని *** సంఘటన ఆయనకు గుర్తు చేస్తున్నాను. దానికి సమాధానం ఏమి చెబుతారో చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- కారును ఎటాక్‌చేస్తే....

(శ్రీ ఆర్. చెంగారెడ్డి మాట్లాడడానికి ప్రయత్నిస్తూ నిలబడే ఉన్నారు)

Mr. Deputy Speaker:- I request the Minister to confine to the subject only.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- వాళ్ళు రెచ్చగొడుతూ ఉంటే ఏమి చేయాలి? ఉన్న విషయాలు చెబుతూ ఉన్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- దొంగసారా పంపించి డబ్బులు తీసుకున్న విషయం నాకూ తెలుసు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారిని కంప్లీట్ చేయనివ్వండి. మీకూ అవకాశం యిస్తాను.

Sri K. Vidyadhara Rao:- I can raise the Point of Order at any time.

Mr. Deputy Speaker:- What is your Point of Order?

Sri K. Vidyadhara Rao:- The Hon'ble Minister had made a personal allegation. An allegation cannot be made without a notice given to you. I request you Sir, please expunge those words or give us an opportunity to reply to that allegation. Please give your ruling.

*** Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker:- I will give my rulling whether to expunge those words or to give an opportunity to your Members to speak on this subject.

శ్రీ కె. విద్యాధరరావు:- తమకు యిది న్యాయం కాదు. మంత్రిగారు తమ కాళ్ల మీద నిలబడి ఎలిగేషన్ చేశారు. ఎక్స్‌పంజ్ అయినా చేయండి. లేదా, మా సభ్యులకు కూడా అవకాశం యివ్వండి. అభియోగం చేయకుండానే, అభియోగం చేశారని అంటూ ఎక్స్‌ప్లెయిన్ చేశారు. మీరు అందుకు వారికి అవకాశం యిచ్చారు. వారు ప్రత్యక్షంగా ఆరోపణ చేశారు కనుక మా సభ్యులకు కూడా అవకాశం యివ్వండి.

---

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, ఎక్స్‌పంజ్ చేయడమా, మీ సభ్యులకు కూడా అవకాశం యివ్వడమా, ఇందులో ఏదో ఒకటి నేను చూస్తాను. ముందుగా వారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి ఉపన్యాసం ముగిశాకే చెప్పండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రతిపక్షంలో వున్న గౌరవసభ్యులు చెప్పినదానితో నేనూ ఏకీభవిస్తున్నాను. ఇంతకుముందు జరిగిన సంఘటనలలో ఎంతమంది హరిజనులు చనిపోయారో, ఒక్కసారి చూస్తే తెలుస్తుంది. ఇదేనా వారి సంస్కృతి? మేము ఎప్పుడూ హరిజనులకు బలహీన వర్గాలకు అండగా వున్నాము. ప్రతిపక్ష సభ్యులందరినీ రమ్మనండి. చిత్తూరు జిల్లాలో ఎవరైనా నా మీద ఆరోపణలు చేసినా, అపోహపడినా, నిందలువేసినా, నేను రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా వున్నాను.

(అధికారపార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

లేకపోతే వారు క్షమాపణ చెప్పవలసి వుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు రూలింగు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొసీడింగ్స్ కానివ్వండి. నేను చెబుతాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇప్పుడు వారు ఇంకొకటి అడిగారు. ఎక్స్‌పంజ్ చేయమన్నారు. లేకపోతే సమాధానం ఇవ్వమన్నారు. దాని మీద నోటీసు కూడా ఇస్తాము. రేపు వారిని సమాధానం చెప్పుకోమనండి చూద్దాం.

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వెంగారెడ్డిగారు ముద్దుకృష్ణమనాయుడుగారిని ఉద్దేశించి చేసినటువంటి *** అన్న మాటను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. నోటీసు లేకుండా ఇటువంటి తీర్మానాలు చేయకూడదు కాబట్టి రికార్డుల నుంచి తొలగిస్తున్నాను.

శ్రీ ఎన్. గణపతిరావు (నాగారం):– అధ్యక్షా, అధ్యక్షా.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ పేరు లేదు. దయచేసి కూర్చోండి. హరిజనులు 40 మంది ఉన్నారు. అందరికీ ఎట్లా ఇస్తాను. కూర్చోండి. మినిష్టరుగారు రిప్లయి ఇవ్వవలసి ఉంది. వారు రిప్లయి ఇవ్వబోయే ముందు నేను ఒక సూచన చేస్తాను. కాన్సెస్ ఆఫ్ ది హౌస్, బోత్ సైడ్స్ కూడా ఎక్స్‌గ్రేషియా పెంచితే బాగుంటుంది అని చెప్పారు. అది చూడండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమరి సలహాను తప్పకుండా దృష్టిలో ఉంచుకొని దానిని పరిశీలన చేస్తాము. I cannot announce it right now. Definitely I will consider it. ఇప్పుడు గౌరవ సభ్యులు ఏమన్నారంటే – ఎలాంటి వార్నింగ్ ఇవ్వకుండా, ఎలాంటి ఇదీ చేయకుండా వారి మీద ఫైరింగ్ చేసారని చెప్పారు. According to the information what I have with me, first lathicharge was done. Then the police opened fire in the air which proved to be futile.

(Interruptions)

We have got the record with us. Then only the fire was opened.

This is the information, I had. But the Magesterial enquiry will go on. In case, this information that has been given to us, is found to be false, definitely stringent action will be taken against those who have given wrong information. The findings of the Magesterial Enquiry will be implemented in letter and spirit. వారు ఎక్స్‌గ్రేషియా విషయంలో ఒక్కొక్క సభ్యుడూ డబ్బును పెంచేది చూస్తుంటే మా దగ్గర హైదరాబాదులో ఒక చిన్న సామెత ఉంది. అది గుర్తుకి వస్తోంది. "బజార్‌కీ హాల్వేకీ దూకాన్‌కీ నామ్‌కీ ఫాతే" అన్నట్లు, ఎవరిదండీ ఇది నాకు అర్థం కావడంలేదు.

(అంతరాయం)

---

*** Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker:- No interruptions Please. Let him complete.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎక్స్‌గ్రేషియా సంగతి చెప్పారు. ఖచ్చితంగా కన్సిడర్ చేస్తాము. 20 వేలని ఒకరు, 50 వేలని ఒకరు లక్ష అని ఇంకొకరూ అన్నారు. ఇంకొకరు ఎక్కడికి పోతారో అర్థం కావడంలేదు. ఏది ఏమయినా కానీ తమరి దగ్గర నుంచీ

(అంతరాయం)

I appeal the Members to maintain the dignity of the House and see that the proceedings are conducted without any interruption.

శ్రీ ఎన్. గజపతిరావు:- అధ్యక్షా, హరిజనుల.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి మీరు కూర్చోవాలి. హరిజనులు 40 మంది ఉన్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నా మనవి ఒక్కటే. తమ వైపు నుంచీ సలహా వచ్చింది. చైర్ నుంచీ సలహా వచ్చింది కాబట్టి తప్పకుండా మీరు ఇచ్చిన సలహాను డెఫినెట్‌గా కన్సిడర్ చేస్తాము. తప్పకుండా కన్సిడరేట్‌గానే ఉంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. మేము అడిగిన దానికి సమాధానం రాలేదు.

Mr. Deputy Speaker:- We have already spent one hour. It was discussed in all angles. It is over.

Sri B. Bal Reddy:- Mr. Deputy Speaker Sir.....

(All the T.D.P. Hon'ble Members Rose to Speak)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిష్టర్ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. దయచేసి కూర్చోండి. హౌస్‌ను ఆర్డర్‌లోకి రానివ్వండి. చైర్ నుంచీ రెండు విషయాలు చెబుతాను. మనకు ఈ రోజు 304 లు రెండూ, రూల్ 74 లు రెండూ ఉన్నాయి. వాటిని ఆపుచేయడం భావ్యం కాదు. రెండవది – స్టాట్యుటరీ ఆబ్లిగేషన్, అప్రాప్రియేషన్ బిల్ ఇవన్నీ ఉన్నాయి. వోట్ ఆన్ అకౌంట్ కంపల్సరీ. ఎంత పెద్ద ఇస్యూ అయినా ఇంతకంటే ఎక్కువ టైం ఈ హౌసులో ఇవ్వడం భావ్యం కాదు. దయచేసి ఇంతటితో ఆపండి. మళ్లీ ఏదయినా సందర్భంలో

ఇంతకంటే ఎక్కువ మాట్లాడవద్దు.

I earnestly appeal all the Members, all the Floor Leaders, let us stop here. Please co-operate with me. We will create another forum sometime later. దాని మీద చర్చ వద్దు. ప్లీజ్ కోఆపరేట్ చేయండి.

(అంతరాయం)

చైర్ నుంచి రిక్వెస్టు ఉన్న తరువాత కూడా ఆర్డర్‌లోకి రాకపోతే ఎట్లా? దానిని గోకితే మళ్లీ మీద పడుతుంది. ప్లీజ్ co-operate with me. Let us take No. 2 item of 304.

---

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అధ్యక్షా...

మిష్టర్ స్పీకర్:– ఇక దానిమీద చర్చ వద్దు. ఇంక వేరే ఏదయినా సందర్భం క్రియేట్ చేద్దాము. అట్రాసిటీస్ ఆన్ హరిజన్స్ వేరే సందర్భం క్రియేట్ చేద్దాము.

శ్రీ ఎన్. గణపతిరావు:– అధ్యక్షా....

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:– ఏమీ వినపడడం లేదు. మీరు ఈ విధంగా మాట్లాడడంవల్ల ఏమీ లాభంలేదు.

శ్రీ ఎన్. గణపతిరావు:– మదనపల్లిలో గొలికొండ దోపిడీ విషయంలో ఒక కమ్మ కులస్థునికి 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో నగరిలో ఒక హరిజనుడు చనిపోతే 10 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా మాత్రమే ఇచ్చారు. దీనికి కులమే ప్రాతిపదికగా తీసుకొన్నారా అని అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి చప్పట్లు)

(అంతరాయం)

శ్రీ టి. పెంచలయ్య:– సార్, సార్.....

మిష్టర్ స్పీకర్:– పెంచలయ్యగారు మీరు దయచేసి కూర్చోండి. ఆ ఇష్యూ మీద చర్చ వద్దు. ఎక్కడ ఉన్న దానిని అక్కడనే ఉంచండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– నేను చర్చలోకి వెళ్లడంలేదు. నా వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:– నో, నో. ఇక్కడ ఒక లిమిట్ ఉంటుంది.

Now the House is adjourned for Tea-break.

(The House then adjourned at 12.12 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12–30 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

**రూల్ – 304 క్రింద సభా దృష్టికి తెచ్చిన విషయము: పాత్రికేయులకు బచావత్ తీర్పును అమలు జరుపుట గూర్చి**

Mr. Speaker:- Let us sit one hour more and finish today's Business.

There is one more motion u/r 304. It is on Batchawat Award. Unfortunately, it was postponed three times. So, let us take up the motion on Batchawat Award, in right earnest. The Award has already been given, but the implementation is delayed. First, Mr. Santosh Reddy will speak.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు):– అధ్యక్షా, ప్రజాస్వామ్య దేశాలలో పత్రికలు ప్రముఖపాత్ర వహించడమే గాకుండా సమాజములోని కుళ్ళును బహిర్గతంచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడుతారనే విషయము వేరే చెప్పవలసిన అవసరం లేదు. అలాంటి పత్రికలలో పనిచేసే జర్నలిస్టు, నాన్‌జర్నలిస్టు ఎంప్లాయిస్‌కు వుండే చాలీ చాలని వేతనాలను దృష్టిలో వుంచుకొని కేంద్ర ప్రభుత్వము 1989 ఆగస్టు 31 నాడు బచావతు ఎవార్డును ఆధారం చేసుకొని ఒక నోటిఫికేషను యివ్వడం జరిగింది. మినమం వేజెస్ యింప్లిమెంటు చేయాలని అప్పుడు ఉండే ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీగారి నేతృత్వములోనే ప్రభుత్వము నోటిఫికేషను జారీచేసి ఏడు మాసాలు అయినా యింతవరకు ఆ బచావతు ఎవార్డు అమలు జరపకుండా మేనేజ్‌మెంట్సువారు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇక్కడ పైన గ్యాలరీలో కూర్చున్నవారు మాత్రమే పాత్రికేయులు అనుకుంటున్నారేమో – కాని యీ రాష్ట్రములో–ప్రత్యేకంగా, గ్రామీణ ప్రాంతాలలో – రాష్ట్రమంతటా ఉండే పాత్రికేయులు, పాత్రికేయులు కానటువంటి ఎంప్లాయిస్ మొత్తం సుమారు 20 వేల మంది ఉన్నారనే విషయము తమ దృష్టికి తెస్తున్నాను. ఆ 20 వేల మంది కార్మికుల జీవితాలతో చెలగాట మాడుకునే మేనేజ్‌మెంట్సువారిని అనేక సందర్భాలలో రాష్ట్రప్రభుత్వం – కేంద్ర ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్న తరువాత – రెండు మూడు పర్యాయాలు – కమీషనరు దగ్గరకు పిలిచి, మంత్రిగారి వద్దకు పిలిచి – మేనేజ్‌మెంటు పక్షానా కొంత మందిని, పాత్రికేయుల పక్షనా కొంత మందిని పిలిచి – ద్వైపాక్ష సమావేశమును ఏర్పాటు చేస్తే, మేనేజ్‌మెంటు తరఫున బాధ్యతగల వ్యక్తులు ఎవరూ రాకుండా అక్కడ పనిచేసే అసిస్టెంటు మేనేజరో లేక పోతే ఎవరో బాధ్యతలేనివారు ఆ మీటింగు ఎటెండ్ అయి, కార్మికులకు చేయవలసిన

లాభము చేయకుండా, కావాలని నిర్లక్ష్య వైఖరి అవలంభించి, అన్యాయం తలపెట్టారు. లోడగ, నేను ఒకసారి పత్రికలో చూశాను. మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిగారు ఒక ప్రకటన చేశారు. రాష్ట్రములో ఉండే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యొక్క విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని కేబినెట్ సబ్ కమిటీ వేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారము చేస్తామనేటటువంటిది చూశాను. నేను డిమాండు చేస్తున్నాను. కేబినెట్ సబ్ కమిటీవేసి వారి సమస్యలు పరిష్కారం చేస్తారా? అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏవిధంగా అన్యాయము చేస్తున్నారంటే, మీ దృష్టికి తెస్తున్నాను. వారిని పార్ట్‌టైమ్ కరస్పాండెంట్సుగా పిలవాలి. కాని వారిని ఆ విధంగా పిలవకుండా, వారికి వివిధ పేర్లుపెట్టి, స్ట్రింజర్స్ అని న్యూస్ వెండర్స్ అని పెట్టి చాలీచాలని జీతాలు యిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. వారికి అవసరమైన స్పెషల్ యిండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసి వారి సమస్యలు పరిష్కారం చేయాలి. మొన్న చూశాను – కేంద్ర ప్రభుత్వములో ఉండే కేంద్ర కార్మికశాఖ మంత్రి పాశ్వన్‌గారు ఒక ప్రకటన చేశారు – రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే విధంగా చూస్తామన్నారు. చూడడం కాదు, కేంద్ర ప్రభుత్వానికి కార్మికులపట్ల జర్నలిస్టులపట్ల చిత్తశుద్ధి ఉంటే – యాజమాన్యానికి బుద్ధిచెప్పాలంటే – యాజమాన్యం దిగివచ్చి కార్మిక సంక్షేమం చేపట్టాలంటే – వారికి యిచ్చే న్యూస్‌ప్రింటును ఆపుదలచేస్తేగాని యాజమాన్యం దిగిరాదని మనవిచేస్తున్నాను అలాగే అడ్వర్టయిజ్‌మెంట్సు యివ్వకండి. అప్పుడు వారు చర్చలకు వస్తారు. జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్టు ఎంప్లాయిస్‌కు న్యాయం జరుగుతుంది. ఇక్కడ ఉన్న కార్మికశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడం, స్పెషల్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను పార్ట్‌టైము కరస్పాండెంట్సు కొరకు ఏర్పాటుచేసి జర్నలిస్టులకు, నాన్‌జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, బచావతు ఎవార్డు వచ్చి 8 నెలలు గడచి పోయినవి. స్టేటు గవర్నమెంటు మీద యిప్పుడు బర్డన్‌పెట్టారు యీ ఎవార్డును అమలు చేయడానికి – లేబరు డిపార్టుమెంటు మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద – సుమారు పదివేల మంది జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టులు యీ బచావతు ఎవార్డు క్రిందకు వస్తారు. మఫిసిల్స్‌లో ఉన్న 4 వేల మందికి ఏవో పేర్లు పెడుతున్నారు. వారు కూడా ఉన్నారు. ఈ బచావతు ఎవార్డు అమలుచేసి మన రాష్ట్రములో ఉన్నటువంటి అనేక పెద్ద పత్రికలవారు ఒక్క రూపాయ కూడ జర్నలిస్టులకు చెల్లించలేదనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. బ్రిఫోర్స్ పే చేసినట్టుగా సంతకాలు తీసుకొని, వారికేమో యివ్వకుండా దాని నుండి తప్పించుకునే పెద్ద ప్రయత్నం జరుగుతోంది. పెద్దపెద్ద పత్రికలవారు, జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టుల కొరకు యిచ్చినటువంటి ఆ ఎవార్డును అమలు చేయడానికి ప్రభుత్వం స్ట్రింజంట్ యాక్షను తీసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలి, లేబరు డిపార్టుమెంటు కూడా తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం న్యూస్‌ప్రింటు ఆపవచ్చు. అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇవ్వడమనేది మీ చేతులలో ఉంది. గవర్నమెంటు యొక్క ఆర్డరును ఇంప్లిమెంటు చేయడానికి మీరు చిత్తశుద్ధితో ప్రయత్నంచేస్తూ ఉంటే వారు ఇంప్లిమెంటు చేయడానికి ఇష్టపడకపోతే అడ్వర్‌టైజుమెంట్సు ఆపే పరిస్థితులలో ప్రయాణంచేస్తే మీ మాట వినడానికి అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వారిని గ్రామీణ కాంట్రిబ్యూటర్సు అనే

పేరు చెబుతున్నారు. ఆ విలేఖరుల గురించి చాలా చర్చలు జరిగిన తరువాత మన చీఫ్ మినిస్టరుగారు ఒక సబ్‌కమిటీని వేస్తామని అన్నారు. ఆ సబ్‌కమిటీ వేసారా, లేదా? వేస్తే సభ్యులెవరు? ఆ సబ్ కమిటీ ఏమని ఫైండింగ్స్ ఇచ్చింది? ఇన్ని మాసాలు జరిగిన తరువాత సబ్‌కమిటీ వేయడానికి ఇంత టైమ్ ఎందుకు కావలసి వచ్చింది? ఏమైనా కమిషను వేయండి. లేకపోతే ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయండి. ఈ బచావత్ అవార్డును ఇంప్లిమెంటు చేయనివారిని ఆ కమిషనుకు లాగడానికి మీరు కమిషనును అయినా ఏర్పాటు చేస్తే ఎక్స్‌పిడైట్ చేయడానికి అవకాశం ఉంటుంది. 8 మాసాలు గడిచినా ఏమీ జరుగలేదు. ఇంకొక సంవత్సరం జరిగినా ఏమీ జరుగదు. పాలేకర్ అవార్డు వచ్చి 12 సంవత్సరాలు అయింది. 12 సంవత్సరాల తరువాత బచావత్ అవార్డు వచ్చింది. ఈ లాంగ్ స్పాన్ పిరియడ్‌లో ఏ అగ్రిమెంటు లేకుండా జర్నలిస్టులను, నాన్‌జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన పరిస్థితి మనం చూస్తున్నాము. తీరా అవార్డు వచ్చిన తరువాత కూడా కాలయాపన చేయడానికి, ఆలస్యం చేయడానికి ఎత్తుగడల రీత్యా పత్రికాయజమానులు లేబరు డిపార్టు మెంటుతో, వీలైతే ప్రభుత్వంతో కూడా మెతక వైఖరి అవలంభిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, దీనిని అమలు జరపాలని ఉంటే వెంటనే దీనిని ఇంప్లిమెంటు చేయడంకోసం పత్రికా యాజమాన్యాలమీద చర్యలు తీసుకునే వైపు ప్రయాణం చేయాలి. దీనికి ఏదైనా కమిషను వేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ వర్కింగు జర్నలిస్టులకు సంబంధించినటు వంటి బచావత్ అవార్డును అమలు చేయడానికి వెంటనే జోక్యం చేసుకోవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పినట్లు దేశంలో ఉన్నటువంటి వర్కింగు జర్నలిస్టులు తమ ఆర్థిక స్థితిగతులు మెరుగు పరచుకోనడానికి సంఘటితంగా పోరాటం సాగిస్తే 12 సంవత్సరాల క్రితం పాలెకర్ కమిటీని వేయడం జరిగింది, వారు తీర్పు ఇవ్వడం జరిగింది. పాలేకర్ అవార్డు ఇచ్చిన తరువాత ఈనాటి వరకు పాలేకర్ అవార్డులో పొందుపరచినటువంటి అంశాలను అమలు చేయకపోగా 1985లో బచావత్ వేజ్ బోర్డును కానిస్టిట్యూట్ చేయడం, వారు ఒక తీర్పు ఇవ్వడం జరిగింది. బచావత్ కమిటీని ఏర్పాటు చేసిన సందర్భంలో ఇప్పుడు సభ్యులు చెప్పినట్లు 1989 ఆగష్టు 31వ సెంట్రల్ గవర్నమెంటు నోటిఫై చేయడం జరిగింది. ఈ దేశంలో ఉన్నటువంటి పత్రికా యాజమాన్యం విధిగా బచావత్ అవార్డును అమలుచేసి తీరాలి లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో బచావత్ అవార్డు అమలుకోసం స్పష్టమైనటువంటి వైఖరితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుంది, ఏ యాజమాన్యం బచావత్ అవార్డు అమలులో సహకరించకపోతే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము, అవసరమైతే క్యాబినెట్ సబ్‌కమిటీ కూడా కానిస్టిట్యూట్ చేస్తాము అని స్పష్టంగా చెప్పారు. ఆవిధంగా చెప్పినప్పటికీ, 7 మాసాల కాలయాపన జరిగినప్పటికీ ఇంతవరకూ కార్మిక శాఖవారు చొరవ తీసుకొని, ప్రభుత్వం చొరవ తీసుకొని వేజ్ బోర్డు ఇచ్చిన తీర్పును పత్రికా యాజమాన్యంవారు అమలు చేసేటట్లు చూడలేకపోయారు. దీనికి నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. వెంటనే చర్య తీసుకోవాలి. బచావత్ అవార్డు అమలు

చేయడంకోసం ఈ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీతోపాటు కమిషను కూడా నియమించాలని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి జర్నలిస్టులు పూర్తి సమయం పని చేస్తారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి వర్కింగు జర్నలిస్టులతోబాటు మఫిసిల్ ఏరియాస్‌లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టుల యొక్క ఆర్థికస్థితిగతులు చాలా అధ్వాన్నంగా ఉన్న పరిస్థితులు ఉన్నాయి. వారు పూర్తి సమయం జర్నలిస్టులుగా ఉంటున్నారు. వారివృత్తిని పూర్తిగా వాడుకొంటున్న సందర్భంలో వారికి కేవలం నెలకు 100 రూపాయలు సంపాదన కూడా లేని స్థితిలో ఉన్నారు. ఇది చాలా విచిత్రమైన విషయం. మఫిసిల్సులో 4,500 మంది పని చేస్తున్నారు. బచావత్ అవార్డు పరిధిలోకి రానటువంటి మఫిసిల్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషను నియమించాలి. వారి సంక్షేమం పట్ల శాస్త్రీయ అవగాహనతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వం ముందు పెట్టి వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ కోరుతున్నది. దీనిపైన ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. పాలేకర్ అవార్డుకు, బచావత్ అవార్డుకు మధ్య 12 సంవత్సరాల కాలయాపన జరిగింది. రాష్ట్రంలో ఇప్పటికి ఒక్క యాజమాన్యం కూడా పూర్తిగా ఇన్‌టోటో బచావత్ అవార్డును అమలు చేయక పోవడం చాలా విచిత్రమైన, విచారకరమైన విషయం అని మనవిచేస్తున్నాను. ఇది ఆవేదనతో కూడిన అంశం, ఇది చాలా బాధతో కూడిన అంశం. దేశంలో జుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్‌లతోబాటు ప్రెస్‌ను కూడా నాల్గవ అంగంగా మనం గుర్తించాము. ప్రజాస్వామిక వ్యవస్థకు కాని ప్రజాస్వామిక మనుగడకు జరుగుతున్న ఉద్యమాలకు కాని పత్రికా విలేఖరులు ఎంతో త్యాగం చేసారు. అటువంటివారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి, న్యాయమైన, సమంజసమైన జీతభత్యాలు అందించడంలో మనమందరం భాగస్వాములం కావాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము. క్యాబినెట్ సబ్ కమిటీ కానిస్టిట్యూట్ చేయాలి, కమిషను ఏర్పాటు చేయాలి. లేబరు డిపార్టుమెంటు చర్యలు తీసుకోవాలి. అవసరమైతే అడ్వర్‌టైజ్‌మెంట్సును ఒక ఆయుధంగా వాడుకొని వర్కింగు జర్నలిస్టులకు న్యాయమైన జీతభత్యాలు ఇచ్చు కార్యక్రమం అమలు చేయడంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ పత్రికలు ఈవేళ ఏ స్థానంలో ఉన్నాయో మీకు తెలుసు. ప్రజలందరికీ కళ్ళు, చెవులు అన్నీ ఇవే అన్నట్లు ఉంది. రాష్ట్రంలో ఏమి జరుగుతున్నది, దేశంలో ఏమి జరుగుతున్నది ఎప్పటికప్పుడు మనందరి దృష్టికి తీసుకొని వచ్చే వార్తలు సేకరించవలసిన అవసరం వారికి ఉంది. గొడవలు జరిగినచోట గొడవలలోకి పోయి, అవసరమైతే దెబ్బలు తిని అయినా, కష్టం నష్టం అనుభవించి అయినా వార్తలు సేకరించి అందరికీ అందిస్తే పత్రికలు నడుస్తున్నాయని అందరికీ తెలుసు. ఈ పత్రికాధిపతులు కేవలం వారు తీసుకొని వచ్చిన వార్తలు ప్రచురించి వారికి కనీస వేతనాలు అమలు జరుపనటువంటి పరిస్థితి ఇంకొక వైపునుంచి ఉంది. దీనికి పరిశ్రమాధిపతులు, పత్రికాధిపతులు అలవాటు పడినారు. దీనినుంచి వారు ఎట్లాగ తప్పించుకోవాలని చూస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్నటువంటి ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు వారికి వేతనాలు పెరగడం లేదు. ఎప్పుడో ఒకసారి వారు ఆందోళనచేయగా ఇటువంటి కమిషనులు వేయడం–

బచావత్ కమిటీ లేకపోతే పాలేకర్ కమిటీలాంటి కమిటీలను వేసినప్పుడు వారు దేశం అంతా తిరిగి ఇదైతే ఉపయోగంగా ఉంటుందని ఈ అవార్డు అనేది ప్రకటించడం, ఆ అవార్డును అమలు చేయని పరిస్థితి ఏర్పడడం ప్రభుత్వం, ప్రజలు విచారించవలసిన అంశం. ప్రభుత్వం ఒకసారి దానిని ఆమోదించింది. సెంట్రల్ గవర్నమెంటే ఆమోదించిన తరువాత భారతదేశం అంతటా అమలు జరపాలి అన్నప్పుడు, అమలు జరగకుండా ఉండడానికి కారణం ఏమిటి, ఎందుకు అమలు చేయడం లేదనేది మీరు శ్రద్ధగా చూడవలసిన అవసరం ఉంది. ఇక్కడ మీరు తక్షణం క్యాబినెట్ సబ్‌కమిటీని వేయండి, వారు ఎలాగ తప్పుకుంటున్నారనే విషయం పరిశీలించండి. కమిషను వేసి లేబరు మినిస్టరు తీవ్రమైన చర్యలతో ముందుకు వెళితే తప్ప ఈ పత్రికాధిపతులు సులభంగా అమలు జరపరు. పరిశ్రమాధిపతులకు, పత్రికాధిపతులకు – ఈ ఇద్దరికీ ఒకటే అలవాటుఉంది. ఏమిటంటే – చట్టాలనుంచి ఎట్లాగ మినహాయింపు పొందాలో వారికి బాగా వెన్నతో పెట్టిన విద్యగా ఉంటున్నది. మంత్రులు అలాగే చూస్తూ కూర్చునేటటువంటి పరిస్థితి చేయబోకండి. వాళ్ళు ఎక్కడెక్కడ రంధ్రాలు పెట్టి అవతలకు వెళతారో దయచేసి జాగ్రత్తగా చూసి వాటిని మీరు అరికడితే ఈ సమస్య పరిష్కరింపబడుతుంది. ఎవరు అమలు చేయకపోయినా వారిమీద మీరు కొన్ని ఒత్తిళ్ళు తీసుకొని రావడానికి అవకాశం ఉంది. చట్టపరంగా మీరు చర్యలు తీసుకొనడానికి అవకాశం ఉంది. అందుకని మీరిచ్చే ప్రకటనలు కాని అదేవిధంగా ప్రభుత్వం వివిధ చర్యలద్వారా కాని వెంటనే అమలు జరిపించడానికి పూనుకోండి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి కూడా వివిధ పేర్లు పెట్టకుండా ఈ అవార్డులో చెప్పిన విధంగా ఇచ్చే ప్రయత్నం చేయండని మేము మా పార్టీ పక్షాన కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, దీనిలో నా పేరు లేకపోయినా మీరు అనుమతించినందుకు అభినందనములు తెలుపుతున్నాను. ఈ జర్నలిస్టులకు బచావత్ అవార్డు ఇంప్లిమెంటేషను కోసం సబ్‌కమిటీ వేసారు. శాసనసభలో చర్చకు రాకముందే ముఖ్యమంత్రిగారు దీనికి అంగీకరించినట్లుగా తెలిసింది. ఇదివరకు సబ్‌కమిటీలు కొన్ని సందర్భాలలో వేసారు. రిపోర్టులు సక్రమంగా రాని విషయం కూడా మనకు తెలుసు. నా ఉద్దేశంలో సబ్‌కమిటీతోబాటు మీరు చొరవ తీసుకొని హౌసు కమిటీ లాంటిది కాని, అందులో ప్రతిపక్ష నాయకులను ఇన్‌వాల్వుచేసి కాని జస్టిస్ వచ్చేటట్లుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. దానితో పాటు చాలామంది ఈ పత్రికలు నడుపుతున్న పెట్టుబడిదారులు గ్రామ స్థాయిలో ఉన్న విలేఖరులకు నామినక్లేచర్ సరిగ్గా ఉంచకుండా, ఆ విధంగా వారికి ఇవ్వాల్సిన సరైన జీతాలు ఇవ్వకుండా చేస్తున్నారు. ప్రభుత్వం తలచుకుంటే జర్నలిస్టులకు న్యాయం చేసే శక్తి ఉంది. ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ ఉంటాయి. ప్రభుత్వం దీని మీద వెంటనే చొరవ తీసుకుని ఈ రోజే ఒక ప్రకటన చేయాలి. సమాజానికి అవసరమైన సమాచారాన్ని వారు అందిస్తున్నారు. వారు ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురవడం మంచిది కాదు. ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, బచావత్ కమిటీ యొక్క నిర్ణయాలు అమలు జరిపే విషయం, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులకు ఉన్న సమస్యల గురించి గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తూ నా సాహార్దాన్ని వ్యక్తం చేస్తున్నాను. పత్రికల వారు ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణం బచావత్ అవార్డును అమలు చేసేందుకు

ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణం బచావత్ అవార్డును అమలు చేసేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

డా. పి. శంకరరావు (షాద్‌నగర్):– అధ్యక్షా, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు సుమారు 27 వేల పైన ఉన్నారు. ఈ బచావత్ అవార్డు వచ్చి ఎనిమిది నెలలు అయింది. పత్రికల యాజమాన్యాలు ఇంతవరకు అమలు జరుపకుండా ఆలస్యం చేస్తున్నందున ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని, ప్రభుత్వం నుంచి ఇచ్చే ఎడ్వర్‌టైజ్‌మెంట్స్, న్యూస్ ప్రింట్ ఆపివేసే చర్య తీసుకోవాలి. సబ్ కమిటీకి గాని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు గానీ ఈ సమస్య రిఫర్ చేసి, మీ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు వచ్చి, జర్నలిస్టులకు న్యాయం జరపాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఈ కథ ఎలా ఉందంటే వెనకటికి ఒక హరిదాసు .....

Mr. Speaker:– I am giving you an orderly House. Don't create any sort of disturbance and you also give me an orderly House.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:– హరిదాసు హరికథ చెపుతూ ఉల్లిపాయ తినద్దని చెప్పాడట – ఇంటికి వెళ్ళాక భార్య ఉల్లిపాయ లేకుండా భోజనం పెడితే, ఇదేమి ఉల్లిపాయ వేయలేదేమని అడిగితే, భార్య మీరు ఇందాక ఉల్లిపాయ తినద్దన్నారు కదా అందిట – దానికి ఆయన అది ప్రజలందరికి చెప్పాను గానీ నీకు కాదు అన్నాడుట. అట్లా ఉంది ఈ విషయం కూడా. పత్రికాధిపతులు ఇతరులను ఎండగట్టి, సిద్ధాంతాలు సూత్రీకరించి, వారి క్రింద ఉన్న ఎంప్లాయిస్‌కు బచావత్ అవార్డు అమలు జరపడం లేదు. సిద్ధాంతాలు వల్లిస్తూ ఇది మాత్రం చేయకుండా పోతున్నారు. గ్రామాలలో స్ట్రింగర్స్ అని పేరు పెట్టి, ఇక్కడ ఉన్న రిపోర్టర్లు జీతంలో మూడవ వంతు జీతం ఇవ్వాలని – స్ట్రింగర్స్, అకేషనల్ కంట్రిబ్యూటర్స్, న్యూస్ వెండర్స్ అని పేరు పెట్టి వారికి ఆ జీతాలు రాకుండా చేస్తున్నారు. బచావత్ అవార్డు అమలు జరపని యాజమాన్యాలు ఏమి ఆంధ్రప్రదేశ్‌లో? స్ట్రింగర్స్ అని పెట్టుకొన్న యాజమాన్యాలు ఏవి? మంత్రి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.వి. రంగారావు (హన్మకొండ):– అధ్యక్షా, నేను జర్నలిజమ్‌లో డిగ్రీ తీసుకొన్న విద్యార్థిగా కొన్ని రోజులు పత్రికలలో పని చేసిన అనుభవం నాకు ఉంది. తద్వారా వారి వృత్తితో సన్నిహిత సంబంధం ఉన్నందున కొన్ని సూచనలు చేస్తున్నాను. పత్రికాధిపతులు బచావత్ అవార్డు ఎట్లా తప్పించుకోవాలా అని ఆలోచించి, తమ సర్క్యులేషన్ తగ్గించి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి ఉదాహరణగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌ను చెప్పవచ్చు. మొత్తం దేశంలో 14,15 ప్రాంతాల నుంచి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించబడుతున్నది. కానీ వేతనాల విషయానికి వచ్చేప్పటికి ప్రతి రాష్ట్రంలో ఉన్న, ప్రతి ప్రాంతంలో ఉన్న ఆ ఒక్క ఎడిషన్ సర్క్యులేషన్ మాత్రమే పరిగణించి వేతనాలు చెల్లిస్తున్నది ఈ రాష్ట్రంలో ఎక్కడ నుంచి ప్రచురణ జరిగినా – మన రాష్ట్రానికి పరిమితమై చెపుతున్నాను – విజయవాడ నుంచి, విశాఖపట్టణం నుంచి, తిరుపతి నుంచి, హైదరాబాదు

నుంచి ఎక్కడ నుంచి ప్రచురణ అయినా పత్రిక మొత్తం సర్క్యులేషను పరిగణలోకి తీసుకుని వేతనాలు నిర్ణయించాలి. పత్రికాధిపతులకు కోపంవస్తే వెంటనే ఆ పత్రికా విలేఖరి మీద చర్యతీసుకుంటారు – ప్రభుత్వం అధికారి మీద చర్య తీసుకుంటే సస్పెండ్ చేస్తుంది..

Mr. Speaker:- Please show, if there are any ways and means to implement the Batchawat Award. There is the Award already, and as to what role the Government should play to implement it.

Sri P.V. Ranga Rao:- Sir, my submission is the moment the Management takes action on the Journalists, throughout the enquiry, 50% of his salary must be paid to the Journalists. ఏవిధంగా ప్రభుత్వం అధికారిని సస్పెండ్‌చేస్తే సగం జీతం ఇస్తారో అట్లా ఇవ్వాలి. వారి కుటుంబ సభ్యులకు అనారోగ్యంవస్తే తగిన బాధ్యత యాజమాన్యం మీద ఉండేట్లు అవకాశం కల్పించాలి. డి.పి.ఆర్.ఓ. నుంచి వేలాది, లక్షలాది రూపాయలు ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ క్రింద ఇస్తున్నాము రాష్ట్ర రాజధానిలో. కానీ జిల్లాలలో ఉండే పత్రికలను ఇవ్వడం లేదు. జిల్లా పత్రికలు జిల్లా వార్తల మీద ఆధారపడి ఉంటాయి. వారికి కూడా ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ ఇస్తే చిన్న పత్రికలు కూడా బ్రతకడానికి అవకాశం ఉంటుంది. అవార్డు వచ్చినప్పుడు ఒక జర్నలిస్టు ట్రిబ్యునల్‌కు వెళితే ఏమాత్రం ఆలస్యం జరగకుండా ఒక టైమ్ లిమిట్ పెట్టండి. రెండు, మూడు సంవత్సరాలు జాప్యం జరిగితే ఆ జర్నలిస్టు చచ్చిపోతాడు....

Mr. Speaker:- You want the encorcement of the Award by using the Government's influence. Is it?

Sri P.V. Ranga Rao:- Yes, Sir, and there should be some sort of time limit. I thank you for giving me this opportunity.

కార్మిక, ఉపాధికల్పన శాఖామంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్):– అధ్యక్షా, ఈ రోజు ఈ బచావత్ అవార్డు ఇంప్లిమెంటేషన్ గురించి గౌరవ సభ్యులు వారి యొక్క అభిప్రాయాలు చెప్పారు. ఈ బచావత్ కమీషన్ విషయంలో 31-8-89న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆ నోటిఫికేషన్ జారీచేసిన వెంటనే నవంబరులో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ బచావత్ అవార్డును అమలుచేయడానికి పూనుకున్నది. ఆ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే లేబర్ కమీషనర్ డిప్యూటీ లేబర్ కమీషనర్లకు, అసిస్టెంట్ లేబర్ కమీషనర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వెంటనే బచావత్ అవార్డు అమలు చేయాలని. అయితే ఎనిమిది నెలలు ఆలస్యం అయిపోయింది ఈ బచావత్ అవార్డు అమలు చేయలేదు అని గౌరవ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి దీనిని జర్నలిస్టులకు అమలు చేయాలనే ఉంది. యాజమాన్యాలు ఎలాంటి అవరోధాలు కల్పించినా ఏమాత్రం వెనక్కుపోయే

ప్రసక్తిలేదు. దీనిని ఖచ్చితంగా అమలుచేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వం ఉంది. ఈ బచావత్ కమీషన్‌ను యింప్లిమెంటు మేము అనుకున్నప్పుడు వెంటనే కొంత మంది దాదాపు 6 మంది యాజమాన్యం వారు పార్షియల్‌గా అగ్రిమెంటు కుదుర్చుకున్నారు. మిగిలిన వారు కోర్టుకు వెళ్ళినారు. వారు హైకోర్టులో, సుప్రీంకోర్టులో రిట్ పిటిషను ఫైలు చేసినారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సుప్రీంకోర్టు వెంటనే అన్ని కేసులను తెప్పించుకుని 30–1–1990న యింటీరియం ఆర్డరు జారీచేసినారు. 1–1–1988 నుంచి జనవరి 1990 వరకు ఉన్న ఎరియర్స్ అన్నీ ఏప్రియల్ 30వ తేదీ వరకు యివ్వాలని చెబుతూ....

మిస్టర్ స్పీకర్:– మినిస్టరుగారూ మరల చెప్పండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– యాజమాన్యంవారు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీంకోర్టువారు అన్ని కోర్టులలో ఉన్న కేసులను తెప్పించుకుని వాటికి యింటీరియం ఆర్డర్స్ పాస్‌చేసి జడ్జిమెంటు యిచ్చినారు. 1–1–1988 నుంచి జనవరి 1990 మధ్యకాలంలో యీ ఎరియర్స్‌లో 50 పర్సంటు 3 నెలల కాలంలో చెల్లించాలని ఆదేశాలు యిచ్చినారు. కనుక ఆ యాజమాన్యంపై జడ్జిమెంటు యిచ్చేవరకు, వీరిని ప్రాసిక్యూట్ చేయకూడదని స్ట్రిక్టు ఆర్డర్సు యివ్వడం జరిగింది. దానివల్ల ప్రాసిక్యూట్ చేసే హక్కులేదు. మొన్న మార్చి 20న హియరింగ్ పెట్టినారు. దానిని కూడా జూన్, జూలైలో పోస్టింగు చేస్తారని తెలిసింది. ఈ ఆర్డరును దృష్టిలో పెట్టుకుని వారిని ప్రాసిక్యూట్ చేయడానికి లేదు. అయినా కాని వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలోని సెక్షన్ 17 క్రింద వారికి బకాయి ఉన్న ప్రైకంపొందిన ఉద్యోగులు సంబంధిత అధికారిక దరఖాస్తు చేసుకోవచ్చును. మాకు సమస్యలు ఉన్నాయి. పార్ట్‌టైము జర్నలిస్ట్సు గురించి చెప్పినారు. వీరు అప్పాయింట్ అయ్యేముందు మేనేజ్‌మెంటు అగ్రిమెంటు కుదుర్చుకుంటున్నారు. సంతకాలు పెడుతున్నారు. ఈ జర్నలిస్ట్సుకు యిచ్చే వేతనంలో 3వ వంతు వారికి జీతాలు యివ్వాలని ఉంది. దీనిని వారు దృష్టిలో పెట్టుకుని మేము జర్నలిస్టులము కాము, మేము పార్ట్‌టైము చేస్తున్నాము. పార్ట్‌టైము జర్నలిస్టులము అని స్ట్రింగర్సులమని, ఒకేషనల్ కంట్రిబ్యూటర్స్ అని యజమానులు దగ్గర కంట్రిబ్యూషన్ తీసుకుంటున్నారు తప్ప జీతాలు తీసుకోవడం లేదని, యిది జర్నలిస్టుల వృత్తికాదు అన్నప్పుడు ఏవిధంగా చర్యతీసుకోవలసి ఉంటుందో ఆలోచించాలి. అయితే దీనిని దృష్టిలో పెట్టుకుని మేము ఒక ట్రైపార్టైట్ కమిటీని వేసినాము. అందులో Labour Commissioner is the Chairman. Four Government officials and five representatives of managements. The Joint Commissioner of Labour is the Secretary and Convenor. Director of Information and Public Relations and Cultural Affairs is Member. Representatives of employer's establishments: A nominee of each of Indian Express and Andhra Prabha group, Andhra Jyothi, Deccan Chronicle and Andhra Bhoomi, Eenadu and Newstime Group and Siasat. Representatives of Working Journalists and Non-working Journalists Unions: Sri K. Srinivasa Reddy, General Secretary, APUWJ,

Sri P.A. Rama Rao, President, Hyderabad Unit of APUWJ, Sri A. Prabhakar Rao, Secretary, IFWJ and a nominee of A.P. Newspaper employees union coordination committee. వీరు యీ కమిటీ సభ్యులుగా ఉండి యీ మధ్యనే, 4,5 మీటింగులు కండక్టు చేసినట్లు తెలిసింది. యాజమాన్యం వారు చేసిన సూచనలు వినలేదని తెలసింది. దీనిని దృష్టిలో పెట్టుకుని మా ప్రభుత్వానికి ఉన్న యిబ్బందులు కూడా చెప్పినాను, అయినా కాని యీ జర్నలిస్టుల గురించి మేము ఏమీ చేయలేకపోయినాము. దీనికి యిండస్ట్రియల్ ట్రిబ్యునల్ కమిటీని ఒకటి కానిస్టిట్యూట్‌చేసి ప్రాసిక్యూట్ చేయడానికి అవకాశం ఉందని సభ్యులు చెప్పినారు. దీనికి క్యాబినెట్ సబ్ కమిటీని ఒకటి ఏర్పాటు చేసి తద్వారా యీ సమస్యను పరిష్కరించ డానికి ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. మేము క్యాబినెట్ సబ్ కమిటీని వేయడానికి ఒప్పుకుంటున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దీనిని యిదివరకే ఒప్పుకున్నారు? దీనిని ఎప్పటిలోపల వేస్తారు చెప్పమనండి?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేను పేర్లు అడిగినాను.

Mr. Speaker:- I have taken out of the way this issue. You can give any suggestion. No clarification.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు ఏమి అంటున్నారంటే దీనిని అమలుజరపలేము. యిటువంటి యిబ్బందులు వచ్చినాయన్నారు. యీ న్యూస్‌ప్రింట్ ప్రింట్‌కు సంబంధించి సమస్యలు ప్రభుత్వమే వత్తిడితెచ్చి దీనిని కొంత అమలుజరుపవచ్చును కదా? ఎందుకు అమలుజరపరు?

Sri P. Indra Reddy:- According to the Working Journalists, any settlement in violation of the award is void. Against the Award some managements are settling the issue. It is not correct. It should not take place. The Minister should instruct the managements.

శ్రీ పి. చిత్తరంజన్‌దాస్:- గౌరవసభ్యులు చెప్పినట్లు యీ న్యూస్‌ప్రింట్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు సంబంధించింది. మాకు సంబంధంలేదు.

(యింటరప్షన్)

కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినామని చెప్పినాము. కేబినెట్ సబ్ కమిటీ వీటిని పరిశీలిస్తుంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఈ బచావత్ ఎవార్డును ఛాలెంజ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతమంది యాజమాన్యంవారు సుప్రీంకోర్టుకు వెళ్ళినారు? బచావత్ ఎవార్డు అమలు చేయడానికి యిబ్బంది ఏమిటి?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- ఈ అవార్డు అమలుచేయాలనే ఉద్దేశ్యం ఉంది. కాని వారు కోర్టుకు పోయినారు. వారిని ఆపలేము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- కోర్టుకు ఒకరిద్దరు వెళ్ళినారు. దీనిని అమలు చేయవచ్చును కదా?

మిస్టర్ స్పీకర్:- కోర్టుకు ఎవరెవరు పోయారు?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- సుప్రీంకోర్టు యిచ్చిన ఇంటరిమ్ ఆర్డరులో పర్టిక్యులర్ No prosecution shall be launched until these cases are disposed off.

మిస్టర్ స్పీకర్:- ఎవరెవరు పోయినారు కోర్టుకు....

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్పు వెళ్ళింది.

మిస్టర్ స్పీకర్:- తక్కిన వారు.....

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- మా దగ్గర - సరిగా లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఆంధ్రప్రదేశ్‌లో ఏ యాజమాన్యం సుప్రీంకోర్టుకు పోలేదు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్పు ఆంధ్రప్రదేశ్‌కు చెందినది కాదు. ఢిల్లీకి సంబంధించినది. The Minister is misleading the House. It is too much.

Mr. Speaker:- As far as the information available with the Minister, only one management has gone.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- మాకు ఉన్నటువంటి సమాచారం. సుప్రీంకోర్టు ఆర్డరు ప్రకారం చెబుతున్నాను. సభ్యులకు కాపీ పంపుతాను.

శ్రీ రామచంద్రారెడ్డి:- కొన్ని పేపర్ల యాజమాన్యం బచావత్ కమిటీ రికమెండేషన్సు అమలు చేయడం లేదు. అట్లాగ అమలుచేయని యాజమాన్యాలు ఎన్ని? పార్షియల్‌గా అమలు చేసేవి ఎన్నో వాటి పేర్లు గౌరవ సభ్యులకు మంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- మొత్తం 44 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఉన్నాయి. అందులో 6 మాత్రము అమలు చేస్తున్నాయి. హిందూ, పి.టి.ఐ., యు.యన్.ఐ., సియాసత్,. మున్సిఫ్, ఆంధ్రజ్యోతి పూర్తిగా అమలు చేస్తున్నాయి. పర్షియల్‌గా అమలు చేసేవి; డక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఉషోదయ పబ్లికేషన్స్ - ఈనాడు, న్యూస్‌టైము, ఉదయం, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - పార్షియల్‌గా ఇంప్లిమెంటు చేస్తున్నారు, ఆ విధంగా ఎగ్రిమెంటు జరిగింది.

**Sri P. Nageshwara Rao:-** Sir, you are kind enough to give some more time to this. You can give direction. We are not satisfied.

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు):- నగరిలో యింత జరిగినా దాని మీద చర్చ మానుకుని పత్రికా విలేఖరుల యొక్క సమస్యలను చర్చించాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా చేస్తే మంత్రిగారు యిచ్చిన సమాచారం అసమగ్రంగా ఉంది. పోస్టుపోనుచేసి - అవసరమైతే చీఫ్ మినిష్టరుగారికి రిఫరు చేసి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నదో రేపు హౌస్‌లో చెప్పమనండి. ఫ్లోరు లీడరు, ప్రతిపక్ష నాయకులు సజెషన్సు యిచ్చారు. రేపు యీ ప్రభుతము ఏమి చేస్తుందో విధాన ప్రకటన చేయండి. ఈలోగా వేసిన సబ్ కమిటీ చేసిన దానినిఅంతా విచారించి ఏమి చేయాలో ఆలోచించండి. దానితో తెలిసిపోతుంది. లేకపోతే క్లియరుగా లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము అడిగిన వివరణకు సమాధానం రాలేదు. 48 పత్రికలు ఉన్నాయని చెప్పారు. బచావత్ ఎవార్డు క్రిందకు అన్ని పత్రికలు రావు. సర్క్యులేషన్సు బట్టి కొన్ని పత్రికలే వస్తాయి. వచ్చినా కూడా ఇంప్లిమెంటు చేయకుండా వైలేట్ చేసినవి ఉన్నాయి. నేను ఒక అభిప్రాయం చెప్పాను. చాలా పత్రికలు యిచ్చినట్లుగా వ్రాసి సంతకాలు తీసుకుంటున్నారు. అటువంటి పత్రికలు మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో, ఎట్లాగు చేస్తారో మంత్రిగారు చెప్పాలి. వారి మీద చర్యలు తీసుకోవడానికి వారికి ముందు ఎడ్వర్టైజ్‌మెంట్స్ ఆపు చేస్తారా? ఏమి చేస్తారో వివరించాలి. సబ్ కమిటీ కూర్చోవాలి. ఎంతసేపు సబ్‌కమిటీ కూర్చోవాలి. You are kind enough to give some more time to this. తమరు డైరక్షను యిచ్చి రేపు అయినా సమగ్రమైన సమాచారంతో ప్రకటన వారితో చేయిస్తే బాగుంటుంది.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- నేను చెప్పిన సమాచారం సమగ్రమైనది. పూర్తి అయినది. 44 యాజమాన్యాలు ఉన్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుపలేదు. మాకు ఉన్న ఇన్ఫర్మేషను. మీరు క్రాస్ చెక్ చేయండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- నా దగ్గర అఫిషియల్ ఇన్ఫర్మేషను ఉందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను ఒక అపీల్ చేస్తున్నాను. మంత్రిగారు ముఖ్యమంత్రి గారితో కన్సల్టు చేసి సమగ్రమైన సమాచారం అందిస్తే బాగుంటుంది. చైర్ నుంచి ఆ విధంగా డైరక్షను యివ్వండి.

Mr. Speaker:- Please leave it here. We will create another occasion. I will find out a date from the diary. Don't add anything. There is the constitutional obligation of passing the vote on account and the Appropriation Bill.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చీఫ్ మినిష్టరుగారితో చెప్పిస్తే బాగుంటుంది. తమరు ఇంటర్‌ఫియరు అయి ఆ విధంగా చేస్తే బాగుంటుంది. రేపుగాని ఎల్లుండిగాని పెట్టించండి. Let this be postponed to another date.

Mr. Speaker:- I won't call it postponement. I will create another occasion. Let us leave it here.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఓ.కె. సార్.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- వారు కోరినటువంటి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేస్తాము. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన తరువాత – ముందు ఉన్న సమస్యల గురించి చర్చించుదాము. దాని తరువాత ఎడ్వర్టైజ్‌మెంట్స్ విషయం ఆలోచిద్దాం.

## ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసరముగల విషయములు:
## (1) – కడప జిల్లాలో వర్షాభావ పరిస్థితిని గూర్చి.

రెవిన్యూ శాఖామాత్యులు (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అధ్యక్షా, కడప జిల్లాలో అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉన్నట్లు కడపజిల్లా కలెక్టరు నుండి ఎట్టి ఫిర్యాదులు అందలేదు. 28.2.90తో అంతమయ్యే తాజా వారాంతపు సీజను, పంటల నివేదిక ప్రకారం ప్రస్తుతం ఉన్న రబీ పంటలు బాగా ఉన్నట్లు, పశువుల మేత లభ్యత సంతృప్తికరంగా ఉన్నట్లు తెల్సింది. ప్రస్తుతం జిల్లాలో మంచినీటి కొరత లేదు. వచ్చే వేసవికాలంలో మంచినీటి కొరత జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఏర్పడే అవకాశం ఉంది. జిల్లాలో ఉన్నటువంటి రాబోయే మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని కలెక్టరు తక్షణమే 10 లక్షల రూపాయలు ట్రాన్స్‌పోర్టు గురించి, ఒక కోటి రూపాయలు బోర్సు గురించి వెంటనే రిలీజ్ చేయవలసిందిగా కోరడం జరిగింది. పంచాయతీరాజ్ డిపార్టుమెంటుతో కన్సల్టు చేస్తూ సూటబుల్ స్టెప్స్ ఎప్రోప్రియేట్ టైములో తీసుకోవడానికి నిర్ణయము

వేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. 14 మండలాలలో జిల్లా కలెక్టరు రాబోయే రోజులలో ఇబ్బందికరంగా ఉండవచ్చునని వచ్చిన రిపోర్టుల దృష్ట్యా - రెగ్యులరు మానిటరింగు వేయడం జరుగుతున్నది. వీక్లీ రిపోర్టులు తెప్పించి అన్ని చర్యలు తీసు కోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు సవివరంగా మనవిచేస్తున్నాను. ఇంతేకాకుండా కడపజిల్లాకు సంబంధించి రేపటిలోగా ఒక రిపోర్టు పంపించవలసిందిగా కోరడమైనది. ఎల్లుండి కేబినెట్ సమావేశములో చర్చించి పరిస్థితి అంచనా వేసుకుని తగు నిర్ణయం తీసు కోవడం జరుగుతుంది.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి:- డ్రాట్ ప్రోన్ ఏరియా క్రింద - కర్నూలు జిల్లా గురించి.....

మిస్టర్ స్పీకర్:- ఎడ్మిట్ చేశాను...

డా. యం.వి. మైసూరారెడ్డి:- క్లారిఫికేషను అడగడానికి మాకు వీలు ఉండండి.

Mr. Speaker:- He is going to furnish additional information. Leave it there.

డా. యం.వి. మైసూరారెడ్డి:- రూలు 74 క్రింద యిచ్చిన నోటీసు విషయంలో సభ్యులకు క్లారిఫికేషనుకు అవకాశం యిస్తున్నారు.

Mr. Speaker:- Do you say every time we have to function to your dictation? The Minister said he is going to furnish latest information. As such, there is no drought.

డా. యం.వి. మైసూరారెడ్డి:- లేటెస్ట్ ఇన్ఫర్మేషను లేదంటే ఎట్లాగండీ. ఈ కాలింగ్ ఎటెన్షను వారము రోజుల నుంచి పోస్టుపోను అవుతూ వచ్చింది.

Mr. Speaker:- You say nobody's word is binding. You do whatever you like. The Minister has promised to furnish the latest information and I have gone to the next item. This is not the way.

డా. యం.వి. మైసూరారెడ్డి:- రూలు 74 గురించి యిచ్చిన నోటీసు మీద క్లారిఫికేషను అడిగే హక్కు మాకు ఉంది. మీరు Whatever you like అని అంటే నేను మాట్లాడను. గత అయిదు సంవత్సరాలుగా కాలింగు ఎటెన్షను మీ క్లారిఫికేషను పరిస్థితి ఉంది. మీరు లేదు అంటే కూర్చుంటాను, మీరు పర్మిషను యిస్తే మాట్లాడుతాను. మీ యిష్టప్రకారం మాట్లాడమంటే నేను మాట్లాడను.

మిష్టర్ స్పీకర్:- వ్మైరు మాట వినే వారికి చెబుతాను·····

డా· యం·వి· మ్మైసూరారెడ్డి:- వ్మైరు మాట నేను వినను అనే కదా మీరు ముద్ర వేస్తున్నారు· మీరు వేయాలి అనుకుంటే వేయండి· మాకు మాట్లాడే హక్కు ఉంది· మిమ్ములన్ని గౌరవించాలని మాకు ఉంది· మమ్మల్ని చెప్పనివ్వండి· ఒక నిముషం మా మాట వినండి· క్లారిఫికేషను మేము అడగవచ్చు· రూలు 74 క్రింద మాకు హక్కు ఉంది· 1· మ
అడగమని అంటే అడుగుతాను· మీ ఇష్టప్రకారం శాసనసభను నడపమని మీరు అంటే ఇక నేను శాసనసభకే రాను· మేము అడుగవలసింది అడుగవలెనా లేదా? ఇక్కడేమో వారు సభ సమయాన్ని అంతా వృధా చేస్తారు· బయటికి వెళ్ళి కాంగ్రెసు శాసనసభ్యుడు మ్మైసూరారెడ్డి గారు మౌనంగా వున్నారని అంటారు· మా బాధ, గోడు కూడా మీరు వినాల్సిందే, మాకు కొన్ని హక్కులున్నాయి· నన్ను మాట్లాడమని అంటే మాట్లాడుతాను· లేదంటే కూర్చుంటాము· స్పీకరుగారు పర్మిషన్ ఇవ్వలేదని ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చి కూర్చుంటాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వారు (స్పీకరు) ఏమిచేయాలో వారు నిర్ణయం చేస్తారు·

Sri Ch. Vidyasagara Rao:- At this stage, the Hon'ble Minister for Legislative Affairs should intervene. What is this? It is not proper on the part of the Government to allow the Member like this. Better, the Hon'ble Minister should interfere.

డా· ఎం·వి· మ్మైసూరారెడ్డి:- ఆయనను (స్పీకరుగారిని ఉద్దేశిస్తూ) చెప్ప మనండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు చెప్పండి సార్· Whatever you decide, we will abide by it, Sir.

మిష్టర్ స్పీకర్:- ఎస్· మ్మైసూరారెడ్డి·

డా· ఎం·వి· మ్మైసూరారెడ్డి:- స్పీకర్ సర్· మంత్రిగారు కడపజిల్లాలో కరువు పరిస్థితి లేదని అన్నారు· కానీ సౌత్ ఈస్ట్ మాన్‌సూన్స్ ఫెయిల్ అయి, కడపజిల్లాలో సగం భాగము కరువు నెలకొని వుందని కడపజిల్లా పరిషత్తు సమావేశములో కలెక్టరుగారు నీటి కోసము డబ్బులు కావలెనని మాన్‌సూన్ సీజన్ నుండి నీరు వాడుకోవలసిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందని రిక్వెస్ట్ చేశారు· కానీ ఇక్కడ రిపోర్టు ఎందకు ఈ విధంగా వచ్చిందో, వాస్తవం ఏమో మంత్రిగారు వివరించాలి· మంచినీటి పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది· జిల్లా పరిషత్తు జనరల్ బాడీ మీటింగులో ఒక రెజల్యూషన్ మూవ్‌చేశారు కలెక్టరుగారు· ఆ రెండు పరిస్థితుల గురించి వివరించమనండి· మంచినీటికి ఎక్కువ నిధులు సహాయక చర్యల క్రింద ఇవ్వండని మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను మొదటనే మనవిచేశాను. దీనిలోపల కడపజిల్లా కలెక్టరుగారి నుండి మాకు అందిన సమాచారము ప్రకారము చెప్పాను. మంచినీటి సమస్య రాబోయే రోజుల్లో రావచ్చుననే ఉద్దేశముతో వెంటనే ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు రూ. 10 లక్షలు, కోటి రూపాయలు బోర్‌వెల్స్ కొరకు అవసరము కావచ్చునని వారు తెలియజేశారు. దాని ప్రకారం ప్రభుత్వము చర్యలు తీసుకోడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని సన్నద్ధము చేయడం జరిగిందని మొదటనే మనవిచేశాను. రేపు యింకో రిపోర్టు వస్తుందని సభకు మనవిచేశాను. ఆ రిపోర్టు రాగానే ఎలాటి చర్యలు తీసుకోవలెనో క్యాబినెట్ సమావేశములో పెట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

## (2) జహీరాబాదులోని మధునగర్ ఎన్.ఎస్.ఎఫ్-1 యూనిట్‌లో శక్తిమేరకు చెరకును పిప్పిచేయుటలో వైఫల్యము గురించి.

Sri G.V. Sudhakara Rao:- Mr. Speaker Sir, Nizam Sugar Factory Limited, Madhunagar Unit commenced the crushing operations for the season 1989-90 on 10.11.1989. The average crushing rate per day for 24 operating hours is 1954 Tonnes as against 2000 Tonnes per day capacity upto 16-3-1990. The average crushing rate achieved so far is good.

The stoppages of the plant and machinery for breakdowns is 14.34% as against last year's 16.89%. The stoppages are less than last year. For the last one week, because of the problems confronted in bagasse handling, there were a few stoppages, but the overall position is reasonably satisfactory. The unit has so far crushed 2.11 lakh tonnes of cane and is geared up to crush 3. lakh tonnes of cane for the current season. Last year the unit crushed only 2.08 lakh tonnes.

This year because of the higher fibre content in sugarcane, the production of bagasse has been very high and handling has become a problem. But Nizam Suagar Factory has made arrangements to handle the problem without bagasse accumulation impending the crushing operations. The recovery percentage cane is higher than the last two years.

The problem for the farmers is that almost the entire area is planted with the same varieties during the months of

January and February and all the farmers are, therefore, in a hurry to dispose of their produce at the same time. Restrictions imposed to regulate the drawal of cane comensurate with the capacity is bound to affect some of the growers. Unauthorised harvesting and supply of cane at the factory by some farmers accentuates the situation some time.

The Fibre content in the sugarcane this year is approximately 17% as against the previous years average of 16%. Mills are geared up to function in term of fibre loading of 15%.

The general performance of the Madhunagar Unit in terms of mechanical functioning has been satisfactory.

శ్రీ పి. నరశింహారెడ్డి (జహీరాబాద్):- నిజాం సుగర్ ఫ్యాక్టరీ యూనిట్ 3వది జహీరాబాదులో వున్నటువంటి దాని డెయిలీ కెపాసిటీ చాలా పడిపోయింది. మంత్రిగారి స్టేట్‌మెంట్ ప్రకారం వారే ఒప్పుకున్నారు. హైడ్రాలిక్ డిఫెక్ట్స్ వున్నాయని కేన్ ఏరియాలో చాలా సుగర్ కేన్ మిగిలిపోయింది. కేన్ కాంట్రాక్ట్సుకు తీసుకొంటారా? లేకపోతే రైతులకు చాలా ఇబ్బంది అవుతుంది. దానికొరకు మంత్రిగారు హామీ ఇస్తారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:- నేను యిచ్చిన అంకెల ప్రకారం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం చాలా మెరుగయిందని స్పష్టమవుతున్నది. అందువల్ల ఈ సంవత్సరము వారు గత సంవత్సరంలో 2.8 లక్షల టన్నులు క్రష్ చేయడం జరిగితే, ఈ సంవత్సరం 3 లక్షల టన్నులు క్రష్ చేస్తామని చెప్పడం జరుగుచున్నది. కాబట్టి లక్ష టన్నులు అధికంగా ఈ సంవత్సరం క్రష్ చేయబడుతుంది. ఇది సుగర్ ఫ్యాక్టరీ యొక్క కెపాసిటీ. రెండవది కేన్ ఉత్పత్తి గురించి చెప్పడం జరిగింది. అందరికి ఒకే రకమైన కేన్ వేయడం వల్ల ప్రతి ఒక్కరు కూడా నాదంటే నాది అని తొందరలో క్రష్ చేసి అమ్ముకోవలెనని చూస్తూ వుంటారు. దానివల్ల ఫ్యాక్టరీకి రోజుకు ఎంత అవసరముంటుందో అంతకంటే అధికంగా ఒకే రకము చెరకు వేసి దాన్ని సప్లయి చేయడంవల్ల ఫ్యాక్టరీకి, రైతులకు ఒక సమస్యగా ఉత్పన్నమైనది. బహుశా వచ్చే సంవత్సరం నుండి రకరకాల చెరుకు వేసే ఏర్పాటు చేస్తే, దశలవారిగా కేన్ కొంటారు. ఫ్యాక్టరీలో పూర్తిగా ఉపయోగానికి జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

Report of the Commission of Inquiry into the death of Penuganti Sadhu while in Police custody:

"A copy of the Report of the Commission of Inquiry into the death of Penuganti Sadhu while in Police custody of Srungavarapukota Police Station, Vizianagaram District on 6-10-1988, together with Memorandum of action taken thereon, as required under sub-section taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952."

Mr. Speaker:- The Hon'ble Minister for Legislative Affairs is delegated to move the Government Motions about the consitution of Committees.

## ప్రభుత్వ ప్రతిపాదనలు
## ప్రభుత్వ లెక్కల కమిటీ

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among their number to be Members of the Committee on Public Accounts for the financial year 1990-91."

## అంచనాల కమిటీ

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, 15 Members from among their number to be Members of the Committee on Estimates for the financial year 1990-91."

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among their number to be members of the Committee on Public Undertakings for the financial year 1990-91."

Mr. Speaker:- Motions moved. Now, announcement.

"In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of the single transferrable vote, I fix the following programme of dates for elections to the Committee on Public Accounts for the year 1990-91, Committee on Estimates for the year 1990-91 and Committee on Public Undertakings for the year 1990-91":

| | | |
|---|---|---|
| i) The last date for making nominations | : | 3.00 P.M. on 9-4-1990 (MONDAY) |
| ii) The date for scrutiny of nominations | : | 11.00 A.M. on 10-4-1990 (TUESDAY) |
| iii) The last date for withdrawal of Candidature | : | 9.00 P.M. on 12-4-1990 (THURSDAY) |
| iv) The date on which a poll shall, if necessary be taken | : | 9.00 A.M. to 2.00 P.M. on 18-4-1990 (WEDNESDAY) in the Committee Hall No. 1 of New Assembly Building Annexe, Hyderabad. |

Now, Government Bills.

(Mr. Deputy Speaker in the Chair)

ప్రభుత్వ బిల్లు

1990 ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (ఓట్ ఆన్ ఎకౌంట్) బిల్లు.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote-On-Account) Bill, 1990 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

1989-90 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 421,59,34,00 for further expenditure in the year 1989-90 as per the Heads of Demands shown in the Notice, dated the 22nd March, 1990."

Mr. Deputy Speaker:- Motion moved.

Notice: 22nd March, 1990

**THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1989-90**

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 421,59,34,000 rupees be granted for further expenditure in the year 1989-90 as per the Heads of Demands shown in the Annexure.

**ANNEXURE**

| Demand Number | Service and Purpose | Sums not exceeding |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs. |
| I. | State Legislature | 62,10,000 |
| II. | Governor and Council of Ministers | 5,46,800 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | | Rs. |
| III. | Administration of Justice | 2,46,53,500 |
| V. | Revenue and District Administration | 200 |
| VI. | Stamps and Registration | 1,90,77,300 |
| VII. | Excise Administration | 53,00,000 |
| IX. | Transport Department | 44,29,000 |
| X. | Treasury, Accounts and Other Fiscal Services. | 3,87,99,000 |
| XI. | Secretariat and Other Miscellaneous Administrative Services. | 1,15,26,100 |
| XII. | Police Administration | 11,58,61,100 |
| XIII. | Jails Administration | 2,05,48,500 |
| XIV. | Stationery and Printing Department | 6,77,75,400 |
| XV. | Public Works | 6,86,10,000 |
| XVII. | Pensions | 30,36,94,000 |
| XVIII. | General Education, Sports, Art and Culture. | 75,76,07,300 |
| XIX. | Technical Education | 10,70,10,600 |
| XX. | Medical and Health Services | 11,88,30,800 |
| XXI. | Urban Development | 3,04,00,200 |
| XXIII. | Labour and Employment | 52,02,800 |
| XXIV. | Social Welfare | 5,36,36,000 |
| XXV. | Tribal Welfare | 2,11,07,000 |
| XXVI. | Tribal Sub-Plan | 58,69,000 |
| XXVII. | Women and Child Welfare | 94,20,100 |
| XXVIII. | Relief and Rehabilitation | 2,01,000 |
| XXIX. | Relief on account of Natural Calamities | 61,11,90,400 |
| XXX. | Administration of Religious Endowments | 14,72,000 |
| XXXI. | Agriculture | 25,23,49,700 |
| XXXII. | Animal Husbandry and Dairy Development | 1,62,72,200 |
| XXXIII. | Fisheries | 11,78,100 |
| XXXIV. | Forests | 4,68,22,700 |
| XXXV. | Co-operation | 10,55,42,000 |
| XXXVI. | Rural Development | 5,00,100 |
| XXXVII. | Irrigation | 17,95,17,700 |
| XXXVIII. | Minor Irrigation | 7,45,98,000 |
| XXXIX. | Power Development | 49,22,95,300 |
| XL. | Village and Small Industries | 10,89,94,300 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| XLI. | Industries | 41,46,52,900 |
| XLII. | Mines and Minerals | 1,00,00,000 |
| XLIII. | Minor Port Development | 40,10,500 |
| XLIV. | Roads and Bridges | 4,60,00,000 |
| XLV. | Science, Technology and Environment | 11,00,000 |
| XLVI. | Survey and Statistics | 1,31,16,200 |
| XLVII. | Tourism | 6,23,200 |
| XLIX. | Compensation and Assignments to Local Bodies and Panchayati Raj Institutions | 3,81,83,000 |
| L. | Loans to Government Servants and other Miscellaneous Loans. | 12,00,000 |
| | Total: | 421,59,34,000 |

## ప్రభుత్వ బిల్లు

### 1990, ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (ఓట్ ఆన్ ఎక్కౌంట్) బిల్లు.

Sri K. Vidyadhara Rao:- Mr. Deputy Speaker, Sir, the Hon'ble Minister for Finance has moved the Appropriation Bill for approval of this August House. Yesterday, when Hon'ble Minister for Finance was replying to the Debate.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఒక్క మనవి. దురదృష్టము. బిల్లు వరకు ఈ రోజు పాస్ కావాలి. సప్లిమెంటరీ బిల్లు ఏదైతే ఉందో అది రేపు పాస్ అవుతుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమ ద్వారా నేను మనవి చేసేది ఏమిటంటే ఎప్రోప్రియేషన్ బిల్లు డిస్కషన్ లేకుండా పాస్ చేసేసి సప్లిమెంటరీ ఎస్టిమేట్సు మీద ఈవేళ, రేపు కూడా మాట్లాడవచ్చు. To that extent we will go on.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పటికే టైము 1-30 అయినది.

శ్రీ కె. రోశయ్య:- ఈవేళ రేపు కూడ ఉంటుంది కాబట్టి నేను తప్పనిసరిగా రిప్లయి చేసే దానికి కూడ వీలుంటుంది. ఇప్పుడు డిస్కషన్ లేకుండా పాస్ చేసుకుందాము. We will pass the Bill.

Mr. Deputy Speaker:- I think it is acceptable to you also.

Sri K. Yerram Naidu:- That is a good suggestion and I will accept it, Sir.

Mr. Deputy Speaker:- Now, the Question is:

"That the Andhra Pradesh Appripriation (Vote-on-Account) Bill, 1990 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

## CLAUSES

Clauses 2, 3 and Schedule, Clause 1, Enacting Formula and Long Title.

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2, 3 and Schedule, Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clauses 2, 3 and Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3 and Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote-On-Account) Bill, 1990 be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (Vote-On-Account) Bill, 1990 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:- Now, Discussion on Supplementary Budget.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక సజెషను. సప్లిమెంటరీ డిమాండ్సు మీద కూడ ఈ రోజు డిస్కషన్ కావాలి. ఈరోజే బిల్లు పాస్ అవ్వాలి. సప్లిమెంటరీ డిమాండ్సు ఈవేళ పాస్ అయితే తప్ప ప్రింటు అయి రేపు ఎప్రోప్రియేషన్ రావడానికి వీలులేదు. ఒరిజినల్‌గా మనం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూడ మాట్లాడినది ఇదే. It is a technical point. సప్లిమెంటరీ డిమాండ్సు కూడ ఈ రోజు డిస్కషన్‌చేసి పాస్ చేస్తే వీలుంటుంది.

Sri K. Vidyadhara Rao:- Sir, I am on a Point of Order. You go through the decision of the Business Advisory Committee circulated to the Members. In that it is clearly stated that the Supplementary Bill would be moved only tomorrow. The Hon'ble Minister for Finance wanted it to be transacted today. I do not know how the Hon'ble Finance Minister got the idea. We wanted to oblige the Hon'ble Minister for Finance.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దయచేసి విద్యాధరరావుగారూ, మీ దగ్గర ఉన్నటువంటి బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ డెసిషన్సు చూడండి.

శ్రీ కె· విద్యాధరరావు:- వారు కాదండీ సమాధానం చెప్పాల్సింది· మంత్రిగారు సమాధానం చెబుతారు· వారు ఎవరు చెప్పడానికి? మేము ఆర్· అండ్ బి· శాఖామాత్యులు గారిని పదే, పదే అడిగాము· ఇ·ఎస్·ఎస్·ఎ·ఆర్· కంపెనీకి బ్రేక్ వాటర్ కాంట్రాక్ట్‌కు రు· 130 కోట్లు నామినేషన్ మీద ఇస్తున్నారట· ఇది అబద్ధము కాదా? ప్రపంచ బ్యాంక్ అనుమతి ఇచ్చినా సరే గ్లోబల్ టెండర్ పిలవాలని మేము ఎన్నిసార్లు అడిగినా We will consider it అన్నారేకానీ We will call global tenders. అని హామీ ఇవ్వలేదు· ఇదెక్కడి న్యాయం? ఒక కంపెనీకి రు· 130 కోట్లు నామినేషన్ మీద ఇస్తామని అనడం దురదృష్టం కాదా?

శ్రీ కె· ప్రభాకరరావు:- 2 1/2 సంవత్సరముల నుంచి కాంట్రాక్ట్ చేస్తున్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:- ప్రతి దానికి ఆయన లేస్తారు ఎందుకు? ఆయనకు ఏమయినా దీనిలో సంబంధం వున్నదా?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్రభాకరరావుగారు ఫైనాన్స్ మినిష్టర్‌గారు రిప్లయి ఇస్తారు· Let him reply.

---

Sri K. Vidyadhara Rao:- Sir, I would like to say some thing on Law and Order. I remember, the present Minister for Legislative Affairs used to say that there was no Law and Order in the State. I doubt whether this Government knows the spelling of Law and Order. Hardly a day passes for the past 100 days without any Law and Order problem. Some luminary in the Ruling Party is not interested in knowing atleast, the atrocities that have been taken place on Harijans. What is their reaction regarding Nagiri atrocities? In Neerukonda, an old man died. You have great sympathy on Harijans. When Mr. Rajiv Gandhi, the then Prime Minister visited that place, you have spent huge money. If that money was spent on those poor people, they would have been benefited.

To-day in Nagiri, three Harijans are killed. One of the deceased was a pregnant. You have increased the ex-gratia to Rs. 10,000 when we used our lung-power, whereas the Chief Minister announced more than that amount at Tirumala Hills to Sri Purushotham Reddy, When his legs were injured. రెండు సంవత్సరముల క్రితం జరిగిన కేసు. అప్పుడు న్యాయం జరగలేదనిచెప్పి రూ.25 వేలు అతనికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈనాడు దాస్‌గారు కూడా చెప్పారు. 14వ సంఘటన జరిగింది. మంత్రిగారితో చెప్పాము. మేము మంత్రిగారి మీద అభియోగం వేయలేదు. 14న అని మంత్రిగారితో చెప్పినా పోలీసులు ఏమీ చర్య తీసుకోలేదు. చర్య తీసుకోకపోయినా వారు చేసింది ఏమిటంటే ట్రాన్స్‌ఫర్ చేశారు. మిత్రులు గణపతిగారు అన్నట్లు కేవలం హరిజనులు అని రు. 10 వేలు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? అదే అగ్రకులాల రెడ్లు అని రు. 25 వేలు ఎక్స్‌గ్రేషియా అక్కడ ఇచ్చారు. అంటే ఈ హరిజనులతో పని అయిపోయిందనా? పదవులలోకి వచ్చారు గదా! పదవులలో కూర్చున్నారు గదా! అధికారంలో వున్నారుగా! ఇంక ఈవాళ వారితో పని ఏమిటి? వారు ఎలా పోతే ప్రభుత్వానికి ఏమిటి? ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నాను. This is the true picture. These are the true colours of the Government. They have no sympathy for the Harijans. What about Atmakur. Has any Minister has visited that place? I do not think even the District Minister has ever visited that place.

The Chief Minister has dashed to that place. What are the steps have you taken to rehabilitate them. Not a single house was sanctioned. Similarly in Kanchikacherla. Women were stripped. Rape is the order of the day.

There have been incidents in:

Miryalguda, Baddamguda (Prakasham District), and some on tribals at Pullivendala, Badaigudda and Yellareddypeta.

The Government has to answer what action has it taken, against the culprits, but it must also say what relief measures have been taken for the poor victims. Have you done anything for them? Nothing - but a big zero.

<u>Annihilation of political opponents:</u> The annihilation of political opponents goes on un-abated. This goes on in

Tadpatri, in Sattenapali, Nagayyalanka, Kuntimaddi, Eshwer Yenadi Colony (Nagri Constituency). Have you any answer for this? Again I may mention Waddupalli in Vayulpadu (Chittor District), Godavari Khani, Manthini constituency, Thrimsanipalli (Chittoor).

In Tripuraram Mandal, Chilakurthi, the president of the single window society was brutally murdered. Who is responsible for this? I hold this Government responsible for all this - mandalism, terrorism, arson and loot. It is because this Government took a decision and with one stroke of pen withdrew all the 2,400 cases, subsequent to December, 1988. If you had not done this, there would not have been atrocities and vandalism. It is clearly the act of your workers to perpetuate all these evils on the political opponents. And for encouraging this vandalism and terrorism, this Government alone is responsible. You are not respecting article 14. It is not much for these people, because they have been violating the Constitution itself day in and day out.

What is your policy about Naxalites - it is a total failure. I do not know what happened to those shrieking voices when they were here this side (on the Opposition benches). What happened to the voice of Mysoora Reddy and Samarasimha Reddy. Are their voices muffled! Their naxalite policy is a failure. There is no elected Government in Telengana today. I would like to advise this Government to desist criticising its predecessor Telugu Desham Government day in and day out. You have no control of naxalite activities. I warn you to take immediate stringent steps to control this menace otherwise it would blow and the Government would lose control.

Regional imbalances: I need not mention much. But I feel sorry to say of my Rayalaseema friend-legislators, who spent few nights in the den. All of a sudden their voice is choked. What has happened to the Rayalaseema Legislators when they are not able to raise their voice against injustice and when the allocation has come down so much.

Of all the people the Hon'ble Chief Minister, goes on record to say that there is no 'surplus' water in Krishna. The Bachawat Award is there which allows Andhra Pradesh to utilise the excess 300 tmc. of water. With this notion in mind (that there is no surplus water available) the Chief Minister wants to go to speak with the Chief Ministers of Tamilnadu and Karnataka. What benefit can it bring when the very concept is questioned by him. It is an irresponsible statement by a responsible person (the Chief Minister of Andhra Pradesh) that there is no surplus water in Krishna. As such where is the question of negotiating and whast is to be negotiated with the Chief Ministers of Tamilnadu and Karnataka. You accused N.T. Rama Rao for not having discussed and attended the Round Table Conference, whereas you are questioning the very concept of surplus and the Telugu Ganga is thus in jeopardy. I request the Chief Minister to correct his statement on the availability of excess water in Krishna.

I would question as to who is this extra-constitutional authority - Mr. Shashidhar Reddy. I think there are so many people sitting on the other side who require to advise the Chief Minister on the same lines when they were sitting on this side (on Opposition benches) and advising.

Mr. Deputy Speaker:- Please do not mention names of persons who are not here.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏమండీ?

Sri Mohd. Jani:- Is it relevant what he is speaking?

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ మంత్రిగారు సిగ్గులేక మాట్లాడుతున్నాడు. ఆయన ఎన్నిసార్లు ఆరోపణ చేశాడు? కమ్మ ప్రభుత్వం అన్నాడు. రాంభూపాల్ చౌదరిగారికి బాధ లేకపోవచ్చు. కమ్మ పేరు ఎత్తి ఆయన ఎప్పుడు చేయలేదు? రెడ్డి రాజ్యమా ఇది....

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- Sir, some of the words that have been spoken by the member (Sri Vidyadhara Rao) need to be expunged.

శ్రీ కె· విద్యాధరరావు:- మంత్రిగారు ఏది చెప్పినా వుండాలి, మెంబరుగారు చెబితే·· He unnecessarily disturbed me.

Sri D.K. Samarasimha Reddy:- You are taking such a long time to speak on the supplementary demands. Do you think, you can go on speaking for such a long time. There have been speeches in this House. You may go through the earlier speeches and save time.

Mr. Deputy Speaker:- so far as supplementary demands are concerned the time is limited and scope narrow.

Sri K. Vidyadhara Rao:- I know, Sir, what are supplementary demands. నేను కౌన్సిల్‌లో చెప్పిన విషయం చెబితే ఎక్స్‌పంజ్ అంటే, యిది ఎక్కడి న్యాయం?

Mr. Deputy Speaker:- In Kaul & Shakder, it is clearly mentioned about the scope which is very limited, as far as supplementary grants are concerned.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు కౌల్ అండ్ షేక్దర్ విషయం చెబుతున్నారు· దానికి· ఏమి సంబంధం? అయిదు నిమిషాలలో ముగిస్తాను, దయచేసి నన్ను డిస్టర్బ్ చేయవద్దు అని చెప్పండి· నేను ఒకటి అడుగుతున్నాను· మిత్రులు రాంభూపాల్ చౌదరిగారికి బాధ లేకపోవచ్చు· మంత్రి అయినారు గాబట్టి మొక్కపాటి వెంకటేశ్వరరావు గారికి బాధ లేకపోవచ్చు····

[illegible]డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను అది ఎక్స్‌పంజ్ చేయమన్నాను తమరిని·

మిస్టరు డిప్యూటి స్పీకర్:- పదాలు బోత్ సైడ్స్ వున్నవి, రికార్డులోకి పోవు·

శ్రీ కె· విద్యాధరరావు:- రాంభూపాల్ చౌదరి అన్నది ఎక్స్‌పంజ్ చేయమన్నారా? పోనీ మీ పేరు చెబుతాను· సమరసింహారెడ్డిగారు యిక్కడ వున్నప్పుడు చేసిన ఆరోపణలు, [illegible] –[illegible]దివేవారు [illegible], ఫలానా చౌదరిగారు, చౌదరి కాకపోయినా కమ్మవారు అన్నారు· ఈనాడు మీరు చేస్తున్నది ఏమిటి?

Sri D.K. Samarasimha Reddy:- He has taken my name, so I must reply.

Sri K. Vidyadhara Rao:- He cannot disturb me when I am on legs.

Sri D.K. Samarasimha Reddy:- I have taken chair's permission. First of all, let the member speak in his limits. In his erlier speeches he has committed big folly in the House. Let him look for himself.

If at all he wants to make any statement, let him make it strictly adhering to rules. It is not good to trade all sorts of charges.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రివర్యులు అంటే చాలా మంచి వుద్దేశము వుంది. వారు చాలా మిత్రులు కూడా. వారు అన్న మాటలే అన్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆయన కూడా నాకు మిత్రుడేనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- కాదనడం లేదుగదా, తగాదా ఎందుకు? కాస్త ఓపిక పట్టండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ యిద్దరికి నేను విరోధినా యింతకీ?

శ్రీ కె. విద్యాధరరావు:- అట్లా ఎందుకు? ఇక్కడ ప్రక్కన వున్నప్పుడు లిస్టులు చదివేవారు. కమ్మవారు కానివారిని కూడ కమ్మవారు చేశారు అనాడు. బంధుత్వం లేక పోయినా బంధుత్వం చేశారు. విద్యాసాగరరావుగారు గుర్తు చేస్తున్నారు, కమ్మపాట పాడారు

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వారిని, ముందు నా స్పీచ్‌ను జాగ్రత్తగా చదవమనండి. చదువుకోకుండా, అర్థం చేసుకోకుండా ఏవో గాలి కబుర్లు, సొల్లు కబుర్లు పట్టుకొచ్చి యీ హౌస్‌లో పెడుతూ సభ టైము వేస్టు చేయకూడదని సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను యీ సభలో గతములో ప్రస్తావించని విషయాలను ప్రస్తావించడం లేదు. ఆవుల సాంబశివరావు గారు లోకాయుక్తగా ఎంపిక అయితే ముఖ్యమంత్రి బంధువు అని చెప్పారు అనాడు. కమ్మ అతనిని ఎన్నుకున్నారని చెప్పారు. ఆవుల సాంబశివరావు గారు ఎన్.టి. రామారావుగారి బంధువో కాదో మీరు వెరిఫై చేశారా? ఎట్టి సంబంధం లేకపోయినా - మరి యీనాడు ***

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order.

Last time, no doubt, we read out a list. But we never mentioned that this is the 'relation'. Let him go through records.

If such a thing is allowed, and it goes on then there will be comments and charges on the appointment of High Court Judges and the very appointment will be questioned; then the appointment of the Speaker will be questioned and likewise the appointment of any 'dignitary' will be questioned. This cannot be allowed to go on record.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారికి వాగ్ధాటి ఉందని చెప్పి, అధికారములో ఉన్నారని చెప్పి వారి ఇష్టానుసారం వారికి ఇష్టమైనది రికార్డులోకి వెళుతుంది, మిగిలింది తొలగించండి అంటే ప్రజలు తెలివితక్కువ వారు కాదు· అధ్యక్షా, మీకు బాధ లేకపోవచ్చు· కాని I still remember when every act of N.T.R. was criticised here and attributed to 'Kammas'.

Sri. D.K. Samarasimha Reddy:- Sir, the words spoken about Lok Ayaukt should be expunged.

Mr. Deputy speaker:- Yes, yes.

శ్రీ కె· విద్యాధరరావు:- ఈవేళ మీరు ఏమి చేస్తున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక్క మాట· హైకోర్టు జడ్జి అపాయింటుమెంటు విషయంలో, లోకాయుక్త అపాయింటుమెంటు విషయంలో మనం కామెంటుచేస్తే అంత హై ఇనిస్టిట్యూషన్స్·····

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:- గతంలో చేయలేదండీ·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- అది రికార్డ్సులో ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 'గతంలో చేసి ఉన్నా అది బ్యాడే, ఇప్పుడు చేసినా బ్యాడే. గతంలో చేసి ఉన్నా లోకాయుక్త విషయంలో, హైకోర్టు జడ్జి విషయంలో ఈ సభలో డిస్కస్ చేసి వ్యక్తిగతంగా కామెంటు చేయడం అనేది It is bad enough. It is not in the interest of public. Let us go to business proper.

Sri D.K. Samarasimha Reddy:- Can I take it, that the remarks about Lok Ayaukt are expunged.

Mr. Deputy Speaker:- It is not there 'on record'. లోకాయుక్తకు సంబంధించినటువంటి ఎలిగేషన్సును రికార్డునుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ స్పీకరు పోడియం దగ్గరకు వెళ్ళిరి)

Sri D.K. Samarasimha Reddy:- Sir, Sir.....

Mr. Deputy Speaker:- Please go to your seats. Do not surround the Chair. Your (opposition members) behaviour is not proper. Let the House be brought to order first. I request all of you to resume your seats. Order.... order....

Sri D.K. Samarasimha Reddy:- Sir, this type of conduct is highly reprehensible. ఇంతవరకు సభలో నీతులు వల్లించి ఇదేమి పద్ధతి వారు చేసేది. మిగిలిన ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. ఇది సబబైన పద్ధతా? ఇది సభా వ్యవహారం నడిపే పద్ధతా? Are we following the conventions and rules?

(ఇంటరప్షన్సు)

ఉండండి. What is this?

Mr. Deputy Speaker:- Please resume your seats. Let the House come to order. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మిగిలిన గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ప్రతిసారి ఇంటర్‌వీన్ అవుతూ ఉంటారు. ఇప్పుడు నేను వారిని అడుగుతున్నాను. ఇప్పుడు ఏమి చేయాలో చెప్పండని వారిని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్సు)

దయచేసి కూర్చోండి, నేను చెబుతాను· ఒక చక్కటి పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం, కన్‌వెన్షన్సు ప్రకారం ఇప్పుడు సభను నడుపుకోవలసిన బాధ్యత మన మీద ఉంది· మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏది చెప్పినా రూల్సు కోట్‌చేస్తూ, ప్రిసిడెంట్సు కోట్‌చేస్తూ చెప్పాము తప్ప రూల్సుకు విరుద్ధంగా, ప్రిసిడెంట్సుకు విరుద్ధంగా ఏమీ చేయలేదు· అప్పుడు మేము రూల్సు కోట్‌చేసి చేసాము, మీరు అలాగ చేయలేక గలభా సృష్టించాలని అంటే ఇది సత్సాంప్రదాయం కాదని నేను గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను· ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే Pick up the relevant rules. They should be relevant. You cannot deviate from the Rules. అని నేను సవినయంగా మనవిచేస్తున్నాను·

(ఇంటర్‌ప్షన్సు)

నేను గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను· ఇటువంటి పరిస్థితి కొనసాగకుండా, ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా వారు ఇంటర్‌వీన్ కావాలి ఇన్ ది ఇంట్రెస్టు ఆఫ్ ది బిజినెస్· బి·ఎ·సి·లో మాట్లాడతారు, ఫ్లోర్ లీడర్సు మీటింగులో మాట్లాడతారు· మళ్లీ ఇక్కడకు వచ్చి కాంట్రాడిక్టరీగా మాట్లాడతారు· You cannot break conventions and rules. This is all for mere publicity. అని కూడా మనవిచేస్తున్నాను·

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సీట్లకు పోడియం నుంచి వెళ్లిరి)

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు అది ఎక్స్‌పంజ్ చేసారో లేదో చెప్పండి· అది ఎక్స్‌పంజ్ చేయడానికి వీలులేదు· మీరు ఎక్స్‌పంజ్‌చేస్తే ఈ సభ జరగదు· గత శాసన సభలో There are so many conventions and precedents where every-thing went on record.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, ఈ సభను జరగనీయడం, జరగ నీయపోవడం కేవలం మీ ఇష్టం మీద ఆధారపడిలేదు· మీరు అలాగ త్రెటన్ చేయడం మర్యాదకాదు· అపోజిషను డెప్యూటీ లీడరుగా ఈ సభను జరగనీయము అని అనడం మంచిది కాదు·

Sri K. Vidyadhara Rao:- I am only submitting. I am speaking of conventions and precedents.

Mr. Dy. Speaker:- You have taken long enough time. Let us go to business.

Sri K. Vidyadhara Rao:- Sir, the Opposition is being choked at the instance of One Minister. I am speaking of Tender and the G.O. Who issued the G.O. releasing Rs. 25 lakhs to the contractor?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు స్మెల్లు ఎలిగేషన్సు చేస్తున్నారు.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:- సభను జరగనీయడం, జరగనీయకపోవడం మీ చేతులలో లేదు.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. విద్యాధరరావు:- నేను లేవడం ఏమిటి? నేను లేవడం బాగోలేదు స్వామీ. మీరు కూర్చోండి. మీరు ఎందుకు శ్రమపడతారు. స్వామీ, నేను కూర్చో.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా ఒక పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ - స్పీకర్ ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి - నిర్ణయాలు స్పీకరుగారే తీసుకోవాలి. స్పీకర్ తీసుకోవలసిన నిర్ణయాలను ఒక మంత్రి తీసుకునే సాంప్రదాయం ఉంటే సభనడపటం కష్టం. దయచేసి మీరు మీ నిర్ణయాలు తీసుకోవాలి. మీకు అన్ని హక్కులు ఉన్నాయి. రూల్స్ ప్రకారం అన్‌పార్లమెంటరీ మాట్లాడితే, తప్పు మాట్లాడితే ఎక్స్‌పంజ్ చేయవచ్చు. ఒక మంత్రి మీకు డైరక్షన్ ఇస్తూ ఎక్స్‌పంజ్ చేస్తారా లేదా అనడం ఏమిటి? The Speaker is wise enough to take decisions. లెజిస్లేచర్ మంత్రి ప్రతిదానికి స్పీకర్‌ను డైరక్ట్‌చేసేట్లు మాట్లాడడం మంచిదికాదు.

Sri D.K. Samarasimha Reddy:- స్పీకర్ అంటే నాకు ఎంతో గౌరవం ఉంది - It is directly, casting aspersions on me, as if I do not have any respect for the Chair. స్పీకర్ ఆఫీసు మీద ఎవరికి గౌరవం ఉంది ఇంతవరకు జరిగింది చూస్తే తెలుస్తుంది - when I raised a point of order - I am entitled to raise a Point of order. As any member is entitled to raise a Point of Order, I have raised a Point of Order. తాము దాని మీద చెప్పారు - చెప్పిన దానిని వారు సక్రమంగా అండర్‌స్టాండ్ చేసుకోలేదనే ఉద్దేశంతో చెప్పాను తప్ప - I never dictated. I am not in a habit of dictating. I do not even think of dictating. నేను ఈ సభ జరగనివ్వను అనే పద్ధతిలో నేను ఉపన్యాసాలు ఎన్నడు చెప్పలేదు - Am I to take it as expunged. Is it their comprehension of understanding English Language? Is it the way of understanding the English Language? I am sorry, if they are thinking in these lines.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బోస్‌గారూ, మాట్లాడండి.

శ్రీ ఏ. సుభాస్‌చంద్రబోస్:- ఎవరికి పెద్ద గొంతు ఉంటే వారినే వినడం అనేది ఆ చైర్ నుంచిచేసే పనిగా నాకు కనపడుతున్నది. మేము అంత కేకలు వేయడానికి సిద్ధంగా లేము....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎలా చేయకుండానే అంతా మాట్లాడుతున్నారు...

శ్రీ ఏ. సుభాస్‌చంద్రబోస్:- అధ్యక్షా, నేను మనవిచేస్తున్నది ఏమంటే - The Speaker should seldom speak. మేము సీట్ల ఎలాట్‌మెంట్‌లో ఇక్కడికి ఈ చివరికి వచ్చాము. మేము మీ దగ్గరకు రాలేదు - రాగల పరిస్థితి మాకు లేదు. అపోజిషన్ లీడర్సుకు, ఆ ప్రక్కన ఉన్న వారికి కూడా విజ్ఞప్తి ఏమంటే - స్పీకర్‌ను అటు కొందరు ఇటు కొందరు లాగే ప్రయత్నంచేసి, మొత్తం అందరు ఆ సీటో కూర్చునే పరిస్థితి రాకూడదు....

(ఇంటరప్షను)

వారు మాట్లాడేప్పుడు నేను ఏమీ మాట్లాడలేదు, దయచేసి నన్ను కూడా వినండి - వెనక కూర్చున్న మేము చెయ్యిచూపిస్తే కూడా పొద్దుటి నుంచి సాయంత్రం వరకు మాకు అవకాశం రావడంలేదు - Mr. Vidyadhara Rao Garu, నాకు చాలా మంచి స్నేహితులు - I never thought that he will put such a precedence to take all his friends to the Speaker. మీరు ఒక రూలింగ్ ఖచ్చితంగా ఇవ్వవలసిందే. నాకు తెలిసినంత వరకు శ్రీ సంజీవరెడ్డిగారు పార్లమెంటు స్పీకర్‌గా ఉన్నప్పుడు - he asked the Prime Minister Mr. Morarji Desai (the then Prime Minister) to sit down. Until I call you, you sit down. When some of the Ministers wanted to put the papers on the Table of the House, he said "Don't think my Table is a Dust-bin" that is how it was conducted. I am not saying that Parliament is superior than this House and I am not saying that. కానీ ఇక్కడ జరిగేటటువంటి వ్యవహారం చూస్తే మాత్రం మాట్లాడాలనుకునే వారికి, పెద్ద మనుషులకు, అవకాశం ఉంటుందా, వెనక ఉన్నవారు స్పీకర్ దృష్టికి వస్తారా రారా అని నాకు అనుమానం మేమూ అంత వాయిస్‌తో కేకలు వేయాలంటే వేయలేము. కొన్ని క్లారిఫికేషన్సు అడగాలని ఉన్నా అడగలేకపోతున్నాము. ఒకరిని ఒకరు తిట్టుకోడానికి కాదు ఇక్కడికి వచ్చింది. సభను సవ్యంగా నడవనియ్యండని అన్ని పక్షాల వారికి విజ్ఞప్తిచేస్తున్నాను - I am worried about the system. If they (the people) have lost the confidence in the system, neither the T.D.P., nor Congress-I, not the CPI nor the CPM, will be there and there will be chaotic situation and you cannot run the House and there will be no system left for you or me or for anybody. This system has been bothering me for the last so many days. And once they loose the confidence in the system - I have to warn - that we are lost and I do not know what will be the repurcussions.

Mr. Deputy Speaker:- My appeal is also the same as Mr. Bose did it. Every Member, including Treasury Benches as well as Opposition Benches, you have to respect the procedure and maintain discipline and peaceful atmosphere here.

Sri K. Vidyadhara Rao:- Sir, we have got the atmost respects for the Chair - though ofcourse we have been given sufficient training, as my Hon'ble Friend Sri Bose has said, ofcourse it is not my intension to lead upto the Podium of the house - but when our hands are tied, when everytime I speak something, the Hon'ble Minister is getting up and trying to provocate me and trying to disturb the proceedings; and demanding for expunging of everything, which has been a practice, as they have voiced when they were here. ఇక్కడ కూర్చున్నప్పుడు ఒకటి మాట్లాడి, అక్కడ కూర్చునప్పుడు ఒకటి మాట్లాడి - ప్రతీది ఎక్స్పంజ్ చేయాలంటు వారు ప్రయత్నిస్తే ఇక అపోజిషన్‌కు గత్యంతరం ఏమిటి? you cannot choke our voice. We can go outside as well and speak - not that I have no platform to speak outside. Sir, you see the proceedings for the past five years - whether the appointment of Loka Ayukta was discussed here. Was there any discussion about the Lok Ayukta? కమ్మ, కమ్మ అని పాటలు కూడా పాడిన సందర్భాలు ఉన్నాయి. మైకులు విరగొట్టారు, స్పీకర్‌మీద కాగితాలు వేశారు, పోడియం ఎటాక్ చేశారు - అట్లా చేయాలనే ఆలోచన మాకు లేదు. అది వారి సంస్కృతి. మేము మాట్లాడిన ప్రతిదీ ఎక్స్‌పంజ్‌చేస్తే మాకు గత్యంతరం ఏమిటి? తమకు తెలుసు - చదివిందే చదివి, కమ్మ, కమ్మ అని ఈ సభ నాలుగు గోడల మధ్య మారు మ్రోగించేశారు, ఇవాళ్ల రెడ్డి, రెడ్డి అంటే ఎందుకు భుజాలు తడుముకొంటారు? here is a case wherein the Chief Minister has come under the purview of the Lok Ayukta - and can you have a man who is related to you as Lok Ayukta and get away with it - just because the Legislative Affairs Minister has got up and demanding it to be expunged. How can you (do it). Is it not a fact?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, గతంలో ప్రస్తావించినా, ఇప్పుడు ప్రస్తావించినా కుల ప్రస్తావన తేవడం సర్యైందికాదు. లోకాయుక్తగా హైకోర్టు జడ్జి ఉంటారు - అటువంటి వారి విషయంలో అలా మాట్లాడటం ప్రాపర్ కాదు - ఆ ఇన్స్టిట్యూషన్ గౌరవాన్ని దెబ్బతీసినవారం అవుతాము. అది ఎవరు ప్రస్తావించినా తప్పే - అప్పుడు ప్రస్తావించినా తప్పే, ఇప్పుడు ప్రస్తావించినా తప్పే.

Sri K. Vidyadhara Rao:- What is this? Where is democracy?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ కుల ప్రస్తావన తేవడం తప్పు. లోకాయుక్త, హైకోర్టు జడ్జెస్ గురించి ప్రస్తావనకు తేవడం మంచిది కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ సభలో ఆవుల సాంబశివరావుగారిని అపాయింట్ చేసిన తర్వాత వారికి వచ్చిన బిరుదు ఏమిటని అడుగుతున్నాను. రామారావుగారి ప్రభుత్వంలో కులతత్వం గురించి అప్పుడు రోజూ వస్తే....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- లోకాయుక్త అపాయింటుమెంటు గురించి యీ సభలో ఎప్పుడూ చర్చకు రాలేదు. మీరు ఉపన్యాసాలు తెప్పించుకుని చూడండి. లిస్టు ఆఫ్ పేర్లలో పేర్లు చదవడం దానిని మట్టం కాని యిది కాని అది కాని చర్చకు రాలేదు. Don't they to diverse the issue - don't try to distort the facts.

Sri K. Vidyadhara Rao:- Sir, am I not having even the right to say?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు డిమాండు చేసిన, మారు డిమాండు చేసినా అది తప్పు అని మాకు స్ట్రైక్ అయితే స్ట్రైక్‌గా ఎక్స్‌పంజ్ చేస్తాము.

Sri K. Vidyadhara Rao:- Am I not even have my right to say that, when you have come under the purview of the Lok Ayukta, how can you have your relative to be appointed as Lok Ayukta? How the justice will be done?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సప్లిమెంటరీస్‌కు అవకాశం యిచ్చినప్పుడు మాట్లాడవచ్చును. అప్రాప్రియేషన్ బిల్లుమీద సప్లిమెంటరీ ఎస్టిమేట్స్ దీనిలో కౌల్ అండ్ షక్థర్ కోట్‌చేసింది ఉంది. A debate on Appropriation Bill is restricted to matters of public importance and administrative policy, implied with the Grants covered by the Bill, which have not alreay raised by the members, while the relevant demands for the Grants were not discussed. The Speaker may in order to avoid repetition of Debate, requires Members who desiring to take part in the discussion on Appropriation Bill to give advance intimation of the distinct points they intend to raise and he may withhold permission to raise such points - as in his opinion appears to be repetition from the matters

discussed on the Demands for Grants, as may not be sufficiently of public importance. Now the scope is very very restricted and narrow.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు కోట్‌చేసింది దేనిలో ఉంది?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- కౌల్ అండ్ షక్‌ధర్‌లో ఉంది.

Sri K. Vidyadhara Rao:- Very good Sir.

Sri A. Subash Chandrabose:- Sir, I am on a point of Order and you said you would call me. విద్యాధరరావుగారు అన్నమాట కోసం నేను యిక్కడనే ఉన్నాను. నాకు చెప్పుకునే హక్కు ఉంది. అదృష్టవశాత్తు పోయిన 7 సంవత్సరములలో యీ అసెంబ్లీలో కూర్చోవలసిన గతి నాకు పట్టలేదు. ఇప్పుడయితే వచ్చినాను. నాకు అభ్యంతరంలేదు. విద్యాధరరావుగారు అప్పుడు మైకులు విరగొట్టినారని యిప్పుడు పోడియం దగ్గరకు వెళ్ళి ఛైర్మన్‌గారి చైర్ విరగకొడతామని చెప్పవద్దు. అది మీకు అర్థం కాకపోతే చెప్పలేను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I request the Hon'ble Chair to expunge those some words i.e. what was said by Sri S.C. Bose. Sir, I would like to be fair in this. I would like to be fair. Whenever our Members also speak like this I would like them to be expunged.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ హౌస్‌లో కూర్చునే గతి పట్టలేదు అనడం గౌరవం కాదు.

Sri A. Subhash Chandra Bose:- Sir, I am sorry, if they are unparliamentary I agree with you.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పటికే గం. 3-15 అవుతున్నది. ఎన్ని రూల్సులో చెప్పినా తిట్టుకోవడం పోలేదు. అందువల్ల మనము ఎజెండాకు పోతే మంచిది.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):- బుక్కులన్నీ తిరగవేసి రూల్సు మాట్లాడినాము. సెక్షన్ కోట్ చేసినాము. ఎప్పుడయితే ప్రతిపక్షం సభ్యులు తమ దాకా ఘెరావ్ చేసినారు. ఇక ఆ రూల్సుతో పని ఏమి ఉంది? ఆ రూల్సు అవసరం లేదని మా ఉద్దేశ్యం.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- మీరు చేసినవి అన్నీ తప్పు అని అంటే మేము లేవము. Sir, why I was so much purturbed and wanted to insist on that

issue - when the Hon'ble Chief Minister was asked to come - is, that there is a specific issue which we would like Hon'ble Finance Minister to clarify through you Sir. Because the House needs to set right the records. హైదరాబాదులో బూర్గుల రామ కృష్ణారావు భవనం సముదాయం కంట్రాక్టర్ ఆర్.ఎస్. రంగదాస్‌కు 27-2-90న జి.ఓ. ద్వారా రూ. 25 లక్షల 83 వేలు 530 ఎక్స్‌గ్రేషియా బోనస్‌గా యివ్వడం జరిగింది. అదే కంట్రాక్టర్‌కు 83 టన్నులు స్టీల్ । టన్ను రూ. 9,000 లు చొప్పున ఉచితంగా యిచ్చినారా? ఎందుకు యిచ్చినారు? యివి ఎన్ని చేతులు మారినాయి?

When you say so many allegations are there with G.Os., all of a sudden a G.O. was given with such a huge amount within a few days time, when you have under the purview of the Lok Ayukta. That is my doubt. I am not casting aspersions. I am expressing my doubt.....

There is another specific point. The other day we discussed about the provision of drinking water to the Twin Cities. Sir, we would like to ask to why at all the Hon'ble Chief Minister has appointed a new committee i.e., a Two Men Committee? as Mr. Janardhan Reddy has rightly said a Eight-Men Committee with Senior Chief Engineer Mr. Raja Rao was appointed and that Committee had submitted a Report, which, coincided with a report of another Chief Engineer, Mr. Srinivasa Rao., that, bringing water from Krishna is the best and the Cheapest available source and it can be brought to the twin cities at the earliest. After the previous Government having spent Rs. 5 crores you have thrown it to the winds. Land acquisition work took place upto Rs. 903 crores and 92 acres of land acquired and the works and tenders were settled. At the commencement of the work, you put a wall across it and now you say you are sincere in bringing water to the twin cities. If you are really sincere, when all the Opposition Parties and all the Political parties have sat together and agreed upon the decision that water from Akkampally, యీ ప్రభుత్వం వచ్చి రూ. 440 కోట్లు కేటాయించారు. చాలా సంతోషం. కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అప్పుకు వడ్డీ చెల్లించడానికి అప్పు తీసుకునే స్థితి యేవిధంగా తీసుకుని వచ్చినారో అదే స్థితిలో యీ రాష్ట్రంలో చేయవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. Akkampally is the best, where is the question of another new Committee? Whenever

a new Government comes in, a new committee comes! Is it! Then, When are you going to provide water to twin cities? Sir, that was why the agitation of my Hon'ble friend Mr. Janardhana Reddy and the Lady M.P., Mrs. Manemmagaru. They have really and rightly voiced their opinion. So, the Hon'ble Minister has to answer very clearly. Sir, coming to power, as I said, I congratulate the Hon'ble Finance Minister for having allocated Rs. 446 crores.

Mr Speaker Sir, something recollects me again in this August House. Whenever Mr. Baga Reddy who was the Leader of the Opposition, used to get up, firstly what he used to start was, regarding the Sugar cane price or regarding the Public debt. ఉదాహరణకు చూస్తే యీనాడు రూ. 6,174.79 కోట్లు పెరిగిపోయింది. to verify not in a single year, amount charged this year was Rs. 817.409 crores - has been surpassed in the previous 7 years. అంటే మీరు అప్పు పెంచుకుంటూ వెళ్ళినారు. అప్పు చేసి ఎలక్ట్రిసిటీకి కేటాయించి నారు. చాలా సంతోషం. దొంగతనం చేసి లేక కన్నం వేసో విద్యుచ్ఛక్తికి అవసరం కాబట్టి చేసినారని నేనేమీ అనడం లేదు. At the cost of whom -పవర్ జనరేట్ చేసి - ఎంత మందికి వ్యవసాయదారులకు మోటారు కనెక్షన్స్ యిచ్చినారో చెప్పండి. Have you provided anything for the agriculturists?

శ్రీ యన్. రాఘవరెడ్డి:- నిన్న రోశయ్యగారు ఆయన తల చూపించాడు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- యిప్పటికే 1-45 నిముషాలు తీసుకున్నారు. ఇక కంప్లీట్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఇచ్చిన 1-45 నిముషాలలో నేను 30 నిముషాలే మాట్లాడినాను. తమరే చెప్పండి. నేను చెప్పే స్పీచ్ ఇంటరప్ట్ చేస్తూ - 10 సార్లు అభ్యంతరాలు చెప్పడం ఇది ఎక్కడ న్యాయమండి. యిది ఎక్కడ సబబండి?

(ఇంటరప్షన్స్)

మాకు తెలుగు వచ్చు. నాకు అనుభవం ఉంది. వారి ఉపన్యాసము విన్నాము. మేము చెప్పేటప్పుడు మీరు వినకపోతే ఎట్లాగు. Cat is a cat. We call a cat a cat, not a rat a cat. Tell us an incident wherein the previous Central Government, which was ruled by your Party, gave an opportunity to the State of Andhra Pradesh to generate more power. అనేక వేదికలపై వ్యవసాయ శాఖామాత్యులను అడిగినాను. వారు ఏదైనా చెప్పారా. మీ ఛైర్మనుగారే చెప్పారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మను శంకర్ గారే చెప్పారు. The Chairman of the Board Sri T.L. Shanker has gone on record. He said that the State Government has been continuously representing to the Centre, but no projects were cleared what

about Muddanoor? ముద్దనూరు విషయం ఏమైంది· దాని గురించి అప్పటి ముఖ్యమంత్రిగారు 10, 15 సార్లు కలిసి మాట్లాడడం జరిగింది· 1985లో, 86, 87, 88లలో మాట్లాడినారు· ఆఖరికి యిచ్చినారు· తరువాత అప్పటి ముఖ్యమంత్రిగారు ఏషియన్ బ్యాంకుతో మాట్లాడి లోను యిప్పించారు· మీరు ఏమి చేశారు? That is also not possible. శాంక్షను అయినాక ఘనంగా రోశయ్యగారు చెప్పారు· ముద్దనూరు గురించి తెలుగుదేశం ప్రభుత్వం చేస్తే మీరు యిక్కడ ఘనంగా చెప్పుకున్నారు· ముద్దనూరు మనకే యిచ్చినట్లయితే 100 శాతము ఎలక్ట్రిసిటీ మనకు దక్కేది· యన్·టి·పి·సి·కి ఇవ్వడం వలన 15 శాతమో; 25 శాతమో యిస్తారు· 7వ ప్రణాళికలో మణుగూరును చేర్చమంటే, 8వ ప్రణాళికలో చేర్చారు· కోల్‌లింకేజ్ యిచ్చారు· వైజాగు సూపర్ థర్మల ప్రాజెక్టు ఏమయినది? దిక్కు దివాణం లేదు· విజయవాడ గురించి దిక్కు దివాణం లేదు· మోక్షము లేదు· Is it not a fact that line losses have been reduced from 21 percent to 19 percent? మీరు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారో చెప్పండి· Power when it is being transmitted. That has been brought donw to 19 per cent from 21 per cent. మేము ఎంతో అభివృద్ధి చేస్తే మేము ఏమీ చేయలేదు అని అంటారా? డిసిక్రిమినేషన్ ఏమిటి? గత ప్రభుత్వము ప్రాజెక్టులు సాధించలేదు అన్నారు· మీరు చేస్తామంటున్నారు· సంతోషమే· కరెంటు గురించి చెప్పారు The load factor has been increased from 59 per cent to 69 per cent. రోశయ్యగారు వచ్చే సంవత్సరము 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తెస్తామన్నారు· సంతోషమే· రైతులకు కరెంటు సంక్షోభం తీరిస్తే ఆ రైతులు మీకు జోహార్లు అర్పిస్తారు· మీకు తులాభారం వేస్తారు· Consumption per capita has gone up from 124 to 214 KV.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- యిప్పటికే 3-20 నిముషాలు అయినది· రెండు గంటలుగా మాట్లాడుతున్నారు· ఇక పూర్తి చేయండి·

శ్రీ కె· విద్యాధరరావు:- 2000 కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడతామన్నారు· రు·1400 కోట్లకు వచ్చింది· 1000 కోట్ల రూపాయలైనా ఖర్చు పెడతారా? Who is responsible for this? It is the Central Government which was ruled by the Congress Party. It was the step-motherly treatment of the Congress Government towards the States which did not fall in line with the Congress-I. 5002 కోట్ల రూపాయలు 7వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించితే రాష్ట్రప్రభుత్వము ఖర్చు పెట్టినది ఎంతో చెప్పాలి· I just want to dispute one thing so that he can clarify. It is unfortunate that my speech has been interrupted again and again. The Hon. Minister for Finance has gone on record to say that the Telugu Desam Government has a very ambitious Plan. There were shoutings and gimmits in the House.1984 నుంచి వరుసగా 1985, 1986, 1987 సంవత్సరాలలో వర్షాలు లేవు· It is not a fact that the State income will depend upon the vagaries of monsoon

in an agrarian State? He has forgotten that Andhra Pradesh is an agrarian State. Let him dispute one thing. Has the Plan funds been spent as per the approved Plan? I am talking in totality. నాలుగు సంవత్సరాలపాటు వర్షాలు లేక కరువుకాటకాలు వస్తే- Rainfall was below normal in 1984-85, 1986-87, 1987-89 and 1989-90. In spite of this, the revenue receipts have gone up. Have you taken note of it? వ్యవసాయం ఈ రాష్ట్రానికి వెన్నుముక. మేము వ్యవసాయ రంగం మీద గత ప్రభుత్వం 24,731 లక్షల రూపాయలు ఖర్చుపెడితే మేము గత ఏడు సంవత్సరాలలో 94,440 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినాము. అంటే 200 శాతము పెరిగిందన్న మాట. ఇరిగేషను మీద 97,077 లక్షల రూపాయలు గత ప్రభుత్వము ఖర్చుపెడితే మేము అధికారానికి వచ్చాక 1,92,943 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినాము అంటే 98.75 పర్సంటు శాతము పెరుగుదల అన్నమాట. పారిశ్రామికాభివృద్ధి చెందింది అని మీరు ఒప్పుకున్నారు. ఇండస్ట్రీ అండ్ మైనింగు గురించి గత ప్రభుత్వం 13,738 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారములోనికి వచ్చాక 42,456 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. అంటే 208 శాతము పెరుగుదల అన్నమాట. These are not at constant prices - at constant prices అదే ట్రాన్సుపోర్టు అండ్ కమ్యూనికేషన్సు తీసుకుంటే - గత ప్రభుత్వము రూ. 22,873 లక్షల ఖర్చుపెడితే - తెలుగుదేశం ప్రభుత్వం అధికారములోనికి వచ్చాక 62,490 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాము. అంటే పెరుగుదల 173 పర్సంటు అన్నమాట. సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్ తీసుకుంటే గత ప్రభుత్వము 50,836 రూపాయలు పెడితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిక 2,389. 78 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. అంటే 372 శాతము పెరుగుదల అన్నమాట. Which is an increase of 372 percent. Telugu Desam has rightly said that our priorities are different. Our priority is to provide minimum requirements to the common man. We have struck to our election slogan. We are not deterred. మేము భయపడలేదు. బెదరలేదు. మేము ఏమీ చెప్పామో అంత చేశాము. ఏ పధకాన్ని ఆడ మగ కాకుండా కొనసాగించడం లేదు. ప్రజలు మిమ్ములను అయిదు ఏండ్లు పరిపాలించమని మీకు అధికారము యిచ్చారు. చెన్నారెడ్డిగారు చక్కగా పరిపాలిస్తారు. మేము పూర్తిగా యీ అయిదు ఏండ్లు ఉండాలని కోరుకుంటున్నాము. మంత్రుల కార్యక్రమము వలన నష్టము జరగకూడదని కోరుకుంటున్నాము. యిటు ఆడ, అటు మగ కాకుండా మాత్రము చేయకండి.....

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ఆడ, మగ కాకుండా అంటే అర్థము ఏమిటో చెప్పమనండి. ఆ మాట ఎన్నోసార్లు, అన్నారు.

Sri K. Vidyadhara Rao:- What I meant was, whatever decision you take, take a firm decision. Don't go forward or backward.

శ్రీమతి ఎన్. రాజకుమారి:– ఆడ, మగ కాకుండా అని అంటే అర్థము ఏమిటో చెప్పండి. ఎన్నోసార్లు ఆ పదమువాడారు. వారిని అర్థము అడగండి. లేకపోతే రికార్డ్సు నుంచి......

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన మాట్లాడిన దానిలో మహిళలను ఇన్సల్ట్‌చేసి మాట్లాడినట్లు మీరు అర్థము చేసుకొన్నారు. అదే గనుక దానిలో – రాష్ట్రములో ఉన్న సంగం మహిళలను కాపాడడానికి మీరు ప్రొటెస్ట్‌చేశారు. ఆ ప్రొటెస్ట్......

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సర్. అయిపోయినట్లేనా.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– నాకు స్త్రీలపట్ల పూర్తి గౌరవం ఉంది. What I meant was whatever decision you take, take a firm decision. Don't go forward or backward. అధ్యక్షా ఒక రెప్రజెంటేషన్‌ను ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్‌వారు ఇచ్చారు. దాన్ని ప్రభుత్వానికి తమరి ద్వారా అందజేస్తున్నాను. మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో పౌల్ట్రీఫార్మ్‌ను అగ్రికల్చర్ సర్వీసు క్రింద తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రములో పారిశ్రామికంగా ట్రీట్ చేసినందువల్ల, దానికి సరియైన వసతులులేక, చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి అగ్రికల్చర్ ప్రొడ్యూస్ క్రింద ట్రీట్‌చేసి టాక్స్ రిలీఫ్ ఇవ్వాలని కోరుతున్నాను.

(విజ్ఞాపన పత్రాన్ని ఉపసభాపతికి అందజేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా మంది ఎపోజిషన్ వారికి అవకాశం ఇవ్వాలని అనుకొన్నాము. రూలింగ్ పార్టీలో కనీసం ఒకరికైనా అవకాశం ఇవ్వాలని ఉద్దేశించాము. ఇంకా మెంబర్స్ ఉన్నారు. ఇప్పటికే 3.30 గంటలుపైన అయింది. తలా ఐదు నిముషాలు తీసుకోండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సర్. ఇప్పటికే 3.30 గంటలకుపైగా టైం అయిపోయింది. కనుక మా వైపు సభ్యులు ఎవరూ మాట్లాడరు 5 నిముషాలు టైం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నలుగురు ఉన్నారు. 5 నిముషాలు టైం ఇస్తున్నాను.

Sri P. Nageswara Rao:– We are discussing only supplementary demands. Let it be passed. We will stickup to the time. మా తరఫున రజబ్‌అలీగారు మాట్లాడుతారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రేపు ఎప్రోప్రియేషన్ బిల్లుమీద డిస్కషన్ కొనసాగిస్తూ, ఈ బిల్లును రేపు పాస్‌చేస్తే తప్పేమి? నష్టమేమైనా ఉందా?

శ్రీ కె. రోశయ్య:- ఈ బిల్లు ఇపుడు పాసయి, ప్రింట్ అయితేతప్ప రేపు ఎప్రోప్రియేషన్ బిల్లురాదు. దయచేసి కోపరేట్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రేపు ఎప్రోప్రియేషన్ బిల్లుమీద మాట్లాడటానికి తగిన టైం ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- లెటజ్ అగ్రీ. 5 నిముషాలు టైం ఇస్తే సరిపోతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రేపు ఎప్రోప్రియేషన్ బిల్లుమీద టైం ఇవ్వండి. మాకు అభ్యంతరం ఏమీలేదు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- అలాగే రేపు ఎప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడండి. కృష్ణయ్యగారి పేరు కూడా ఒకటి ఉంది.

---

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- రేపు ఇదేవిధంగా గలాభా చేసుకుంటూ పోతే మాకు అవకాశం రాకుండా పోతుందని నా ఉద్దేశము. ఇది కేవలం లాలూచీతప్ప, మరేమీ కాదు. రేపు నేను మాట్లాడితే ఎవరికయినా కోపం రావచ్చు. రేపు మంచిగా నడిపి మాకు అవకాశం ఇస్తారా లేదా? లేక ఇలాగే తగాదా పడతారా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు గలభా లేకుండా ప్రశాంతంగా చర్చించుకొందాము. కృష్ణయ్యగారు ఇచ్చే అడ్వయిజ్‌ని అందరం పాటిద్దాం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- రిప్లయ్ ఇచ్చిన తరువాత రేపు మాట్లాడడం ఏమి వుంటుంది?

శ్రీ కె. రోశయ్య:- సప్లిమెంటరీ డిమాండ్సు వేరు. ఎప్రోప్రియేషన్ బిల్లు వేరు. సప్లిమెంటరీ పాసయి, ప్రింట్ అయితే తప్ప, రేపు ఎప్రోప్రియేషన్ బిల్లు డిస్కషన్‌కు రాదు. దయచేసి కోపరేట్ చేయండి.

శ్రీ మొహమ్మద్ రజబ్‌అలీ:- ఇదేమిటండీ? మధ్య మధ్యన ఈ ఇంటరప్షన్స్‌వల్ల టైం వృధా అవుతున్నది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొసీజర్ ప్రకారం ఆయన రిప్లయి ఇవ్వాలి కాబట్టి ఆయన రిప్లయి ఇస్తానంటున్నాడు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు సప్లిమెంటరీ బడ్జెట్ పాస్ చేయండి. దయచేసి వారిని రేపు రిప్లయి ఇవ్వమనండి. ఇప్పటికే 3–30 అయింది. మాకు జిల్లా పరిషత్తు అధ్యక్షుల మీటింగు ఉంది. ప్రతిపక్ష నాయకులందరు వెళ్ళాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రొసీజరు ప్రకారం అయితే డిమాండ్సు మీద మాట్లాడిన దానికి వోటింగు పెట్టబోయేముందు రిప్లయి ఇవ్వాలి.

శ్రీ మహమ్మద్ రజబాలి:– డబుల్ ఎక్సరసైజు లేకుండా వారిని రేపు రిప్లయి ఇవ్వమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– డిమాండ్సు వోటింగు పెట్టబోయే ముందు రిప్లయి ఇవ్వవలసి ఉంటుంది. అది సంప్రదాయము.

శ్రీ మహమ్మద్ రజబాలి:– అది ఏమీ సంప్రదాయము లేదు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, తమ అనుమతితో నేను సభను కోరేది, ఈ రోజు ప్రవేశపెట్టినటువంటి సప్లిమెంటరీ డిమాండ్సుని ఆమోదించమని కోరుతున్నాను. అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్సులో నేను అడిగినటువంటి శాంక్షను గురించి గౌరవనీయమైనటువంటి సభ్యులు నిన్నటిలాగానే ఏమైనా సూచన చేస్తారని ఆశ పడ్డాను. కాని అటువంటిది లేకపోతే వారు చేసినటువంటి ప్రసంగం కూడ – –

(ఇంటరప్షన్స్)

ఏమిటి మాట్లాడవద్దా?

---

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేము మాట్లాడలేదు. మేము సూచనలు ఇవ్వలేదు అంటున్నారు. మేము మాట్లాడితే ఇస్తాము. మీరు అట్లా బ్లేంకెట్టు రిమార్కు్స పాస్ చేయకూడదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అవును అది కరెక్టే.

శ్రీ కె. రోశయ్య:– అందరిని కాదు. మాట్లాడినటువంటి వారిని అని అన్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇప్పుడు రోశయ్యగారికి ఆకలి అవుతున్నదేమో వారికి కోపము వస్తున్నది.

శ్రీ కె. రోశయ్య:– నాకు ఆకలి కావడం లేదు. మీరు మాట్లాడిన మాటలతో నాకు కడుపు నిండుగా ఉంది..

శ్రీ ఎం. ఓంకార్:– టెక్నికల్‌గా మీకు కావలసిన కార్యక్రమం చేయడానికి అంగీకరించడానికి ప్రతిపక్షాలు సిద్ధముగా ఉన్నాము కదా. వాటిని గురించి ఆమోదం తీసుకోండి. రిప్లయి ఇప్పుడు అనవసం. రేపు ఎప్రోప్రియేషన్ బిల్లులో ఎలాగు డిస్కషన్ ఉంది కదా. మేము మీకు పని ఆటంకము లేకుండా చేస్తున్నాము కదా.

శ్రీ కె. రోశయ్య:- నాకు అభ్యంతరము లేదు. నా రిప్లయితో పని లేకుండా మీరు ఆమోదం ఇస్తాము అంటే మీ అందరికి ధన్యవాదాలు. రేపు కూడ ఇలాగే ఎప్రోప్రియేషన్ బిల్లుకి కూడ రిప్లయిలేకుండా ఆమోదం ఇచ్చేస్తే కూడ ధన్యవాదాలు. మాకు అభ్యంతరము లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- ఈ వేళ వద్దు అన్నాము. రేపు కావాలి అంటున్నాము.

శ్రీ కె. రోశయ్య:- రేపటి సంగతి రేపు మాట్లాడదాము.

Mr. Deputy Speaker:- The question is:

"That the Government be granted a sum not exceeding Rs.421,59,34,000 for further expenditure in the year 1989-90 as per the Heads of Demands shown in the Notice, dated the 22nd March, 1990."

(Pause)

The motion was adopted and the Demand was passed.

The Telugu University (Amendment) Bill, 1990 (L.A. Bill No. 3 of 1990) is postponed to tomorrow.

Now, the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow, the 30th March, 1990.

(The House then adjourned at 3.48 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 30th March, 1990.)

పేజి・నెం・


5・ అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములను గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినవి:

1・ కడప జిల్లాలో వర్షాభావ పరిస్థితిని గురించి. .. 213

2・ జహీరాబాద్‌లోని మధునగర్, ఎన్・ఎస్・ఎఫ్–1 యూనిట్‌లో దాని శక్తిమేరకు చెఱకును పిప్పి చేయుటలో వైఫల్యమును గూర్చి・ .. 216

6・ సభా సమక్షములో ఉంచిన పత్రము・ .. 218

7・ ప్రభుత్వ ప్రతిపాదనలు: ..

1・ ప్రభుత్వ లెక్కల కమిటీ ఏర్పాటు・ .. 218

2・ అంచనాల కమిటీ ఏర్పాటు・ .. 218

3・ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ ఏర్పాటు・ .. 219

8・ ప్రభుత్వ బిల్లు:

1・ 1990 ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ (ఓట్ ఆన్ ఎకౌంట్) బిల్లు (ఆమోదించబడినది)・ .. 220

9・ 1989–90 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు (ఆమోదించబడినది)・ .. 220